RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

18వ వసంతంలోకి తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :268 శుక్రవారం , జనవరి 23, 2025, పేజీలు -20 వెల :5/-


# మూసీ ప్రక్షాళన.. క్రీడా వసతులు.. తెలంగాణకు టాటా గ్రూప్ అండ

**దావోస్‌లో టాటా గ్రూప్‌తో పలు కీలక ప్రాజెక్టులకు తెలంగాణ ఒప్పందం**

**మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగస్వామి కానున్న టాటా**

**హైదరాబాద్ క్రీడా మైదానాల అభివృద్ధికి టాటా చేయూత**

**పుణ్యక్షేత్రాల్లో హోటళ్ల నిర్మాణానికి టాటా ఆసక్తి**




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక (ఔజుఖీ) సదస్సులో తెలంగాణ ప్రభుత్వం భారీగా పెట్టుబడులను రాబట్టింది. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం జరిపిన చర్చల ఫలితంగా రాష్ట్రంలో పలు కీలక ప్రాజెక్టులలో భాగస్వామి అయ్యేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. దావోస్‌లో ముఖ్యమంత్రి, టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో జరిపిన భేటీలో ఈ మేరకు కీలక ఒప్పందాలు కుదిరాయి. 2లో



# ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

**బిల్లులు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది**

**డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క హామీ**


**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడమే కాదు వారం వారం బిల్లు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ లబ్ది దారులు ఏ ఒక్కరోజు ఆలస్యం చేయకండి. వడివడిగా ఇండ్లు కట్టుకోండి.. బిల్లు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదే అని భట్టి తెలిపారు. జైనూర్ మండలంలోని జంగాం గ్రామంలో భట్టి విక్రమార్క పర్యటించారు. 2లో

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**-బిఆర్ఎస్ నేత కెటిఆర్‌కు సిట్ నోటీసులు**
**-నేడు 11 గంటలకు విచారణకు హాజరు కావాలని ఆదేశం**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో దూకుడు పెంచిన సిట్ అధికారులు తాజాగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం నాడు ఉదయం 11:00 గంటలకు జూబ్లీహిల్స్‌లోని ఏసీపీ కార్యాలయంలో విచారణకు హాజరవ్వాలంటూ కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. సీఆర్‌పీసీ 160 కింద నందినగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఈ నోటీసులను సిట్ అధికారులు 2



# తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ కేసు..

**తీర్పును వాయిదా వేసిన హైకోర్టు**

- తీర్పు కాపీ సిద్ధం కానందున వాయిదా వేసిన ధర్మాసనం
- తదుపరి విచారణ ఫిబ్రవరి 5కు వాయిదా
- ఇప్పటికే 562 మందికి నియామక పత్రాల జారీ
- నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉంటాయని గతంలోనే స్పష్టీకరణ

వివరాలు 2లో..

# ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్

**రూ.5వేల కోట్ల పెట్టుబడులు.. సుమారు 4వేల మందికి ఉపాధి**

**యూపీసీ వోల్ట్ తో తెలంగాణ ఒప్పందం**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశంలోనే తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక పెట్టుబడిని సాధించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం దావోస్‌లో యూపీసీ వోల్ట్ సంస్థతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. యూపీసీ వోల్ట్ సీఈవో హాన్ డీ గ్రూట్, యూపీసీ రిన్యూవబుల్స్ ఏపీఏసీ సహ వ్యవస్థాపకుడు స్టీవెన్ జ్వాన్, యూపీసీ రిన్యూవబుల్స్ ఇండియా సీఈవో అలోక్ నిగమ్ తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నెదర్లాండ్స్ కు చెందిన యూపీసీ రిన్యూవబుల్స్ గ్రూప్, వోల్ట్ డేటా సెంటర్స్ కలిసి యూపీసీ వోల్ట్ సంస్థగా ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం -మిగతా2లో

# ధాన్యం దిగుబడితో పాటు.. కొనుగోలులోనూ రికార్డు



**25 సంవత్సరాలలో ఇదే అత్యధిక రికార్డ్ -తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం -ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంతో 14.20 లక్షల మంది రైతులకు లబ్ది -బోనస్ తో కలిపి చెల్లించిన మద్దతు ధర మొత్తం 18,532.98 కోట్ల చెల్లింపు -వరి కొనుగోలులో అగ్రస్థానంలో నిజమాబాద్,నల్లగొండ జిల్లాలు -పౌర సరఫరాల ,నీటిపారుదల, వ్యవసాయ శాఖల విజయమన్న -మంత్రి ఉత్తమ్**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణా రాష్ట్రం ధాన్యం దిగుబడిలోనే కాకుండా ఖరీఫ్ సీజన్ లో కొనుగోలు చెందిన ధాన్యం దేశచరిత్రలోనే ఆల్ టైం రికార్డ్ నమోదు చేసుకుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గడిచిన 25 సంవత్సరాల వ్యవధిలో ఇదే అత్యధిక రికార్డ్ అని ఆయన చెప్పారు. 2

# మేడారం గిరిజన జాతరకు భారీగా ఏర్పాట్లు



**మేడారం జాతరకు హెలికాప్టర్ సేవలు... డిస్కౌంట్ కూడా ఉంది!** 2

**జాతరకు ముందే తరలివస్తున్న భక్తులు**

**బెల్లం కొరుగోళ్లకు విపరీతమైన గిరాకీ**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మేడారంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లను చేసింది. ఈ ఏడాది జనవరి 28 నుంచి జనవరి 31 వరకు జరగనుంది. కోట్లాది మంది భక్తులు వనదేవతలను దర్శించుకునేందుకు వస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం 4వేల ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు వస్తారనే అంచనాతో -మిగతా2లో

# తెలంగాణలో బీసీ నేత సీఎం అయ్యే సమయం వస్తుంది

**అవకాశం ఉన్న ప్రతి చోట బీసీలకు పదవులు ఇస్తున్నామన్న మహేశ్ గౌడ్**
**మున్సిపల్ ఎన్నికల్లో విజయమే లక్ష్యమని వెల్లడి**
**దేవుళ్ల పేరుతో రాజకీయాలు మంచిది కాదని వ్యాఖ్య**



2

# సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం


**నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ**
**ఇద్దరు సభ్యులతో కూడిన బృందం ఏర్పాటు**
**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆదేశం**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న నైని కోల్ బ్లాక్ టెండర్లపై విచారణ చేపట్టాలని కేంద్రం నిర్ణయించింది. నైని కోల్ బ్లాక్ విషయంలో వివాదం తలెత్తిన నేపథ్యంలో కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు 2

# గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

**అక్కడ ఏం జరుగుతుందో మాకనవసరం**
**ట్రంప్ వ్యాఖ్యలకు రష్యా అధినూత కౌంటర్**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గ్రీన్‌లాండ్ భద్రతకు చైనా, రష్యా నుంచి ముప్పు పొంచి ఉందని చేసిన ఆరోపణలను మాస్కో తిప్పికొట్టింది. ట్రంప్ చేసిన వ్యాఖ్యలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు జాతీయ భద్రతా -మిగతా2లో

# ఆక్రమణలపై హైడ్రా కొరడా...




**-గచ్చిబౌలి, శామీర్‌పేటలో ఆక్రమణలపై హైడ్రా ప్రత్యేక చర్యలు**
**-గచ్చిబౌలి టెలికాం నగర్‌లో 2500 గజాల పార్కు స్థలానికి విముక్తి**
**-శామీర్‌పేటలో 15 ఏళ్లుగా మూసివేసిన రోడ్డును తెరిపించిన అధికారులు**
**-ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులతో వేగంగా స్పందించిన హైడ్రా**
**-ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్, బోర్డులు ఏర్పాటు చేసిన సిబ్బంది**

2

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం
GENERAL NEWS

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**-మొదటి పేజీ తరువాయి:** 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీ నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై సిట్ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రమేయం ఉన్న పోలీస్ ఉన్నతాధికారుల్లో కొందరు ఇప్పటికే అరెస్ట్ అవగా.. ఇప్పుడు నాయకుల విచారణ జరుగుతోంది. ఈ కేసులో ఇటీవలే మాజీ మంత్రి హరీశ్ రావుకు నోటీసులు జారీ చేసిన సిట్ అధికారులు.. ఆయన్ను కూడా ఇటీవల విచారించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన్ను పలు అంశాలపై విచారించిన అధికారులు.. కీలక సమాచారం రాబట్టినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్‌గా మారింది.ఫోన్ ట్యాపింగ్ కేసులో కేటీఆర్‌కు నోటీసులు జారీ చేయడంపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. 'నిన్న నాకు నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు కేటీఆర్‌కు ఇచ్చారు. బొగ్గు స్కామ్‌పై సమాధానం చెప్పే దమ్ములేదు. రేవంత్ రెడ్డి ఎన్ని నోటీసులు ఇచ్చినా.. 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేదాకా వదలబోము. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా.. రేవంత్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు. ఆయన వెంటపడుతూనే ఉంటాం' అని హరీశ్ రావు స్పష్టం చేశారు.

## తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ కేసు..

**-మొదటి పేజీ తరువాయి:** తెలంగాణ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల కేసులో ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించిన తీర్పును హైకోర్టు మరోసారి వాయిదా వేసింది. ఈరోజు విచారణ చేపట్టిన డివిజన్ బెంచ్, తీర్పు కాపీ ఇంకా సిద్ధం కాలేదని న్యాయవాదులకు తెలియజేసింది. ఈ నేపథ్యంలో తదుపరి విచారణను ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. గతంలో సింగిల్ బెంచ్ గ్రూప్-1 ఫలితాలను రద్దు చేసి, తిరిగి మూల్యాంకనం చేయాలని ఆదేశించింది. అయితే, ఆ తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధించి, నియామకాలు తుది తీర్పునకు లోబడే ఉండాలని స్పష్టం చేసింది. కాగా, ఈ కేసులో ఇప్పటికే ప్రభుత్వం 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది. దీంతో తుది తీర్పు ఎలా ఉండబోతుందనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మేడారం గిరిజన జాతరకు భారీగా ఏర్పాట్లు

**-మొదటి పేజీ తరువాయి:** ఈసారి రికార్డు స్థాయిలో భక్తులు వస్తారనే అంచనాతో తెలంగాణ ప్రభుత్వం రూ. 100 కోట్లకు పైగా నిధులతో ఏర్పాట్లు చేస్తోంది.గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీని తట్టుకునేలా క్యూలైన్లను వెడల్పు చేశారు. జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలను ఆధునీకరించారు. ఆర్టీసీ వేల సంఖ్యలో ప్రత్యేక బస్సులను నడుపుతోంది. అడవిలో తాత్కాలిక వైద్య శిబిరాలు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రత్యేక గ్రిడ్లను ఏర్పాటు చేశారు. లక్షలాది మంది భక్తులు వచ్చినా ఇబ్బంది కలగకుండా వేల మంది సిబ్బందితో పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ జాతర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాల నుంచి కులమతాలకు అతీతంగా కోట్లాది మంది భక్తులను ఆకర్షిస్తూ.. సమ్మక్క-సారక్కల త్యాగాలను, గిరిజన సంస్కృతిని సజీవంగా నిలబెడుతోంది. కాకతీయుల కాలం నుంచి ఇప్పటి వరకు మేడారం జాతరకు వచ్చే భక్తుల సంఖ్య క్రమంగా పెరుగుతూనే ఉంది. గిరిజన ఆదివాసీ జాతర సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతరకు అన్నీ సిద్ధమవుతున్నాయి. జాతర సమయం సమీపిస్తున్నకొద్దీ అధికార యంత్రాంగం భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ముమ్మరం చేసింది. రెండేళ్లకోసారి నిర్వహించే జాతర వేడుకలు మాఘశుద్ధ పౌర్ణమికి ముందు నాలుగురోజులపాటు సమ్మక్క-సారలమ్మ జాతరను భక్తులు కోలాహలంగా జరుపుకుంటారు. పేరుకే గిరిజన జాతర అయినప్పటికీ అన్నివర్గాలకు చెందిన భక్తులు భక్తిశ్రద్ధలతో వనదేవతలకు పూజలు చేస్తారు.ఈనెల 28నుంచి సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా తల్లులను దర్శించి మొక్కులు చెల్లించడానికి భక్తజనం సిద్ధమవుతున్నారు. వనదేవతలకు బెల్లం కొనుగోలు చేసి భక్తులు పంచిపెడుతున్నారు. దీంతో బెల్లందుకాణాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మార్కెట్లో 10కిలోల బెల్లంముద్దలు రూ.50 కిలో అయితే రూ.55వరకు అమ్మకాలు కొనసాగుతున్నాయి. దీంతో బెల్లం అమ్మకాలకు గిరాకీ పెరిగింది. దీనిని బంగారంగా భావించి అమ్మవార్లకు సమర్పిస్తారు.

## మేడారం జాతరకు హెలికాప్టర్ సేవలు...

**-మొదటి పేజీ తరువాయి:** తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహాజాతరకు వెళ్లే భక్తులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జాతర సమయంలో వేగంగా గమ్యస్థానం చేరుకునేందుకు వీలుగా హెలికాప్టర్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. తెలంగాణ పర్యాటక శాఖ, తుంబి ఎయిర్‌లైన్స్ సంయుక్తంగా అందిస్తున్న ఈ సేవలు ఇవాళ్టి నుంచి ప్రారంభమయ్యాయి. భక్తుల అవసరాలకు అనుగుణంగా రెండు రకాల ప్యాకేజీలను నిర్వాహకులు ప్రకటించారు. మొదటి ప్యాకేజీలో భాగంగా హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానం నుంచి నేరుగా మేడారం వెళ్లి, తిరిగి వచ్చేందుకు అవకాశం కల్పించారు. ఈ రౌండ్ ట్రిప్‌కు ఒక్కో వ్యక్తికి ఛార్జీ రూ. 35,999గా నిర్ణయించారు. అయితే, జనవరి 23లోపు బుక్ చేసుకున్న వారికి రాయితీ అందిస్తుండగా, వారు రూ. 30,999 చెల్లిస్తే సరిపోతుంది. ఇక, రెండో ప్యాకేజీ కింద మేడారం జాతర అందాలను ఆకాశం నుంచి వీక్షించాలనుకునే వారి కోసం 'జాయ్ రైడ్స్' నిర్వహిస్తున్నారు. మేడారం సమీపంలోని పడిగాపూర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుంచి ఈ సర్వీసులు నడుస్తాయి. సుమారు 6 నుంచి 7 నిమిషాల పాటు సాగే ఈ గగన విహారానికి ఒక్కొక్కరికి రూ. 4,800 రుసుముగా వసూలు చేయనున్నారు. ఈ సేవలతో భక్తులు సమయం ఆదా చేసుకోవడంతో పాటు జాతరను విహంగ వీక్షణం చేసే అద్భుత అవకాశం పొందవచ్చు.

## తెలంగాణలో బీసీ నేత సీఎం అయ్యే సమయం వస్తుంది

**-మొదటి పేజీ తరువాయి:** కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం బీసీలకు పూర్తి స్థాయిలో న్యాయం చేస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ నేత ముఖ్యమంత్రి అయ్యే ఆ సమయం తప్పకుండా వస్తుందని అన్నారు. ముమ్ముందు బీసీలకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని, అవకాశం ఉన్న ప్రతి చోట బీసీలకు పదవులు ఇస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. కష్టపడి పనిచేస్తే ఎవరి వాటా వాళ్లకు దక్కుతుందని, దీనిని ఎవ్వరూ అడ్డుకోలేరని మహేశ్ గౌడ్ అన్నారు. రాబోయే రోజులు అన్నీ బీసీలవే అని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ వ్యాఖ్యలకు ఆయన గట్టి కౌంటర్ ఇచ్చారు. దేవుళ్ల పేరుతో రాజకీయాలు చేయడం దేశానికి మంచిది కాదని, కులం, మతం పేరుతో మన పిల్లలకు భవిష్యత్తు రాదని వ్యాఖ్యానించారు. రాముడు, అంజనేయుడి పేర్లు చెప్పి బీజేపీ నేతలు ఓట్లు దండుకుంటున్నారని విమర్శించారు. అర్వింద్ 'జై శ్రీరాం' అని కాకుండా, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల వద్దకు వెళ్లి తాను చేసిన అభివృద్ధి ఏంటో చెప్పి ఓట్లు అడగాలని హితవు పలికారు. రాముని పేరు చెప్పడం తప్ప నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏం చేశారో వివరించాలన్నారు. దేవుళ్లను రాజకీయాలతో ముడిపెట్టవద్దని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## మూసీ ప్రక్షాళన.. క్రీడా వసతులు.. తెలంగాణకు టాటా గ్రూప్ అండ

**-మొదటి పేజీ తరువాయి:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 'మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు'లో భాగస్వామి కావడానికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. రాజస్థాన్, మహారాష్ట్రలలో నీటి వనరుల పునరుద్ధరణలో తమకున్న అనుభవాన్ని ఈ ప్రాజెక్టుకు ఉపయోగిస్తామని చంద్రశేఖరన్ తెలిపారు. కేవలం నదిని శుభ్రపరచడమే కాకుండా, మూసీ పరీవాహక ప్రాంతాన్ని ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా మార్చడంలో ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు హైదరాబాద్‌లోని క్రీడా మైదానాలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు టాటా గ్రూప్ చేయూత అందించనుంది. 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ' ఏర్పాటు, 2036 ఒలింపిక్స్‌ను లక్ష్యంగా చేసుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనలోనూ సహకరిస్తామని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. అలాగే భద్రాచలం, మేడారం, వేములవాడ వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల వద్ద అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, రిసార్టులు నిర్మించేందుకు కూడా టాటా గ్రూప్ ఆసక్తి చూపింది. ఈ ఒప్పందాలు రాష్ట్ర అభివృద్ధిలో మైలురాయిగా నిలుస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

## ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్

**-మొదటి పేజీ తరువాయి:** రాష్ట్ర ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ సంస్థ భారత్ ఫ్యూచర్ సిటీలో 100 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐకు అనుకూలమైన డేటా సెంటర్ నెలకొల్పనుంది. ఈ ప్రాజెక్టుకు ఐదేళ్లలో రూ.5,000 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ డేటా సెంటర్‌కు అవసరమైన విద్యుత్ సరఫరాకు 100 మెగావాట్ల సామర్థ్యంతో ప్రత్యేక పునరుత్పాదక విద్యుత్ ఎ÷-లాంట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే 3వేల మందికి పైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. డేటా సెంటర్ ప్రారంభమైన తర్వాత మరో 800 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దడంలో ఆధునిక డిజిటల్ మౌలిక వసతులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు అభివృద్ధిని సాధించడమే రాష్ట్ర లక్ష్యమని స్పష్టం చేశారు. ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. అధునాతన ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహకాలు, సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. నెట్ జీరో సిటీ అభివృద్ధే తెలంగాణ విజన్ లో భాగమని అన్నారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోండి

**-మొదటి పేజీ తరువాయి:** స్వయం సహాయక మహిళ సంఘాలకు రూ.3.41 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన పత్రాలు అందజేశారు. ఈ సంధ్భంగా భట్టి మాట్లాడుతూ.. నీటి పారుదల సమస్యలు అడిగారు. అప్పుడు బ్రిడ్జి అడిగారు. వాటి పనులు పూర్తి చేసే పనిలో ఉన్నామన్నారు. ఓజా కళాకారుల కళ ఎంతో గొప్పది అని కొనియాడారు. కళాకారులను ఆదుకుంటాం అని అండగా ఉంటామని చెప్పాను. అందులో భాగంగా మీ ఓజా కళను కాదుకోవడం కోసం రుణాలు ఇచ్చే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఇందిరమ్మ చీరలు కట్టుకొని మహాలక్ష్మి ల్లాగా ఉన్నారు.. మహిళలకు ఇప్పటికే రూ.26 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని వెల్లడించారు. మహిళల్ని కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. మీరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే మేము డబ్బులు కడుతున్నామని తెలిపారు. నాడు వెయ్యి రూపాయలు లేని పరిస్థితిలో ఉన్న మహిళను నేడు బస్సులకు ఓనర్లను చేశాం.. చెప్పినట్టుగానే ధరణి తీసి భూ భారతి తెచ్చామని భట్టి తెలిపారు. కొమరం భీం ప్రాజెక్ట్ కెనాల్ కాలేదు అన్నారు.. వారికి ప్రపోజల్స్ పంపారు.. పనులు త్వరలో ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. దొడ్డ బియ్యం స్థానం లో సన్న బియ్యం ఇస్తున్నాం.. 96 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇచ్చాం. విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట, ప్రజా బాట పట్టారు. మీ సమస్యలు పరిష్కారం చేస్తారు. వారిని కలవండని గ్రామస్తులకు సూచించారు. 108 తరహాలో విద్యుత్ సమస్యల పైన 1912 ను సంప్రదించండి విద్యుత్ సమస్యలను పరిష్కారం చేస్తారని అన్నారు. మీ ప్రాంత సమస్య లను పరిష్కారం కోసం ఓ అంబులెన్స్ వస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు.

## ధాన్యం దిగుబడితో పాటు..కొనుగోలులోనూ రికార్డు

**-మొదటి పేజీ తరువాయి:** 2025-26 రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకై పౌర సరఫరా శాఖా రూపొందించిన ప్రణాళికలపై గురువారం రోజున బేగంపేట ఐ.ఏ.ఎస్.ఆఫీసర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల వ్యవదిలో అనుసరించిన విధానాల ఫలితమే ధాన్యం దిగుబడి, కొనుగోలులోనూ సంచలనాత్మక రికార్డ్ నమోదు చేసుకుందని ఆయన చెప్పారు. పౌరసరఫరాల శాఖా,నీటిపారుదల, వ్యవసాయ శాఖలు పరస్పరం సమన్వయం చేసుకోవడంతో పాటు తెలంగాణా రైతాంగం భాగస్వామ్యంతోటే ఇంతటి విజయం సాధించామని ఆయన చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్సరాల చరిత్రలోనే రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన ఘనత తెలంగాణా రాష్ట్రానికి దక్కిందన్నారు. దేశ చరిత్రలోనే ఇంత పెద్ద స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు దేశంలోని మరే ఇతర రాష్ట్రాలలో లేవని ఆయన తెలిపారు. 2020-21 లో నమోదు అయిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు రికార్డ్ ను అధిగమించి తాజాగా జరిగిన ఖరీఫ్ సీజన్ లో71.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి దేశ చరిత్రలోనే కొత్త అధ్యాయం సృష్టించిందన్నారు. మద్దతు ధర తో పాటు సన్నాలకు మొట్టమొదటి సారిగా తెలంగాణా ప్రభుత్వం అందిస్తున్న బోనస్ తో కలిపి మొత్తం 18,532.98 కోట్ల రూపాయలను 14.20 లక్షల మంది రైతులకు చెల్లించామన్నారు. ఖరీఫ్ సీజన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా రూపొందించిన మేరకు అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 8,548 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు కొనుగోలు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడంతో రైతులు ఎక్కడ ఇబ్బంది పడకుండా కొనుగోలు ప్రక్రియ ముగిసిందని ఆయన వివరించారు. అందుకు పౌర సరఫరాల శాఖ సిబ్బంది పని తీరును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అధిక దిగుబడులతో పాటు రికార్డ్ స్థాయిలో కొనుగోలు చెసిన ధాన్యాన్ని మిల్లింగ్ చేసి భారత ఆహార సంస్థతో పాటు ప్రజాపంపిణీ వ్యవస్థ కు సరఫరా చేయడంతో పాటు తెలంగాణా బియ్యానికి అంతర్జాతీయ మార్కెట్లో ఉన్న డిమాండ్ ను పట్టి విదేశాలకు ఎగుమతి చేసేందుకు విధి విధానాలను రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో డిమాండ్ ఉన్న ధాన్యాన్ని పండించేందుకు గాను రైతులను ప్రోత్సహించేందుకు ప్రోత్సాహకాల ఆవశ్యకతను ఆయన వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ కు బియ్యాన్ని ఎగుమతి చెసేందుకు కుడా ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 38,000 కోట్లను నేరుగా రైతుల ఖాతాలో జమ చేయడం కుడా ఒక అరుదైన రికార్డే అని ఆయన చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతాంగం పట్ల అనుసరించిన విధానాలతో సంచలనాత్మక ఫలితాలు సాధించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థలోనూ విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్నబియ్యం 3.17 కోట్ల మందికి ఉచితంగా పంపిణీ చేస్తున్నామని,అంటే రాష్ట్ర జనాభాలో 85? లబ్ది పొందుతున్నారని ఆయన వివరించారు.అర్హులైన ప్రతి లబ్దిదారుకు నెలకు ఆరు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తున్నామన్నారు. సన్నబియ్యం పంపిణీ మీద 13,650 కోట్లు ఖర్చు పెడుతున్నట్టు ఆయన తెలిపారు. ÷-రజాపంపిణీ వ్యవస్థలో ఉన్న నాణ్యతా లోపాలు గుర్తించడంతో పాటు అక్రమంగా బ్లాక్ మార్కెట్ కు తరలి పోయే విధానానికి క్లళెం వేసి నాణ్యతా ప్రమాణాలపై కఠిన నిబంధనలు అమలులోకి తెచ్చామన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సీజన్ కు సీజన్ కు పెరుగుతున్న నేపద్యంలో అందుకు అనుగుణంగా నిల్వ చేసేందుకు మౌలిక సదుపాయాల ఆధునీకరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ధాన్యాన్ని నిల్వచేసే గోదాముల సామర్థ్యం 29 లక్షల మెట్రిక్ టన్నుల వరకు పరిమితము అయ్యిందని,ఈ గోదాములను భారత ఆహార సంస్థ,రాష్ట్ర గోదాముల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ కొనసాగుతుందని అయితే నాణ్యతా లోపాలతో నిల్వ ఉంచిన బియ్యం చేడి పోయి రాష్ట్ర ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం సహకారంతో పాటు ప్రవైట్ సంస్థల భాగస్వామ్యం తో ధాన్యం నిలువ ఉంచే గోదాములను సైలో పద్దతిలో ఆధునికరించేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు.. ఆధునికీకరణతో తేమ శాతం నియంత్రణలో ఉండడంతో పాటు నష్టానివారణ చర్యలు చేపట్టవచ్చన్నారు. అయితే ప్రారంభంలో ఆధునీకరణకు ఖర్చు ఎక్కువే అయినప్పటికీ నిల్వ చేసిన బియ్యం చెడిపోకుండా ఉంటే అది ప్రయోజనం కలిగిస్తుందన్నారు. బీహార్ వంటి రాష్ట్రాల నుండి వలస వచ్చే కార్మికులపై తెలంగాణా రాష్ట్రంలో రైస్ మిల్లులు ఆధారపడుతున్నాయని,ఇటీవల ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే వలస వచ్చిన కార్మికులు వారి వారి స్వస్థలాలకు వెళ్లిపోవడంతో కొనుగోళ్ల ప్రక్రియకు ఆటంకాలు ఏర్పడ్డాయని ఆయన చెప్పారు. అటువంటి పరిస్థితి తిరిగి ఉత్పన్నం కాకుండా ఉండేందుకు గాను స్థిరమైన కార్మిక వ్యవస్థ ఏర్పాటు ఆవశ్యకతను ఆయన సూచించారు. అదే విదంగా మిల్లింగ్ రంగం గురుంచి ఆయన ప్రస్తావిస్తూ ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు పాటించిన మిల్లర్లకు సంపూర్ణ సహాయ సహకారాలు ఉంటాయని తప్పిదాలకు పాల్పడితే మాత్రం చర్యలు కఠినాత్మకంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. రాజకీయ వత్తిళ్లకు లొంగకుండా నిబంధనల అమలులో సిబ్బంది కఠినంగా ఉండాలని ఆయన ఉద్బోధించారు.

## గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ వ్యాఖ్యల దుమారం

**-మొదటి పేజీ తరువాయి:** ఈ మేరకు జాతీయ భద్రతా మండలి సమావేశంలో పుతిన్ స్పందిస్తూ.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు. 'గ్రీన్‌లాండ్‌లో ఏం జరుగుతుందో మాకు అనవసరం. మొదటి నుంచి గ్రీన్‌లాండ్‌ను డెన్మార్క్ ఒక చిన్న ప్రాంతంగానే చూసింది. ప్రస్తుతానికి ఈ అంశంపై ఎవరికీ పట్టింపు, ఆసక్తి లేదని నా ఉద్దేశం' పుతిన్ చెప్పారు. ఎవరెన్ని రకాలుగా బెదిరించినా.. ఈ విషయంలో రష్యా ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రీన్‌లాండ్ వ్యవహారం అమెరికా, డెన్మార్క్‌లు కలిసి పరిష్కరించుకుంటాయని పుతిన్ చెప్పారు. 1917లో డెన్మార్క్.. వర్జిన్ దీవులను అమెరికాకు విక్రయించింది. 1867లో రష్యా.. అలస్కాను యూఎస్‌కు 7.2 మిలియన్ డాలర్లరకు అమ్మిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు పుతిన్. గాజాలో యుద్ధాన్ని అంతం చేయడానికి ట్రంప్ ప్రతిపాదించిన 'బోర్డ్ ఆఫ్ పీస్'పై కూడా పుతిన్ స్పందించారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రిత్వ శాఖకు అందిన పత్రాలను పరిశీలించాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థిరత్వాన్ని బలోపేతం చేయడం, ప్రపంచ శాంతి భద్రత కోసం చేసే ప్రయత్నాలకు రష్యా ఎప్పుడూ మద్దతిస్తుందన్నారు. గాజా శాంతి ప్రణాళికకు 1 బిలియన్ డాలర్ల సొమ్ము విరాళంగా ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా పుతిన్ ప్రకటించారు.

## సింగరేణిపై కేంద్రం సంచలన నిర్ణయం

**-మొదటి పేజీ తరువాయి:** వివాదానికి, టెండర్ రద్దు చేయడానికి గల కారణాలు సహా ఇతర అంశాలపైనా సింగరేణి అధికారులతో కలిసి ఈ బృందం దర్యాప్తు చేయనుంది. ఈ బృందంలో బొగ్గు శాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ చేతనా శుక్లా, బొగ్గు శాఖ టెక్నికల్ డైరెక్టర్ మారపల్లి వెంకటేశ్వర్లు సభ్యులుగా ఉన్నారు. ఈ బృందానికి కేంద్రం మూడు రోజుల సమయం ఇచ్చింది . మూడు రోజుల్లో సింగరేణిలో పర్యటించి.. నైని కోల్ బ్లాక్ టెండర్ రద్దుకు గల కారణాలపై విచారణ జరిపి.. ఆ నివేదికను కేంద్రానికి అందజేయాల్సి ఉంటుంది. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్ టెండర్ల విషయంలో తీవ్రమైన ఆరోపణలు రావడంతో దీనిపై స్పందించిన తెలంగాణ డిప్యూటీ సీఎం, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క టెండర్లు రద్దు చేసిన విషయం తెలిసిందే. అలాగే నైని బొగ్గు గని టెండర్ల నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్(ఎస్‌సీసీఎల్) కూడా ప్రకటించింది. అయితే.. ఇంతకుముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఈరోజు(గురువారం) సాయంత్రం 5:00 గంటల నుంచి బిడ్లు ప్రారంభం కావాల్సి ఉంది. పాలనాపరమైన కారణాలతో టెండర్లను రద్దు చేస్తున్నట్లు సింగరేణి అధికారులు ప్రకటించారు. ఇదిలావుంటే భారత రాష్ట్ర సమితి హయాంలో సింగరేణి బోర్డు నామమాత్రంగా ఉండేదని, వారి హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యుత్ వాడుకొని జెన్‌కో, ట్రాన్స్‌కో డబ్బులు ఇవ్వలేదు. టెండర్ల నుంచి కాంట్రాక్టుల వరకూ అన్నీ కేసీఆర్ కుటుంబమే చూసేది. ఆ సంస్థ సీఎస్‌ఆర్ నిధులు కూడా దుర్వినియోగం చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో ప్రైవేటు కంపెనీలకు పనులు కట్టబెట్టారు. సింగరేణి బోర్డు సమావేశం వివరాలు కూడా నా దృష్టికి రావు. సింగరేణిపై కేంద్రం అజమాయిషీ ఎప్పుడూ లేదు. నిధులు లేక జిల్లాలకు రూ.1500 కోట్ల డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ ఇవ్వలేదు. బీఆర్‌ఎస్ హయాంలోనే ఆ సంస్థ అప్పులు భారీగా పెరిగాయి. గత పదేళ్లలో రూ.32వేల కోట్లకుపైగా సింగరేణి అప్పులు పెరిగాయి. సింగరేణి కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ.47వేల కోట్లు చెల్లించాలి.

## ఆక్రమణలపై హైడ్రా కొరడా...

**-మొదటి పేజీ తరువాయి:** హైదరాబాద్ నగరంలో ఆక్రమణలపై హైడ్రా ప్రత్యేక దృష్టి సారించింది. ఒకే రోజు రెండు వేర్వేరు ప్రాంతాల్లో చర్యలు చేపట్టింది. గచ్చిబౌలిలో ఓ విలువైన పార్కు స్థలాన్ని కాపాడగా, శామీర్‌పేటలో ఏళ్లుగా మూతపడిన రహదారికి విముక్తి కల్పించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అధికారులు ఈ చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళితే, గచ్చిబౌలి టెలికాం నగర్‌లో 1982 నాటి లేఅవుట్‌లో 4000 గజాల స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. అయితే, కాలక్రమేణా ఇందులో 1500 గజాలు ఆక్రమణకు గురై నిర్మాణాలు వెలిశాయి. మిగిలిన 2500 గజాల స్థలాన్ని కూడా కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో స్థానికులు హైడ్రా ప్రజావాణిని ఆశ్రయించారు. కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. లేఅవుట్ ప్రకారం అది పార్కు స్థలమని నిర్ధారించుకుని, 2500 గజాల స్థలంలోని ఆక్రమణలను తొలగించారు. భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఫెన్సింగ్ వేసి, 'పార్క్ స్థలం' అని బోర్డును ఏర్పాటు చేశారు.మరో ఘటనలో, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా శామీర్‌పేటలోని ఫ్రెండ్స్ కాలనీలోనూ హైడ్రా చర్యలు చేపట్టింది. 1987 నాటి లేఅవుట్‌లోని 20 అడుగుల రోడ్డును కొందరు ఆక్రమించి గోడలు, గేటు నిర్మించారు. దీనిపై ప్రజావాణికి ఫిర్యాదు అందడంతో హైడ్రా అధికారులు గురువారం ఆక్రమణలను తొలగించి, రహదారిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. గత 15 ఏళ్లుగా ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని, హైడ్రా చొరవతో తమ సమస్య తీరిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లాలో సమ్మక్క-సారలమ్మ మొదలైన జాతర సందడి

-అమ్మవార్లకు నిలువెత్తు బంగారం.

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 23 ( తెలంగాణ పత్రిక )

గుడి లేదు.గోపురం లేదు.గుడితలుపుల్లేవు. ఆరాధించడానికి విగ్రహాల్లేవు.అయినా తెలంగాణలోని లక్షలాది భక్తుల ఆరాధ్య వనదేవతలు సమ్మక్క, సారలమ్మ. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతి రెండు సంవత్సరాలకోసారి జాతర జరుగుతుంది. అమ్మా.. సమ్మక్క తల్లీ.. మా మొక్కును అలకించమ్మా.. నీ చెంతకు వస్తాం' అమ్మా అంటూ వేడుకోగానే భక్తుల కోర్కెలు తీర్చే వన దేవతలకు భక్తులు తమ ఎత్తు బంగారం బెల్లంసమర్పించేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. సమ్మక్క–సారలమ్మ జాతర సందడి అప్పుడే మొదలైంది.ప్రతీ రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరలో భాగంగా మొదటికి మేడారం కు తరలివెళ్లేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. అమ్మవార్ల అనుగ్రహం కోసం గద్దెల వద్ద నిలువెత్తు బంగారం బెల్లం మొక్కుగా సమర్పించడం, అంతకుముందు ముందు ఇంటి వద్ద సమ్మక్క, సారలమ్మలను కొలవడం ఆచారంగా వస్తోంది. దీనిలో భాగంగా గురువారంపెద్దపల్లి జిల్లా లోని పలు ప్రాంతాల్లో భక్తులు నిలువెత్తు బంగారం (బెల్లం)ను తులా భారం వేయించుకోవడం కనిపించింది.భక్తుల కొంగు బంగారమైన సమ్మక్క–సారలమ్మ మహా జాతర కోలాహలం మొదలైంది. కోరిన కోరికలు తీర్చే తల్లులకు భక్తులు నిలువెత్తు బంగారం (బెల్లం) తులా భారం సమర్పించటం ఆనవాయితీగా వస్తోంది. అనంతరం ఆ పల్లారంను వీధులలో ఇరుగు, పొరుగు వారికి పంచిపెట్టారు. నగరంలోని పలు కిరాణం దుకాణాలు సమ్మక్క భక్తులతో కిటకిటలాడాయి. దీనితో బెల్లం విక్రయాలు కూడా జోరుగా పెరిగాయి. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజలు చేసేందుకు తమ ఎత్తు బంగారంను కొనుగోలు చేస్తున్నారు.తమ కుటుంబంను చల్లగా కాపాడాలని వేడుకుంటూ మొక్కులు చెల్లించేందుకు భక్తులు తల్లుల చెంతకు తరలివెళ్తున్నారు. అమ్మవార్లకు తమ ఎత్తు బంగారం





సమర్పిస్తే చాలు.. ఏలాంటి కోరికలైనా నెరవేరుతాయన్న ప్రగాఢ విశ్వాసం ఉండటంతో బెల్లం విక్రయాలకు భారీగా డిమాండ్ పెరిగింది. సాధారణంగా అన్ని ఆలయాల్లో పండ్లు రకరకాల ఆహార పదార్థాలు పానీయాలతో దేవుళ్లకు నైవేద్యంగా సమర్పిస్తారు కానీ ఈ మేడారంలోని సమ్మక్క–సారలమ్మలకు చీర, గాజులు, పసుపు కుంకుమలతో పాటు బంగారం నైవేద్యంగా సమర్పిస్తారు. బంగారం అంటే నిజమైన బంగారం కాదు బెల్లం. పూర్వం లో మేడారం జాతరను కేవలం గిరిజనులు మాత్రమే జరుపుకునే వారు వారికి అందుబాటులో అప్పుడున్న ధరలతో పోల్చుకుంటే తక్కువ ధరలో లభ్యమయ్యే బెల్లాన్ని నైవేద్యంగా పెట్టడం ప్రారంభించారు.అనాదికాలంగా వస్తున్నటువంటి ఆచారసాంప్రదాయాన్ని ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. గిరిజనులతో పాటు తెలంగాణ ప్రాంతం మరియు ఇతర రాష్ట్రాల నుంచి కోట్ల సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవార్లకు ఈ బంగారాన్ని సమర్పించడం వారి కోరికలను అమ్మవారికి నివేదించుకోవడం అలవాయితీగా వస్తుంది. బెల్లాన్ని బంగారం గా పిలవడానికి ముఖ్య కారణం అమ్మవార్లకు నైవేద్యంగా సమర్పిస్తున్నటువంటి ఈ బెల్లాన్ని భక్తులు మనస్ఫూర్తిగా సమర్పిస్తూ ఈ నైవేద్యం బంగారంతో సమానంగా భావిస్తారు.మరిఅందుకే బెల్లానికి బంగారం అనే పేరు వచ్చింది. కోరిన కోరికలు తీర్చే అమ్మవారికి ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, కోరిన ఉద్యోగాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని నిలువెత్తు బంగారం సమర్పిస్తామని ప్రార్థించుకుంటారు. వారు కోరిన కోరికలు నెరవేరిన తర్వాత అమ్మవారికి నిలువెత్తు బంగారం అంటే ఎవరైతే మొక్కుకున్నారో ఆ వ్యక్తికి సరితూగే బరువు బెల్లాన్ని ఆలయంలో సమ్మక్క సారలక్కలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక గద్దెల వద్ద ఈ మహా ప్రసాదాన్ని నైవేద్యంగా పెట్టి పూజిస్తారు .కోరిన కోరికలు తీర్చే అమ్మవార్లుగా మేడారం సమ్మక్క–సారక్క ఆలయం ప్రసిద్ధిగాంచింది. కోరిన కొలువు చేతికంది వస్తే నా ఎత్తు బంగారం పెడతాను యువకులు మొక్కుకుంటారు. తమ పిల్లలకు పెళ్లిళ్లు జరిగితే వారి ఎత్తు బంగారం పెడతా అని తల్లిదండ్రులు మొక్కుతుంటారు.కొంతమంది తల్లిదండ్రులు సంతానం కలిగితే వారి ఎత్తు బంగారం సమర్పించుకుంటారు మరి కొంతమంది కోరిన చోట ఉద్యోగం వచ్చినట్లయితే బంగారం సమర్పించుకుంటారు. ఉద్యోగాలలో వ్యాపారాలలో రాణించేందుకు ఇలా వారి యొక్క కోరికలను అమ్మవారికి నివేదిస్తూ ప్రతి ఒక్క భక్తుడు వారి యొక్క కోరికలను అమ్మవారికి చెప్పుకొని అవి నెరవేరిన వెంటనే కుటుంబ సమేతంగా విచ్చేసి వారికి సరితూగే బంగారాన్ని బెల్లంఅమ్మవార్లకు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ బంగారాన్ని మహాప్రసాదంగా భావిస్తూ భక్తులందరికీ ఈ ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు.

## సిరిసిల్లలో బీడీ కార్మికురాలు మృతి: మానవతా దృక్పథంతో సహాయం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 22, తెలంగాణ పత్రిక



సిరిసిల్ల పట్టణం జ్యోతి నగర్?కు చెందిన వేముల సంధ్య అనే బీడీ కార్మికురాలు గుండెపోటుతో మరణించింది. ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు డబ్బులు లేక విలవిలలాడుతున్నారు.ఈ పేద కుటుంబానికి సహాయం చేయడానికి సామాజిక కార్యకర్త, రగుడు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ బూర యాదగిరి ముందుకు వచ్చారు. ఆయన తక్షణ సహాయంగా 10 వేల రూపాయలు అందజేశారు. యాదగిరి మానవతా దృక్పథాన్ని ప్రజలు అభినందిస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ కుటుంబానికి సాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

మామడ మండల్ రిపోర్టర్ జనవరి 22 తెలంగాణ దినపత్రిక



నిర్మల్ జిల్లా మామడ మండలం లోని ఆరేపల్లి గ్రామంలో సీఎం కప్ క్రీడా పోటీలను ఆ గ్రామ సర్పంచ్ జంగిలి రాజవ్వ మల్లయ్య ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లో సైతం రాణించాలని అన్నారు చిన్న తనం నుండే చదువు క్రీడాల పై పట్టుసాధిస్తే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థులను ఆ దిశగా మలిచేందుకు కృషిచేయాలని ఉపాధ్యాయులకు సూచించారు సీఎం కప్ క్రీడ పోటీల్లో మండల జిల్లా స్థాయిలో క్రీడ ప్రతిభ కనబరచాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్ సింగ్ పంచాయితీ కార్యదర్శి విజయ్ కుమార్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# తంగళ్ళపల్లి మైనార్టీ స్కూల్లో ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ





-మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం : ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమ

-మైనార్టీ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు దిశగా మరో అడుగు

-2026--27 విద్యా సంవత్సరానికి మైనార్టీ విద్యాలయాల ప్రవేశాలకు పిలుపు

-ఉచిత వసతి, భోజనం, నాణ్యమైన విద్యతో మైనార్టీ స్కూల్స్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 22, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలంలోని. మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన మైనార్టీ విద్యాలయాల ప్రవేశాల పోస్టర్?ను పాఠశాల ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమ మజీద్ కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఉరూస ఫాతిమ మాట్లాడుతూ, మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక బోధనా పద్ధతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సేవలు అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం మైనార్టీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలను బలోపేతం చేస్తోందన్నారు.విద్యతో పాటు ఉచిత వసతి, భోజనం, పుస్తకాలు, ఇతర మౌలిక వసతులు అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హత గల మైనార్టీ విద్యార్థులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.అనంతరం ఖురాన్, విద్యను విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థులను




ఘనంగా సన్మానించారు. విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సదర్ మసాజ్జిత్ కమిటీ సభ్యులు సంయుద్దీన్, మాజీ సదర్ ఎస్.కె. యూసఫ్, మరియు.పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది. తల్లిదండ్రులు. పాల్గొన్నారు.

## దమ్ము చక్రాలతో ట్రాక్టర్ రోడ్లపైకి రావద్దు

-కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా

సూర్యాపేట:జనవరి 22(తెలంగాణ పత్రిక)




ప్రజల అవసరాలు, రవాణా నిమిత్తం ప్రభుత్వం ఎంతో ఖర్చుతో ఏర్పాటు చేసిన రోడ్లను దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్లపై కి రావడం వల్ల రహదారులు డ్యామేజ్ అవుతున్నాయి అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై ప్రజల నుండి ఫిర్యాదులు వస్తున్నాయి అన్నారు. రోడ్లను తవ్వి వదిలేయడం వల్ల వాహనదారులు గమనించక రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని గుర్తు చేశారు. వ్యవసాయ పనులు ఇతర అవసరాల దృష్ట్యా ఎవరైనా రోడ్లను తవ్వితే సంబంధిత శాఖ వారికి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. దమ్ము చక్రాలతో ట్రాక్టర్లు రోడ్లపైకి వస్తే రోడ్లు ధ్వంసం అవుతాయని, ప్రమాదాల జరుగుతాయని ఎస్పీ అన్నారు. రైతులు, ట్రాక్టర్ యజమానులు దీనిని గమనించాలని దమ్ము చక్రాలతో ట్రాక్టర్లను రోడ్లపై తొలవద్దు అని ఎస్పీ కోరారు. నిభందనలు అతిక్రమిస్తే రూ.5000 వేల వరకు జరిమానా విధిస్తామని తెలిపినారు.

## వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

-కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,

-ఆర్య వైశ్య సంఘశీ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ.



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 22

వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వి108–ఏ గవర్నర్ కల్మీచర్ల రమేష్ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన క్యాలెండర్ ను కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, ఆర్య వైశ్య సంఘశీ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ శివ్వ జగదీశ్వర్, ఆర్య వైశ్య చిగుల్ల పల్లి శ్రీధర్, పట్టణ వైశ్య సంగం అధ్యక్షులు వాస శేఖర్ మాజీ వైస్ ఎంపీపీ బొమ్ము ఆంజనేయులు,బాలస్వామి గౌడ్,చిగుళ్ళపల్లి సతీష్, గుబ్బ కిషన్, జూలూరు వీరేష్, పోల ప్రవీణ్, పడకంటి వెంకటేష్,దున్న సురేష్, నవీన్ తదితరులు ఉన్నారు.

## "ప్రజా సమస్యలే మా ప్రాధాన్యం...!"

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, జనవరి 22 :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్?లోని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర?స్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి సహకరించాలని విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ, మాటలకంటే చేతలతోనే ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో నిర్వహించనున్న పలు కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన ఆహ్వానించారు.

## నేడే కోటగిరి ప్రభుత్వ కళాశాలలో మెగా సమావేశం

-ప్రిన్సిపాల్ ఖైసర్ పాషా.

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 22.

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 10:30 గం.లకు తల్లిదండ్రుల అధ్యాపకుల మెగా సమావేశం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎండి.ఖైసర్ పాషా ఒక ప్రకటన ద్వారా పత్రికేయులతో తెలిపారు.ఈ సమావేశం నందు విద్యార్థుల హాజరు,ప్రగతి,స్కాలర్షిప్, కళాశాల అభివృద్ధి,వసతులు పై వివిధ అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు సమయ వేళలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సీఎం కప్ ఆటలు ప్రారంభించిన లక్ష్మణ చందా ఎంపీడీఓ రాధా రాథోడ్





నిర్మల్ జిల్లా:- ప్రతినిధిజనవరి 22 తెలంగాణ పత్రిక

లక్ష్మణ్ చాందా మండలంలోని పీచరా, ధర్మారం గ్రామపంచాయతీలో క్లస్టర్ లెవెల్ సీఎం కప్ ఆటలను ప్రారంభించిన శ్రీమతి రాధా రాథోడ్ ఎంపీడీవో. చదువుతోపాటు ఆటలు కూడా ప్రాధాన్యమిస్తూ విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉంటూ గ్రామీణ ప్రాంత పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జిల్లా రాష్ట్ర స్థాయిలో రాణించాలని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో పీచరా సర్పంచ్ రాజేశ్వర్,ముత్యం ధర్మారం సర్పంచ్, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పారపల్లి గ్రామ సభలో శ్రీమతి పుష్ప సర్పంచ్ సాగర్ రెడ్డి ఉపసర్పంచ్ అధ్యక్షతన గ్రామంలో బస్టాండులో సామూహిక మరుగుదొడ్డి మరియు పాఠశాలలో కిచెన్ షెడ్ కొరకు తీర్మానించడం జరిగింది ఇట్టి ప్రతిపాదనను ఎంపీడీవో జిల్లా అధికారులకు తెలియజేసీ మంజూరు చేయిస్తామని తెలిపారు. గ్రామంలో కోతులను బోన్ ద్వారా అడవిలో తరలించినందుకు సర్పంచ్ని అభినందించిన శ్రీమతి రాధా రాథోడ్ ఎంపీడీవో.

## దేవాదాయశాఖ ఉద్యోగుల (జేఏసీ) కమిటీనీ ఎన్నిక

తెలంగాణ దినపత్రిక జనవరి 22.



ఉమ్మడి నిజామాబాద్ కామారెడ్డి జిల్లాల దేవాదాయశాఖ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ (జేఏసీ) కమిటీనీ జిల్లా సహాయ కమిషనర్ శ్రీ విజయ రామారావు గారి సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ అధ్యక్షులుగా: ఎస్ రవీందర్ ఉపాధ్యక్షులుగా : జి వేణు ప్రధాన కార్యదర్శిగా: ఎన్ రాములు కన్వీనర్ గా: ప్రభు రామచంద్రం ,కే వేణు, కో కన్వీనర్ గా వి. శ్రీధర్ రావు సంయుక్త కార్యదర్శిగా: బి కమల కోశాధికారిగా: కే రఘు ప్రచార కార్యదర్శిగా: వేల్పూరి నరసింహమా చార్యులు, బి ప్రవీణ్ కుమార్ శర్మ. ఆర్గనైజింగ్ కార్యదర్శిగా: బి గణేష్ శర్మ, వి పరంధామాచారి కార్యవర్గ సభ్యులుగా: సుహాస్ శాకాయ్ హరికృష్ణ ప్రశాంత్ కుమార్, శ్రీనివాస్ శర్మ, శివకుమార్, సిద్ధేశ్వర స్వామి. హరితరాణి, సుమన్,కల్పన,చిన్నయ్య, నాగరాజు, శంకర్, నర్సింలు, సుధాకర్, సంజీవాచారి, చంద్రమౌళి, సంతోష్ కుమార్ గౌడ్, డి సాయి కిరణ్, అశోక్, కమిటి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. సలహాదారుగా వి.విజయ రామారావు గారు. ఏసీ ప్రత్యేక ఆహ్వానితులు: ఎస్ ఆంజనేయులు.ఇట్టి జేఏసీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అర్చక ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది, కార్యనిర్వహణ అధికారుల సమస్యలపై డిమాండ్ల సాధనకై (జేఏసీ)కమిటీ పనిచేయడం జరుగుతుందని తెలియజేశారు

## నిజాంబాద్ జిల్లా బోధన్ ఏ. సీ. పి శ్రీనివాస్ చేతుల మీదుగా కబురు క్యాలెండర్ ఆవిష్కరణ





తెలంగాణ పత్రిక బోధన్. మండలం.జనవరి. 22.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని బోధన్ ఎసిపి శ్రీనివాస్ గారి చేతుల మీదుగా కబురు తెలుగు దినపత్రిక పాత్రికేయ మిత్రుడు. కూర మల్లన్న క్యాలెండర్ ఆవిష్కరణ ఈరోజు చేయించుకోవడం జరిగింది క్యాలెండర్ ఆవిష్కరణకు బోధన్ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ టౌన్ ఆర్టీవో.సీఐ. శ్రీనివాస్ ఏ స్ ఐ బాబురావు ఎస్సై. మనోజ్ కుమార్ రవి సాయికుమార్ పో లి స్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నీలోజిపల్లి సర్పంచ్ అనుముల భాస్కర్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 22, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ గురువారం కేటీఆర్?ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ సమస్యలను ఆయన కేటీఆర్? దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర?స్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం







-గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి :
జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.

సంగారెడ్డి జనవరి 22 తెలంగాణ పత్రిక న్యూస్....

గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని దుర్గాబాయి దేశముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల మొదటి బ్యాచ్ ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలకు మంచి జరగాలంటే సర్పంచులు పంచాయతీ రాజ్ చట్టం--2018పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆరు బ్యాచులుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో గ్రామ పంచాయతీల పనుల నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి పి ఓ జానకి రెడ్డి , డీఎల్పీఓలు అనిత, అమృత, సంజీవరావు, పంచాయతీరాజ్ అధికారులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖ కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా:- ప్రతినిధి జనవరి 22 తెలంగాణ పత్రిక





జిల్లా కేంద్రానికి వచ్చిన రాష్ట్ర న్యాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ కు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. మంత్రి కొండా సురేఖకు స్వాగతం పలికిన వారిలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏఎస్పీ సాయికిరణ్, డీఎఫ? సుశాంత్ సుఖదేవ్ బోబడే, ఆర్డీవో రత్నకళ్యాణి, తదితరులు ఉన్నారు.

# వసంత పంచమి పేరుతో అక్రమ అడ్మిషన్లు

-విద్య వ్యాపారం కాదు
-టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్

రాజేంద్రనగర్ ప్రతినిధి జనవరి 22, తెలంగాణ పత్రిక.



వసంత పంచమి అనే పవిత్రమైన పండుగను ఉపయోగించుకొని, విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలు అడ్మిషన్లు చేపడుతుండటంపై టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ గారు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోజు శంషాబాద్?లో నిర్వహించిన ప్రెస్ మీట్?లో ఆయన మాట్లాడుతూ,“వసంత పంచమి అనేది విద్య, జ్ఞానానికి ప్రతీక. అలాంటి పండుగను వ్యాపారంగా మార్చి, ముందస్తు అడ్మిషన్లు, డొనేషన్ల వసూలు చేయడం చట్టవిరుద్ధం. విద్య వ్యాపారం కాదు అది బాధ్యత, సేవ” అని స్పష్టం చేశారు. విద్యాశాఖ నిర్ణయించిన అడ్మిషన్ నిబంధనలు, కాలపరిమితులను ఉల్లంఘిస్తూ తల్లిదండ్రులపై మానసిక ఒత్తిడి తెచ్చే విధానాలు అమలు చేయడం పూర్తిగా తప్పని ఆయన అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను ఉద్దేశించి, “మీ పిల్లల భవిష్యత్తును నిబంధనలకు విరుద్ధంగా ఎవరూ దోపిడీ చేయనివ్వకండి. ప్రభుత్వ నిబంధనలే పిల్లలకు రక్షణ కవచం” అని విజ్ఞప్తి చేశారు. అలాగే విద్యాశాఖ అధికారులను గౌరవపూర్వకంగా ప్రస్తావిస్తూ, “నిబంధనలను కఠినంగా అమలు చేస్తారని మాకు పూర్తి విశ్వాసం ఉంది. అక్రమ అడ్మిషన్లపై వెంటనే చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు. చివరిగా ఆయన మాట్లాడుతూ, “న్యాయమైన, నాణ్యమైన విద్య కోసం విద్యాశాఖ, తల్లిదండ్రులు, సమాజం కలిసి పనిచేయాలి. విద్యార్థుల హక్కుల కోసం టి ఎస్ ఎస్ ఓ ఎప్పుడూ ముందుంటుంది” అని తెలిపారు.టి ఎస్ ఎస్ ఓ సభ్యులు సర్వజిత్, నికేతిన్, విశ్వంత్, శ్రీధర్, గజానంద్, ఉదయ్, నీరజ్ పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

- మేయర్ పీఠం కాంగ్రెస్ దే
- వెలిచాల సమక్షంలో కాంగ్రెస్ చేరిన 100 మంది యువకులు

కరీంనగర్ టౌన్,జనవరి22(తెలంగాణ పత్రిక)



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర?స్ బిజెపిలకు ప్రజలు చుక్కలు చూపించడం ఖాయమని, ఘోరంగా ఓడించబోతున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. గల్లి గల్లి లో పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బీఆర?స్ బిజెపి పార్టీ ప్రజా సమస్యలను ఏమాత్రం పట్టించుకోరని మండిపడ్డారు. గురువారం కొత్తపల్లి వెలిచాల ప్రజా కార్యాలయంలో 28వ డివిజన్ చెందిన కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ నాయక్ నేతృత్వంలో ఆ డివిజన్ కు చెందిన 100 మంది యువకులు ప్రజలు వెలిచాల రాజేందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజేందర్ రావ్ వారందరికీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని ప్రజలంతా కాంగ్రెస్ ను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. బీఆర?స్ బిజెపి లను ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రజలంతా కంకణం కట్టుకున్నారని కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్నా బీఆర?స్ నేతలు కరీంనగర్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని అవినీతి అక్రమాల్లో మాత్రం మించిపోయారని ఆరోపించారు. ఎన్నికల రాగానే ప్రజలపై ప్రేమను వలకబోస్తున్నారని వారి మాటలను నమ్మవద్దని రాజేంద్రరావు కోరారు. కేంద్రమంత్రి బండి సంజయ్ రెండుసార్లు ఎంపీగా గెలిచినా కరీంనగర్ అభివృద్ధిని మాత్రం మర్చిపోయారని విమర్శించారు. కరీంనగర్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఈ విషయాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని రాజేందరో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 28 డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకుడు భాస్కర్ నాయక్, పులి రమేష్, పులి అనిల్, బోయిని దేవరాజు గుండేటి అనిల్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ లు, షూస్ పంపిణీ

ఇల్లంతకుంట జనవరి 22 తెలంగాణ పత్రిక




ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫామ్?లు, షూస్, అబకాస్ పుస్తకాలను గొల్లపల్లి సర్పంచ్ రడం లక్ష్మి (ప్రవీణ్) , వెంకట్రావ్?పల్లె సర్పంచ్ చల్ల నవీన్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్?లు రడం లక్ష్మి (ప్రవీణ్), చల్ల నవీన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్యతో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామ పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, గ్రామ కార్యదర్శి సతీష్, ఇరు గ్రామాల ఉప సర్పంచ్?లు ఓరుపుల లక్ష్మన్, అనగోని అవినాష్, వార్డు సభ్యులు పత్రీ అంజయ్య, ముద్దాల అజయ్, మంద అనిల్, మంద రాజు, ఓరుపుల చంద్రయ్య, ఎద్దు భూమయ్య, చిగుర్ల అనిల్, రడం విజయ్, ఓరుపుల వంశీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం దందా నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా

-లేకుంటే మాజీ ఎమ్మెల్యే పెద్ది బహిరంగ క్షమాపణ చెప్పాలి.
-హుకుం జారీ చేసిన పత్రాలు బహిర్గతం చేయాలి.
-లేదంటే గ్రామ సింహం అరుపులు అని పెద్ది ఒప్పుకోవాలి.
-అంబేద్కర్ సాక్షిగా బహిరంగ చర్చకు నేను సిద్ధం
-సవాల్ బిఆర్ ఎస్ స్వీకరించాలి
-కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల సారంగం గౌడ్

నర్సంపేట జనవరి 22 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లం దందా కొనసాగిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేసిన ఆరోపణలను వారు నిరూపిస్తే ముక్కు నేలకు రాసి దుకాణం మూసుకుంటానని, లేదంటే మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్ నేడు ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. తేదీ 21,01,2026 బుధవారం రోజున బిఆర్ ఎస్ పార్టీ తలపెట్టిన ప్రజా నిరసన ర్యాలీలో నర్సంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట పట్టణంలో కాంగ్రెస్ నాయకులు బెల్లం దంద కొనసాగిస్తున్నారని అంబేద్కర్ సాక్షిగా ప్రసంగించడం వారి అవివేకానికి అద్దం పట్టినట్లుగా ఉందని, నర్సంపేట పట్టణంలో కిరాణం షాపులలో అమ్మవార్లకు స్వేచ్ఛగా బెల్లం విక్రయిస్తుంటే కల్లు ఉన్న కబోదిలా దందా అని మాట్లాడడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. దందాకు చిరునామా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని అందుకే బిఆర?స్ ప్రభుత్వంలో బెల్లం విక్రయము కొనసాగించిన విధానమే కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కొనసాగుతుందనే భ్రమలో ఉన్నారని వారు పేర్కొన్నారు. ప్రజా నిరసన ర్యాలీల పేరిట డబ్బులు ఇచ్చి ప్రజలను జమ చేసినం కదా ప్రసంగించకపోతే ప్రజల్లో పలుస పడుతాం అని ఏదో ఒకటి అడ్డగోలుగా ప్రసంగిస్తే ప్రజలే రాళ్లతో కొడతారనీ పేర్కొన్నారు. అధికారం లేకపోవడంతో వైరాగ్యంలో ఏం మాట్లాడుతున్నారో వారికే తెలియని స్థితిలో పెద్ది సుదర్శన్ రెడ్డి ఉన్నారని, పట్టణంలో ఒక్కరే బెల్లం అమ్ముతామని హుకుం జారీ చేశారని వారు చేసిన ఆరోపణలు వాస్తవమైతే బహిర్గతం చేయాలని లేదంటే తన అరుపులు గ్రామసింహ అరుపులని అంగీకరించాలని సారంగం పేర్కొన్నారు. హుకుం జారి చేయడానికి నేను ఎక్సైజ్ అధికారిని కాదు, పోలీస్ అధికారిని కాదు, కేవలం కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడను అని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో పట్టణంలో బెల్లం వ్యాపారం ఎవరి హుకుం లో కొనసాగిందో ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కి ఒక కన్ను సరిగ్గా కనబడడం లేదు ఆది వారే బహిరంగల సభలో పేర్కొన్న నిజం కావున వారు కంటి ఆపరేషన్ నేటికీ చేసుకొని ఉంటే



పట్టణంలో ప్రతి కిరాణం షాప్ సందర్శిద్దాం బెల్లం వ్యాపారం దందాగా కొనసాగుతుందా అమ్మవారి పేరుమీద స్వేచ్ఛగా భక్తులకు అందుతుందా అనేది ప్రత్యక్షంగా చూపిస్తా..మీరు వచ్చినా సరే మీ ప్రభుత్వంలో బెల్లం దందా చేసిన వారిని పంపిన సరే అంబేద్కర్ సాక్షిగా నేను సిద్ధంగా ఉంటా దమ్ముంటే మీరు ఎప్పుడైనా పిలవండి లేదా నన్ను పిలువమన్న పిలుస్తా దమ్ముంటే నా సవాల్ ను బిఆర?స్ నాయకులు స్వీకరించాలి అని కాంగ్రెస్ పార్టీ నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్ డిమాండ్ చేశారు.

# బడికి వచ్చేలా.. పాఠ్యాంశాలపై అవగాహన కలిగేలా..

-నూతన హంగులతో ప్రీ ప్రైమరీ విద్యాలయాలు సిద్ధం
-ఆకట్టుకుంటున్న చిత్రాలు, పెయింటింగ్
-స్తంభంపల్లిలో సందర్శించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 22, తెలంగాణ పత్రిక

బుడి బుడి అడుగుల బాలలు బడికి ఆనందంగా వచ్చేలా.. వారికి పాఠ్యాంశాలపై అవగాహన కలిగేలా తీర్చిదిద్దారు బడిని. పీఎంశ్రీలో భాగంగా సమగ్ర శిక్ష కింద జిల్లాలోని పలు విద్యాలయాల్లో ప్రీ ప్రైమరీ సెక్షన్లు మంజూరు అయ్యాయి. ఇందులో భాగంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాల మేరకు బోయినపల్లి మండలంలోని స్తంభంపల్లిలో ప్రీ ప్రైమరీ విద్యాలయానికి నూతన హంగులతో సిద్ధం చేశారు. ప్రాథమిక విద్య అంశాలపై అవగాహన వచ్చేలా వివిధ రంగులతో చిత్రాలు, పెయింటింగులు, ఫర్నిచర్ ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా ఆ విద్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం సందర్శించారు. పిల్లల ఫ్రెండ్లీ చిత్రాలు, పెయింటింగ్ లు, ఫర్నిచర్ ఏర్పాటు



చేయగా ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఎందరు విద్యార్థులు చదువుతున్నారు? ఏమి ఏమి నేర్పిస్తున్నారో ఆరా తీశారు. నూతనంగా అందుబాటులోకి వచ్చిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలోని పదమూడు మండలాల్లో ప్రీ ప్రైమరీ తరగతులు కొనసాగు తున్నాయి. అనంతరం అదే ఆవరణలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. సైన్స్ కు సంబంధించిన పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వార్షిక



పరీక్షలకు ప్రణాళిక ప్రకారం సిద్ధం కావాలని సూచించారు. ఈ స్కూళ్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచేలా కృషి చేయాలని టీచర్లను ఆదేశించారు. కార్యక్రమంలో డీఈఓ వినోద్ కుమార్, తహసిల్దార్ నారాయణరెడ్డి, ఎంపీఓ శ్రీధర్, డీఈఓ కార్యాలయ అధికారి శైలజ, సర్పంచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తిప్పాపూర్ బస్ స్టాండ్ వద్ద జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు..

-ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,
-పాల్గొన్న జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,జిల్లా ఎస్పి మహేష్ బి గితే

వేములవాడ, జనవరి,22, తెలంగాణ పత్రిక.

ఆటోలకు స్టిక్కర్లు వేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. వేములవాడ పట్టణం లో తిప్పాపూర్ నుండి కోరుట్ల బస్ స్టాండ్ వరకు స్వయంగా ఆటో నడిపిన విప్ అనంతరం అధికారులతో కలిసి ప్రతిజ్ఞ చేసిన విప్. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణ కోసం చర్యలు తీసుకుంటుంది.. ప్రభుత్వం ఇచ్చే సూచనలు పాటించాలి.మీరు ఇంట్లో నుండి వాహనాల్లో బయటకు వెళ్లిన మన ఇంట్లో మన వాళ్ల కోసం వేచి చూస్తున్నారని ఆలోచనతో వెళ్ళాలి..వాహనంలో ఎక్కినప్పుడు డ్రైవర్ చేతిలోనే ప్రయాణీకుల



ప్రాణాలు ఉంటాయి..జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు..సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దు..గమ్యం చేరే క్రమంలో వాహనాలను అతివేగంగా నడపకూడదు.. మద్యం సేవించి,ఇతర మత్తు పదార్థాలు తీసుకుని వాహనం నడపకూడదు..హెల్మెట్ లేని ప్రయాణాలు చేయకూడదు.. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు మనతో పాటు ఇతరులు కూడా ఇబ్బందులు



పడతారు..అధికారులు చెప్పేటివి డ్రైవర్లు పాటించాలి..అనునిత్యం వాహన యజమానులకు ,డ్రైవర్లకు అవగాహన కల్పించాలి..ఆటో డ్రైవర్లకు మా మద్దతు ఎల్లపుడు ఉంటుంది.. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రుత్విక్ సాయి,జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ లక్ష్మణ్,ఆర్టీఓ రాధాబాయి,ఆటో యూనియన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక సర్పంచ్, ఉప సర్పంచ్లను ను శాలువతో సన్మానించిన లైబ్రేరియన్ కనకలక్ష్మి..

వీణవంక ప్రతినిధి, జనవరి 22 ( తెలంగాణ పత్రిక ).

వీణవంక మండల కేంద్రంలోని నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ దాసరపు సరోజన– రాజేంద్రప్రసాద్ , ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేందర్ , వార్డ్ మెంబర్ నీల శ్రీకాంత్ ల ను లైబ్రేరియన్ కనక లక్ష్మి గురువారం మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలుపుతూ, శాలువా కప్పి, స్వీట్లు పంచి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వీణవంక గ్రామ అభివృద్ధి తో పాటు, పాలకవర్గం సహసహకారాలు గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పడాలని, జ్ఞాన సంరక్షణకు గ్రంథాలయాలు వేదికలని, విద్యార్థుల జ్ఞాన అభివృద్ధికి గ్రంథాలయాలు దోహదపడతాయని, తెలంగాణ రాష్ట్రంలో వీణవంక గ్రంథాలయాన్ని అధునాతన గ్రంథాలయంగా తీర్చిదిద్దేందుకు అందరి సహాయ సహకారాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, గ్రామ కార్యదర్శి యశోద, లైబ్రేరియన్ కనక లక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వసంత పంచమి పర్వదినాన సామూహిక అక్షరాభ్యాసానికి సాదర స్వాగతం...

-శ్రీ సరస్వతి శిశు మందిర్ వీణవంక..

వీణవంక ప్రతినిధి, జనవరి 22 ( తెలంగాణ పత్రిక).




శ్రీ సరస్వతీ శిశు మందిర్ వీణవంకలో వసంత పంచమి పర్వదినాన సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా జరపనున్నారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ వీణవంక పూర్వ ఆచార్య లకు,పూర్వ విద్యార్థులకు, హితైషులకు శిశు మందిర్ అభిమానులకు, మేధావులకు, వేద పండితులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలియజేస్తూ,శ్రీ సరస్వతి మాత పుట్టినరోజు వేడుకలు, సామూహిక అక్షరాభ్యాస వేడుకలు ఘనంగా జరుగనున్నాయని,శ్రీ సరస్వతి శిశు మందిర్ వీణవంక ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ... తేదీ 23 జనవరి 2026 శుక్రవారం రోజున వసంత పంచమి సందర్భంగా మన పాఠశాలలో ఉదయం 9:30ని లకు సామూహిక అక్షరాభ్యాసం జరుగుతుందని, మీకు తెలిసిన వారికి సమాచారం అందించగలరని ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ఏ.ఎన్.గ్రాండ్ హోటల్ ను ప్రారంభించిన కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్..



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 22.

కడ్తాల్ మండలంలో ఏ.ఎన్.గ్రాండ్ హోటల్ ను మాజీ జడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ సేవ్య బావోజి తో కలిసి ఏ.ఎన్ గ్రాండ్ హోటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడంజరిగింది. ఈ సందర్భంగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఎదగడం ఎంతో గొప్ప విషయమని కడ్తాల్ స్థానికులకు నాణ్యమైన భోజనాన్ని కుటుంబ వాతావరణంలో అందించాలనే లక్ష్యంతో ఏ.ఎన్. గ్రాండ్ హోటల్ యజమాని నరేష్ ఏఎన్ గ్రాండ్ హోటల్ పెట్టడం జరిగిందని తెలుగు సాంప్రదాయ వంటకాల ఘనతను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో హోటల్ యజమానులు కడ్తాల్ ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. ఈ ఏ.ఎన్. గ్రాండ్ హోటల్ ప్రత్యేక వంటకాలు రాయలసీమ కారం ఆంధ్ర వంటకాల పులుపు తెలంగాణ గ్రామీణ రుచుల సమేతంగా ఇక్కడి వంటకాలు ప్రత్యేకమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ డైరెక్టర్ లాయక్ అలీ,నాయకులు ఆసిఫ్ అలీ, కోటియా పాండు నాగార్జున రాజు, గణేష్, శంకర్, శీను, అమర్ సింగ్,జై మేకలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడి మృతి తీరని లోటు

-కార్మికుడి కుటుంబాన్ని పరామర్శించిన తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 22



గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మున్సిపల్ కార్మికుడు వాటర్ దుర్గ కుమార్ గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్మికుడిగా అందించిన సేవలను గుర్తుచేస్తూ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీదుర్గా కుమార్ మరణించడం కుటుంబానికి ఎంతో తీరని లోటు అన్నారు. ఆయన మున్సిపల్ ఉద్యోగం వారి కుటుంబ సభ్యులకు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## బైక్ ని ఢీకొన్న ఎలక్ట్రికల్ బస్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 22, తెలంగాణ పత్రిక


రాజన్న సిరిసిల్లా జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామానికి చెందిన అనంతయ్య అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వెనకాల నుంచి ఎలక్ట్రానికల్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అనంతయ్య కాలు నుజు నుజ్జుగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.



## ఉపసర్పంచ్ ల పోరం నియామక పత్రం అందజేత

-ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా
-పంచాయతీ అభివృద్ధికి ద్వేయంగా కృషి చేస్తా
-పెద్దపల్లి ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు తలారి స్వప్న సాగర్

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి 22 ( తెలంగాణ పత్రిక )





తనపై నమ్మకంతో ఎన్నుకున్న ఉపసర్పంచ్లకు ఎల్లవేళలా నమ్మకంతో ఉంటానని,ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని పెద్దపల్లి జిల్లా ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు తలారి స్వప్న సాగర్ అన్నారు.ఈ సందర్భంగా.వారు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర నాయకులు,లావుద్య రాములు నాయక్ నియామక పత్రం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా పెద్దపల్లి జిల్లా ఉపసర్పంచ్ పోరంకు ఎలాంటి సమస్యలు ఉన్న తాను ముందుండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీఇచ్చారు

## కన్నీటికి అండగా ఆపదలో తోడుగా అల్లం బాలకిషోర్ రెడ్డి ఆర్థిక సహాయం

పరకాల/గీసుకొండ/ జనవరి 22 తెలంగాణ పత్రిక





గీసుగొండ మండలం మచ్చాపూర్ గ్రామంలో అనారోగ్యంతో గనేబోయిన రవీందర్ మృతిచెందడంతో గ్రామం శోకసంద్రంలో మునిగింది. విషయం తెలిసిన వెంటనే అల్లం బాలకిషోర్ రెడ్డి లి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే కంటి శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న వేల్పుల సురేష్ ని పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వీరగోని రాజకుమార్ , అల్లం మర్రెడ్డి మృతుడి కుమారుడు రాజేష్ను పరామర్శించి, అల్లం బాలకిషోర్ రెడ్డి తరఫున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మచ్చాపూర్ గ్రామ టీం ఏబీఆర్, కంటెస్టెడ్ సర్పంచ్ వేల్పుల మమతాసురేష్, వార్డు సభ్యులు బొల్లి భాస్కర్, మాజీ వార్డు సభ్యులు మర్రి కుమారస్వామి, నమిండ్ల రవి, ధూపటి యుగేందర్, వలుగుల సారంగపాణి, గండు రాజు, ఏరుకొండ వాసుదేవుడు, కన్నెబోయిన ప్రవీణ్, హార్జ్య తండా బోడ హరి నాయక్తో పాటు గ్రామ ప్రజలు పాల్గొని బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పారు.రాజకీయాలకు అతీతంగా బాధలో ఉన్నవారికి అండగా నిలిచిన ఈ మానవీయ చర్య మచ్చాపూర్ గ్రామ ప్రజల్లో అల్లం బాలకిషోర్ రెడ్డి పట్ల మరింత విశ్వాసం, అభిమానాన్ని పెంచింది.

## పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్



దేవరుప్పుల, జనవరి 22 (తెలంగాణ పత్రిక):

మండలంలోని రాంబోజి గూడెం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ వరంగల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పరిధుల ధనలక్ష్మి భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ మేడ కొండయ్య లు ముఖ్య అతిథులుగా హాజరై గురువారం ప్రారంభించారు. ఈ పశు వైద్య శిబిరానికి 65 పశువులు రాగా, వాటికి స్థానిక డాక్టర్ స్వర్ణ శిల్ప గర్భకోశ వ్యాధి నిర్ధారణ చేసి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వర్ణ శిల్ప మాట్లాడుతూ గ్రామాలలో సూడి నిలువని పశువులను ఇట్టి క్యాంపులో వ్యాధి నిర్ధారణ చేయించుకుని పాడి రైతులు సూడి సూడి నిలిచే విధంగా చూసుకోవాలని పాడి రైతులకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ ధనలక్ష్మి మాట్లాడుతూ గ్రామంలోని పాడి రైతులు పశువులకున్నటువంటి సమస్యలను ఇట్టి క్యాంపులలో డాక్టర్లకు చూపించుకోవాలన్నారు. వాటిని ఆరోగ్యంగా ఉంచుకునే విధంగా చూసుకుని పాల ఉత్పత్తి పెంచుకోవాలన్నారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా సూపర్వైజర్ ఏళ్ల జయపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వి ఎల్ ఓ వెంకటేశ్వర్లు, గోపాల మిత్రులు బి రమేష్, ఏ. వీరస్వామి, వార్డు సభ్యులు, పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలు ఉన్నా కూలగొట్టారు

-బి సి మహిళ ఇంటిపై బహిరంగ దౌర్జన్యం
-వ్యక్తిగత కక్షతో గజ్జల వెంకన్న అక్రమ రచ్చ
-కమిషనర్ను కలసిన అంబేద్కర్ సేవా సంఘం

తెలంగాణ పత్రిక జనవరి 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ పరిధిలో గొల్లపాడు ఛానల్ కాలువ కట్టపై నివాసం ఉంటున్న పేద బి సి మహిళ గోగుల సత్యవతి ఇంటిని పూర్తిస్థాయి ప్రభుత్వ పట్టాలు ఉన్నప్పటికీ నిర్ధాక్షిణ్యంగా కూలగొట్టిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది.వ్యక్తిగత కక్షతో గజ్జల వెంకన్న తన అనుచరులను వెంట తీసుకుని వచ్చి "ఇది రోడ్డు" అంటూ బలవంతంగా ఇంటిని కూలగొట్టించడమే కాకుండా మహిళపై దౌర్జన్యానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవా సంఘం కమిటీ సభ్యులు గురువారం ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ను కలిసి ఘాటుగా ఫిర్యాదు చేశారు.బాధితురాలు గోగుల సత్యవతి భర్త వెంకటేశ్వర్లు పేరిట 2021లో అప్పటి ఎమ్మార్వో జారీ చేసిన పట్టా, జీఓ58 ప్రకారం అప్పటి జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన పట్టా, మూడు లక్షల రూపాయల గృహలక్ష్మి పథకం మంజూరు పత్రం,ఉన్నప్పటికీ ఇంటిని కూలగొట్టడం పాలనా వైఫల్యమే కాక నేరమని సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ పట్టాలన్నీ అప్పటి ప్రభుత్వం తరఫున మాజీ మంత్రి సమక్షంలోనే 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మి భర్త గజ్జల వెంకన్న చేతుల మీదుగానే అందజేశారని వారు గుర్తు చేశారు. అప్పుడు ఇచ్చిన పట్టాలు చెల్లుబాటు కావా? ఇప్పుడు అదే వ్యక్తికి చట్టం వర్తించదా? అని ప్రశ్నించారు. ఇల్లు కట్టుకోమని ప్రోత్సహించి, అనంతరం అదే ఇంటిని కూలగొట్టించడం కక్షసాధింపుకి నిదర్శనమని విమర్శించారు. పేద బి సి మహిళను లక్ష్యంగా చేసుకుని ఈ స్థాయి దౌర్జన్యం చేయడం రాజ్యాంగ విలువలకు అవమానమని మండిపడ్డారు.ఇది నిజంగా రోడ్డు అయితే 2021కి ముందు కార్పొరేషన్ కౌన్సిల్లో ఈ స్థలాన్ని రోడ్డు అని తీర్మానం చేసిన రికార్డు ఎక్కడ ఉంది?రోడ్డు వెడల్పు ఎంత?పొడవు ఎంత? ఎన్ని లక్షల రూపాయలు మంజూరు చేశారు?ఏ సంవత్సరంలో పనులకు అనుమతులు ఇచ్చారు?అనే వివరాలను ప్రజల ముందుంచకుండా "రోడ్డు" పేరిట ఇల్లు కూలగొట్టడం పూర్తిస్థాయి అక్రమమని వారు స్పష్టం చేశారు.2015 ఆర్టీఏ సమాచార హక్కు చట్టం ప్రకారం కమిషనర్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి సంబంధిత తీర్మాన పత్రాలను ఇవ్వాలని అధికారికంగా కోరినట్లు తెలిపారు.గజ్జల వెంకన్నపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, బాధిత బిసి మహిళకు తగిన నష్టపరిహారం చెల్లించాలని అంబేద్కర్ సేవా సంఘం కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. వెంటనే న్యాయ విచారణ జరపకపోతే కార్పొరేషన్ కార్యాలయం ముందు రోడ్డు నిరసనలు, జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలమానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీను, మాజీ సర్పంచ్ బొబ్బిలి భరచంద్ర, అంబేద్కర్ సేవా సంఘం వ్యవస్థాపకులు జై భీమ్ నారమళ్ళ, డాక్టర్ ఆరెంపల వీరభద్రం, చింతపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురం లక్ష్యం.. 'నంబర్ వన్' సంకల్పం!

- కాంగ్రెస్ను గెలిపించండి.. ఏదులాపురం ప్రగతికి మంత్రి పొంగులేటి గ్యారెంటీ!
- అభివృద్ధిలో 'పాలేరు' రాష్ట్రానికే దిక్సూచి కావాలి!
- నారీ శక్తికి నీరాజనం.. పాలనలోనూ మహిళలకే అగ్రతాంబూలం!
- రూ. 62.77 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో తుంబూరు దయాకర్ రెడ్డి

తెలంగాణ పత్రిక జనవరి 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





ఖమ్మం : పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడుగులు వేస్తున్నారని, రాబోయే రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే 'నంబర్ వన్' గా తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి కృషి చేస్తున్నారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో మంత్రి క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.178 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ఖమ్మం రూరల్ మండలంలోని 105 మంది లబ్ధిదారులకు రూ. 32,63,000 విలువైన చెక్కులను, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 73 మంది లబ్ధిదారులకు రూ. 30,14,000 విలువైన చెక్కులను అందజేశారు. అభివృద్ధి బాధ్యత మంత్రి పొంగులేటిది! ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఏదులాపురంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తే, ఆ ప్రాంతాన్ని రాష్ట్రం యావత్తు గర్వించేలా అభివృద్ధి చేసే బాధ్యతను మంత్రి పొంగులేటి స్వయంగా తీసుకుంటారని భరోసా ఇచ్చారు.మహిళా సాధికారతకు కాంగ్రెస్ కృషి మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నిర్వచనం చెబుతోందని దయాకర్ రెడ్డి కొనియాడారు. బస్సుల్లో ఉచిత ప్రయాణంతో ఆగకుండా, 'స్త్రీ శక్తి' పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ బాధ్యతలను సైతం మహిళలకే అప్పగించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. కేవలం ఓటర్లుగానే కాకుండా, మహిళలను పాలకులుగా చేయాలన్న సంకల్పంతోనే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో చైర్మన్ సీట్లలో మెజారిటీ స్థానాలను వారికే రిజర్వ్ చేసినట్లు గుర్తుచేశారు. ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం లాంటిదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపనపల్లి, కేశవ నగర్, ఎన్టీఆర్ నగర్ కాలనీలకు ప్రాపర్టీ టాక్స్ సమస్యకు పరిష్కార మార్గం

-జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయం ప్రజల తరఫున గళమెత్తిన కాంగ్రెస్ సీనియర్ నేత పల్లపు సురేందర్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 22,(తెలంగాణ పత్రిక)





గోపనపల్లి వికర్ సెక్షన్ కాలనీ, ఎన్టీఆర్ నగర్, కేశవ్ నగర్, ప్రాంతాల్లో నివసిస్తున్న వందలాది కుటుంబాలు గత ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న జిహెచ్ఎంసి ప్రాపర్టీ టాక్స్ సంబంధిత సమస్యకు పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. నల్లగండ్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లపు సురేందర్, ప్రజల తరఫున ముందుకు వచ్చి, అధికారులతో నేరుగా చర్చలు జరిపి సమస్యను పరిష్కార దిశగా తీసుకెళ్లడం స్థానికంగా విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ప్రాంతాల్లో చాలా ఇళ్లకు ఇప్పటికీ సరైన ప్రాపర్టీ టాక్స్ నమోదు లేకపోవడంతో, రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధి నెమ్మదిగా జరుగుతోంది. ప్రాపర్టీ టాక్స్ లేకపోవడం వల్ల అధికారికంగా అభివృద్ధి పనులు మంజూరు కాకపోవడం ప్రజలకు ప్రధాన సమస్యగా మారింది. జిహెచ్ఎంసి ఉన్నతాధికారులతో కీలక భేటీ ఈ నేపథ్యంలో పల్లపు సురేందర్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడే ఐఏఎస్ ను, అలాగే వి. ప్రశాంతి డిప్యూటీ కమిషనర్ ను కలిసి, గోపనపల్లి వికర్ సెక్షన్ కాలనీ, ఎన్టీఆర్ నగర్, కేశవ్ నగర్, ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను సవివరంగా వివరించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, తక్షణమే ప్రాపర్టీ టాక్స్ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాపర్టీ టాక్స్ అమలు ద్వారా ఆయా కాలనీలకు అధికారిక గుర్తింపు లభిస్తుందని, తద్వారా జిహెచ్ఎంసి పరిధిలో అభివృద్ధి నిధులు కేటాయించే అవకాశం ఏర్పడుతుందని పల్లపు సురేందర్, అధికారులకు వివరించారు. ప్రజలు పన్ను చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని, కానీ సదుపాయం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన స్పష్టం చేశారు. మౌలిక వసతుల అభివృద్ధికి మార్గం ప్రాపర్టీ టాక్స్ సమస్య పరిష్కారమైతే, రోడ్ల విస్తరణ, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక వసతుల పనులు వేగంగా చేపట్టవచ్చని పల్లపు సురేందర్, పేర్కొన్నారు. అభివృద్ధి లేమి కారణంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇకపై కొనసాగనివ్వబోమని ఆయన స్పష్టంగా తెలిపారు. అధికారుల సానుకూల స్పందన పల్లపు సురేందర్ విజ్ఞప్తికి స్పందించిన జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడే ఐఏఎస్ మరియు డిప్యూటీ కమిషనర్ వి. ప్రశాంతి, సమస్యను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసి ప్రాపర్టీ టాక్స్ అంశంపై త్వరలో స్పష్టత తీసుకువస్తామని వారు తెలిపారు. ప్రజల తరఫున సమిష్టి కృషి ఈ సమావేశంలో రాజు నాయక్, ఎం. రాజు, గడ్డం శ్రీకాంత్, ఈ. రాజు, సత్యం, షేక్ బాబా, నాగేష్, రమణ, వెంకటేష్, అరవింద్ తదితరులు పాల్గొని, కాలనీవాసుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పల్లపు సురేందర్కు తోడ్పాటు అందించారు. ప్రతి ఒక్కరు తమ కాలనీల్లోని సమస్యలను వివరించగా, అధికారులు వాటిని గమనించారు. ప్రజలతో పాటు, ప్రజల కోసమే ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అధికారులతో నిరంతర సమన్వయం కొనసాగిస్తూ పరిష్కార దిశగా ముందుకు వెళు న్న నాయకుడిగా పల్లపు సురేందర్ స్థానికంగా గుర్తింపు పొందుతున్నారు. "ప్రజలే నా బలం వారి సమస్యల పరిష్కారమే నా లక్ష్యం" అనే దృక్పథంతో ఆయన చేస్తున్న కృషి పట్ల కాలనీవాసులు సంతృప్తి వ్యక్తం చగోపనపల్లి ప్రాంతాల అభివృద్ధికి ఈ ప్రయత్నం మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..

# ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

**- మాజీ ఎంపీ నామ**
**-వైరా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ**

తెలంగాణ పత్రిక జనవరి 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో





ఖమ్మం, జనవరి22 : తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం నాడు వైరా, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించిన ఆయన పలు కుటుంబాలను పరామర్శించారు. అందులో భాగంగా ముందుగా కారేపల్లి వాస్తవ్యులు, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జడల వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలిసిందే, ఈ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి వారి సతీమణి మాజీ ఎంపీటీసీ జడల వసంత, కుమారుడు జడల కళ్యాణ్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు, అధైర్యపడొద్దు అండగా ఉంటామన్నారు. ఆయనతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ వారు మన మధ్య లేకపోవటం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని మాజీ ఎంపీ నామ పేర్కొన్నారు. అనంతరం కారేపల్లి మండలం గాదపాడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచెపల్లి కృష్ణారెడ్డి బుధవారం నాడు మరణించిన విషయం తెలుసుకుని ఆ గ్రామానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు అలానే రఘునాథపాలెం మండలం, చింతగుర్తి గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్, దిశా కమిటి మాజీ సభ్యులు మెంటెం రామారావు మాతృమూర్తి శకుంతుల దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం అక్కడ నుండి ఖమ్మం చేరుకొని వీడియోస్ కాలనీ నందు ఇటీవల మరణించిన మోతుకూరి పుల్లయ్య నివాసానికి వెళ్లి వారి కుమారుడు గోపాలరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీ నామ వెంట రఘునాథపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, నాయకులు తాతా వెంకటేశ్వర్లు, కొంటెముక్కల వెంకటేశ్వర్లు, పిన్ని కోటేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, ముత్యాల సత్యనారాయణ, వున్నం వీరేందర్, రమేష్, రావూరి శ్రీను, బత్తుల శ్రీను, డి రవీందర్, మోతుకూరి పాపారావు, సిరిపురపు సంపత్, కనకమేడల గోపాల కృష్ణమూర్తి, వెంగళం శ్రీను, వాకదాని కోటేశ్వరరావు, అన్వేష్, కనగళ్ళ శ్రీకాంత్, రామకృష్ణ, నునావత్ రవి, లక్ పతి, రేగళ్ల కృష్ణప్రసాద్ లతో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం సురక్షిత సమాజమే మన గమ్యం ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక జనవరి 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో






తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 కార్యక్రమాల నేపథ్యంలో ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా ఈరోజు అశ్వారావుపేట ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీజీపీ సతీష్ కుమార్ గారు సీఐ నాగరాజు గారు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిర్మల గారు దమ్మపేట మరియు అశ్వారావుపేట ఎస్సైలు సాయి కిషోర్ రెడ్డి గారు యయాతి రాజు గారు అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ విజయ్ గారు తమ తమ పరిధిలోని అంశాలపై మాట్లాడారు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు అనంతరం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యతని పేర్కొన్నారు ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అనుకోని సంఘటనల వల్ల యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే అవకాశముందని స్పష్టం చేశారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడపడం అధిక వేగంతో ప్రయాణించడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొంటూ చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారవచ్చని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యువత రోడ్డు నిబంధనలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం కుటుంబాలకు తీరని దుఃఖాన్ని మిగులుస్తుందని ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తరఫున గ్రామీణ ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలన్నారు.

# మెదడుకు పదునుపెట్టిన సాంకేతికోత్సవం

**-గీతంలో ఎపోచ్ 4.0 పేరిట మూడు రోజుల సాంకేతిక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు**

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 22 తెలంగాణ పత్రిక





హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఎపోచ్ 4.0 పేరిట ఈనెల 20 నుంచి 22 వరకు నిర్వహించిన సాంకేతికోత్సవాలు విద్యార్థుల మెదడుకు పదును పెట్టాయి. గీతం స్టూడెంట్స్ క్లబ్ సహకారంతో గిట్ హబ్ కమ్యూనిటీ నిర్వహించిన ఈ పోటీలు- ఆచరణాత్మక అభ్యాసం, పరస్పర సహకారం, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై పట్టును పెంపొందించే లక్ష్యంతో సాగాయి. టెక్ ట్రివియాతో ఆరంభమైన ఈ కార్యక్రమం, సాఫ్ట్ వేర్ అభివృద్ధి, హార్డ్ వేర్, సైబర్ భద్రత, టెక్ చరిత్ర, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో పాల్గొన్న వారి జ్ఞానాన్ని పరీక్షించేలా పోటీలు సాగాయి. దీని తరువాత డాకర్ 101 అనే ఆచరణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇది విద్యార్థులను కంటైనరైజేషన్ కు పరిచయం చేసింది. ఇందులో కోర్ డాకర్ భావనలు, ఇన్ స్టాలేషన్, ముఖ్యమైన ఆదేశాలు, ఇమేజ్ బిల్డింగ్, కంటైనర్ నిర్వహణ వంటివి ఉన్నాయి. రెండవ రోజు, ఓపెన్-సోర్స్ డెవలప్ మెంట్ పై జరిగిన కార్యక్రమం ద్వారా సహకార అభివృద్ధి పద్ధతులపై దృష్టి సారించారు. ఇక్కడ విద్యార్థులకు గిట్ హబ్ వంటి ప్లాట్ ఫామ్ లపై ఓపెన్-సోర్స్, సహకార వర్క్ ఫ్లోలను పరిచయం చేశారు. కాల పరిమితితో వినూత్న సాధనాలను రూపొందించడానికి, నిర్మించడానికి బృందాలను ప్రోత్సహించే ఉత్పాదకత సాధన కోడింగ్ ఛాలెంజ్ తో రెండో రోజు ముగిసింది. ఇక చివరి రోజున, ఆధునిక వెబ్ అప్లికేషన్ల కోసం పూర్తి ప్రాంప్ట్-టు-ప్రొడక్షన్ వర్క్ ఫ్లోను ప్రదర్శించే కార్యశాల ప్రాంప్ట్-టు-పేజ్, ఆ తరువాత ట్రెజర్ హంట్, సమస్య-పరిష్కారాన్ని నిర్వహించారు. చివరగా, లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ (ఎల్ఎల్ఎం)పై ఒక విజ్ఞానదాయక కార్యక్రమంతో ఎపోచ్ ముగిసింది. ఇందులో వాటి పరిమాణం, వినియోగం, ఓపెన్-సోర్స్ ఏఐ పర్యావరణ వ్యవస్థలోని పోకడలపై దృష్టి సారించారు. ఉత్సాహభరితమైన వాతావరణానికి తోడు, ఈ కార్యక్రమం ఆసాంతం టెక్ ఆధారిత ఆటలు, సవాళ్లతో కూడిన ముఖాముఖి నేర్చుకునేలా స్టాళ్లను గిట్ హబ్ సభ్యులు ఏర్పాటు చేశారు. ఇది ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని ఆకర్షించడంతో, ఈ మూడు రోజులలో దాదాపు 200 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తంమీద, ఎపోచ్ 4.0 విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యాలు, విశ్వాసాన్ని పెంపొందించడానికి, అభ్యాసం, పోటీ, సహకారం ద్వారా వాస్తవ-ప్రపంచ సాఫ్ట్ వేర్ అభివృద్ధిపై ఆచరణాత్మక అవగాహనను ఏర్పరచుకోవడానికి ఒక చక్కని వేదికను అందించింది.

# ఎగిరిన డ్రోన్, పెరిగిన ఆత్మవిశ్వాసం

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 22 తెలంగాణ పత్రిక



డ్రోన్ బూట్ క్యాంపు నాలుగో రోజు, గీతం విద్యార్థులు డ్రోన్ అసెంబ్లీపై స్వీయ అవగాహనను ఏర్పరచుకోవడంతో పాటు, వాటిని ఎగరవేయడంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. నిపుణుల మార్గదర్శనంలో, ఏడు క్వాడ్ ఎక్స్ కాప్టర్లను విజయవంతంగా పరీక్షించారు. డ్రోన్ నిర్మాణం, పనితీరు పరీక్షలో విలువైన ఆచరణాత్మక అనుభవాన్ని పొందారు. జీపీఎస్ ఆధారిత హెక్సాకాప్టర్ ను ఎగరవేయడానికి విద్యార్థులకు అవకాశం ఇచ్చారు. ఇది పరిశ్రమ స్థాయి డ్రోన్లలో ఉపయోగించే అధునాతన నావిగేషన్, విమాన స్థిరీకరణ, నియంత్రణ వ్యవస్థలను తెలుసుకునే వీలు కల్పించింది. దీనికి అదనంగా, ప్రాథమిక విమాన నియంత్రణలు, యుక్తి పద్ధతులను అర్థం చేసుకుంటూ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా బుల్లి (నానో) డ్రోన్ ఫ్లయింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. రోజంతా, విద్యార్థులు డ్రోన్ అసెంబ్లీ, క్రమాంకనం, విమాన కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు. అభివృద్ధి చెందుతున్న వైమానిక సాంకేతికతల పట్ల ఆసక్తి, సాంకేతిక ఉత్సుకత, ఉత్సాహాన్ని ప్రదర్శించారు. మొత్తంమీద, డ్రోన్ బూట్ క్యాంపు పరిశ్రమ ఆధారిత శిక్షణను అందించడమే గాక, డ్రోన్ సాంకేతికతలో సైద్ధాంతిక జ్ఞానాన్ని, వాస్తవ-ప్రపంచ వినియోగం మధ్య ఉన్న అంతరాన్ని సమర్థవంతంగా తగ్గించింది.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే దొంతి సమక్షంలో భారీ చేరికలు

**-వరుస చేరికలతో రాబోయే నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**



నర్సంపేట జనవరి 22 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపాలిటీ 22వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు అర్షులై పులిగిల్ల భాస్కర్ ఆధ్వర్యంలో సుమారుగా 25 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విస్తృత మద్దతు లభిస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే కాంగ్రెస్

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



నర్సంపేట జనవరి 22 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి పనుల వివరాలు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 13వ వార్డు రాములు నాయక్ తండ లో 40 లక్షల తో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన 16వ వార్డు పర్శ నాయక్ తండ లో 70 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు శంకుస్థాపన,నాగుర్ల పల్లె 20 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు శంకుస్థాపన 10 లక్షలతో యాదవ్ సంఘం భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన, డివిజన్ లారీ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ కు10 లక్షలతో నిర్మాణానికి శంకుస్థాపన రైస్ మిల్లు డ్రైవర్స్ కు కమ్యూనిటీ హాల్ 10 లక్షలతో నిర్మాణానికి శంకుస్థాపన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## లక్డారం గ్రామంలో క్వారీ ప్రజాభిప్రాయ సేకరణ



పటాన్చెరు నియోజకవర్గం జనవరి 22 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా, ఇస్నాపురం మున్సిపాలిటీ పరిధిలోని లక్డారం గ్రామంలో రఫ్ స్టోన్, రోడ్డు మెటల్ క్వారీ ఏర్పాటుకు సంబంధించి నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ ప్రజాభిప్రాయ సేకరణను జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఈఈ విజయలక్ష్మి సమక్షంలో నిర్వహించగా, గ్రామస్తుల నుంచి ఆశించిన స్థాయిలో హాజరు నమోదు కాలేదు. సమావేశానికి హాజరైన కొద్దిమంది గ్రామస్తులు మాత్రం క్వారీ, క్రషర్ ఏర్పాటు వద్దని స్పష్టంగా తమ వ్యతిరేకత వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా రామచంద్రాపురం ఏసీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే గ్రామస్తుల కంటే ఎక్కువగా ఎన్జీఓ ప్రతినిధులతోనే సమావేశం కిటకిటలాడినట్లు సమాచారం. గ్రామప్రజల అభిప్రాయాన్ని పక్కనపెట్టి ఎన్జీఓల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇచ్చారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామస్తుల వ్యతిరేకతను అధికారులు లెక్కచేయలేదన్న ఆరోపణల నడుమ, సాయంత్రం లోపు వాట్సాప్ నంబర్కు అభిప్రాయాలు పంపవచ్చని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు.

# రైతులకు వ్యవసాయ పనిముట్ల యంత్రాలను అందజేసిన



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)22/01/26



అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ విజయుడు గారు ఉండవల్లి మండల కేంద్రంలో రైతు వేదిక వేడుక జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గం ఉండవల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద నేడు అలంపూర్ శాసనసభ్యులు శ్రీ విజయుడు రైతులకు వ్యవసాయ పనిముట్ల యంత్రాలను అందజేశారు. ఈ యంత్రాలతో రైతులు తక్కువ సమయం, తక్కువ ఖర్చుతో సులభంగా ఎక్కువ లాభాలు పొందగలరని ఆయన తెలిపారు.అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే శ్రీ విజయుడు , "అలంపూర్ నియోజకవర్గంలో వ్యవసాయాన్ని సాగు చేసే రైతుల కష్టాలను తొలగించేందుకు నిరంతరం పనిచేస్తున్నాము. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఇచ్చే యాంత్రీకృత పనిముట్లను ఉపయోగించడం వల్ల రైతులు తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాలు సాధించవచ్చు. నేను ఆలంపూర్ నియోజకవర్గ ప్రజల, ముఖ్యంగా రైతులకు నిరంతరం అండగా ఉంటాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు, అగ్రికల్చర్ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు,

## గ్రామ పంచాయితి అనుమతులకు విరుద్ధంగా పని చేస్తున్న గ్రామ పంచాయితి అధికారి జయలక్ష్మి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)22/01/26



గ్రామంలో గొడవలు,ఘర్షణలు, మతకలహాలు సృష్టించేందుకు గ్రామ అధికారి జయలక్ష్మి గ్రామంలో గ్రామసభలు జరగకుండానే, గ్రామసభలో ఆమోదం, తీర్మానం లేకుండా అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇది గ్రామంలో గొడవలకు,ఘర్షణలకు,మతకలహాలకు దారి తీసే పరిస్థితులు ఉన్నాయి.పాలకులకు,ప్రతిపక్షాలకు, మండల స్థాయి లీడర్లకు సపోర్ట్ చేస్తూ.. ప్రభుత్వ అనుమతులను,గ్రామ అనుమతులను ధిక్కరిస్తూ.. చట్టానికి విరుద్ధంగా పని చేస్తున్న అధికారిని పై, మండల స్థాయి అధికారుల పై జిల్లా ఉన్నత అధికారులు వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. ఇది ఎక్కడో కాదు పచ్చర్ల గ్రామం రాజోలి మండలం జోగులాంబ గద్వాల జిల్లా లో జరుగుతున్న బాగోతం. జిల్లా అధికారులకు తెలియజేస్తాం

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి..... తహసిల్దార్ శ్రీనివాస్.

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 22:(తెలంగాణ పత్రిక):-




విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని స్థానిక మిర్యాలగూడ ఎమ్మార్వో శ్రీనివాసులు అన్నారు. బుధవారం మిర్యాలగూడ శాస్త్ర హై స్కూల్ లో జరిగిన స్పోర్ట్స్ హబ్ కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంచి ఉన్నత పదవులను పొంది దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. కార్యక్రమంలో శాస్త్ర హై స్కూల్ చైర్మన్ మైనం చంద్రశేఖర్, కరస్పాండెంట్ పాశం శ్రీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సింధు రెడ్డి, టీచర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ు

## నిరంతరం సాధన చేస్తే సాధ్యం కానిది లేదు

ఆర్డీవో శ్రీదేవి

చండూరు తెలంగాణ పత్రిక జనవరి 22



విద్యార్థి నిరంతరము సాధన చేస్తూ చదివితే సాధించలేనిది ఏదీ ఉండదని చండూరు ఆర్డీవో శ్రీదేవి అన్నారు. గురువారం చండూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేస్తూ కష్టపడి చదవాలని పేర్కొన్నారు. ఆర్డీవో శ్రీదేవి, యాదగిరిరావు చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ పంపిణీ జరిగింది. న్యాయవాది బొమ్మరబోయిన వెంకన్న (పాటల వెంకన్న) ప్రేరణాత్మక గీతాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.మండల సిపిఐ ప్రధాన కార్యదర్శి నలపరాజు సతీష్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ శేఖర్, చండూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులుఏ. కోటేశ్వర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విజయ లక్ష్మి, గంట వెంకన్న, సైదులు,సుధీర్ బాబు, కె, వెంకట్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పటాన్చెరులోనే GHMC సర్కిల్ కార్యాలయం కొనసాగించాలి

-కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరవధిక నిరాహార దీక్ష

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 22 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్‌కు చెందిన GHMC సర్కిల్ కార్యాలయాన్ని పటాన్చెరు నుండి తెల్లాపూర్‌కు తరలించడాన్ని నిరసిస్తూ, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఒకరోజు నిరవధిక నిరాహార దీక్ష నిర్వహించారు. పటాన్చెరులోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల ఫ్రీడమ్ పార్క్ వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, పటాన్చెరు ఒక ప్రధాన ఇండస్ట్రియల్ ఏరియాగా ఉండటంతో పాటు దేశ నలుమూలల నుంచి ఉపాధి కోసం వచ్చిన పేద ప్రజలు అధిక సంఖ్యలో నివసిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన డిలిమిటేషన్ వల్ల ముత్తంగి ప్రాంతం కూడా పటాన్చెరు డివిజన్‌లో కలవడంతో జనాభా మరింత



పెరిగిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పటాన్చెరులో ఇప్పటికే నిర్మితమైన GHMC సర్కిల్ కార్యాలయం ఉండటం వల్ల ప్రజలకు సేవలు సులభంగా అందేవని, కానీ ఇటీవల అధికారులు పూర్తిగా తెల్లాపూర్ కార్యాలయం నుంచే విధులు నిర్వహించడం వల్ల పటాన్చెరు, జేపీ కాలనీ, ముత్తంగి ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై GHMC కమిషనర్ ఆర్.వి. కర్ణన్ గారిని



కలిసి పటాన్చెరు సర్కిల్ కార్యాలయం నుంచే అధికారులు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు పటాన్చెరు ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విటల్ రెడ్డి, పృథ్వీ రాజ్, డివిజన్ అధ్యక్షులు నాగరాజు యాదవ్, బండ్లగూడ అధ్యక్షులు భరత్ కుమార్‌తో పాటు ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# మాధన్నపేట అభివృద్ధి భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం

-బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట జనవరి 22 తెలంగాణ పత్రిక

నర్సంపేట మున్సిపాలిటీలోని 1వ వార్డు మాధన్నపేటలో కేంద్ర ప్రభుత్వ పతకాలకు ఆకర్షితులై పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ అధ్యక్షతన దొంతరబోయిన రమేష్ ఆధ్వర్యంలో మాధన్నపేట నుండి 25 కుటుంబాలు భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీ లోకి చేరడం జరిగింది.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతు ప్రజలందరూ కూడా గత 12 సంవత్సరాలుగా ప్రియతమ దేశ ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సుపరిపాలనకు ఆకర్షితులై కాషాయ పార్టీ కండువా కప్పుకొని భారతీయ జనతా పార్టీ లోకి చేరడం జరిగింది. మాధన్నపేటలో పల్లె ప్రకృతి వనం, శ్మశాన వాటికలో, డంపింగ్ యార్డ్, సి.సి రోడ్లు, విధి దీపాలు, రైతు వేదిక, ఉజ్వల పథకం కింద ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ అనేక



రకాల పథకాలు అమలు చేసి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని చూసి ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని తెలియచేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అత్యధికంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించి నర్సంపేట గడ్డ మీద కాషాయ జెండా ఎగురవేయలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్రా రెడ్డి, రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, బిజెపి సీనియర్ నాయకులు కుంభం కోమల్ రెడ్డి, జూలూరి మనీష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిళ్ల రామచందర్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ గౌడ్, సోషల్



మీడియా ఇంచార్జ్ కోమండ్ల సప్తగిరి, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పల్లంకొండ శ్రీను, నూనె రంజిత్, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, గంధం రాజు, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, కాసుల నాగేంద్ర బాబు, ఠాకూర్ విజయ్ సింగ్, వరంగటి రాజు కుమార్, కార్యదర్శులు చేను నరేష్, అశోక్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, అల్లం నిఖిల్ పటేల్, పుప్పాల కళ్యాణ్ జిల్లా నాయకులు పట్టణ నాయకులు యువమోర్చా నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ళ రాంబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం

-కన్నీటి కడలిలో ఉన్న కుటుంబానికి భరోసా ఇచ్చిన సర్పంచ్ అక్షయ్ వర్మ
-వేలుబెల్లిలో మానవత్వం పరిమళించిన వేళ
-సర్పంచ్ స్ఫూర్తితో గ్రామస్తులు కూడా ఆ కుటుంబానికి అండగా నిలిచారు
-విధి ఆడిన వింత నాటకంలో ఒక నిండు ప్రాణం గాలిలో కలిసిపోయింది
-ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబం గుండెలు పగిలేలా రోదిస్తోంది
-పూట గడవడమే కష్టంగా ఉన్న ఆ పేద కుటుంబానికి, మరణం తీరని శోకాన్ని మిగిల్చింది

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, వేలుబెల్లి గ్రామానికి చెందిన మోకాళ్ళ రాంబాబు అకాల మృతి. ఆ కుటుంబాన్ని అగాధంలోకి నెట్టి వేసింది. చేతిలో చిల్లిగవ్వ లేదు. అంత్యక్రియలకు కూడా ఆదుకునే వారు లేరు. కటిక పేదరికం ఆ



కుటుంబాన్ని చుట్టుముట్టింది. సరిగ్గా అప్పుడే.. "నేనున్నాను" అంటూ ముందుకొచ్చారు. గ్రామ సర్పంచ్ వజ్జ అక్షయ్ వర్మ. "నాయకుడు అంటే ఓట్ల కోసం వచ్చేవాడు కాదు. కష్టాల్లో ఉన్నప్పుడు కన్నీళ్లు తుడిచేవాడని నిరూపించారు సర్పంచ్ అక్షయ్ వర్మ. తక్షణమే ఆ ఇంటికి చేరుకున్నారు. పుట్టెడు దుఖంలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పారు. మాటలతో సరిపెట్టకుండా, చేతల్లో మానవత్వం చూపించారు. తన వంతుగా గ్రామస్తుల సహకారంతో సహాయంగా 30,300 రూపాయల ఆర్థిక సాయంతో పాటు, 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. సర్పంచ్ స్ఫూర్తితో గ్రామస్తులు కూడా ఆ కుటుంబానికి అండగా నిలిచారు. నాయకత్వం అంటే పదవి కాదు. బాధ్యతని సర్పంచ్ అక్షయ్ వర్మ చాటి చెప్పారు. కష్టకాలంలో ఆ కుటుంబానికి ఆయన చేసిన సహాయం, వేలుబెల్లి గ్రామస్తుల ఐక్యత.. నేటి సమాజానికి ఒక ఆదర్శం ఉండే విధంగా చూసుకుంటానని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వజ్జ వెంకట లక్ష్మి సురేందర్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అల్లాడి రాజు, వార్డ్ నెంబర్లు వజ్జ రమేష్, భూక్య నరేష్, తాటి మాధవి, కార్యదర్శి దొంకాదు కుమార్, కొనకటి మల్లారెడ్డి పటేల్ మోకాళ్ళ చైతన్య, కురుమిళ్ళ రాజు, యూత్ అధ్యక్షులు కుమ్మరి గుడి సునీల్, చాట్ల బుచ్చయ్య, మోకాళ్ళ వెంకటేశ్వర్లు, మోకాళ్ళ శ్రీను, సుంచ వెంకన్న, తోలం రమేష్, మోకాళ్ళ రామారావు, తాజ్నోతు బాలు, కుమ్మరి గుడి శివరామకృష్ణ, చుంచ బాలరాజు, బచ్చల వీరన్న, కల్తీ రమణయ్య పాల్గొన్నారు.

# క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాలను సాధించగలుగుతాం

జోగులాంబ గద్వాల ప్రతినిధి (తెలంగాణ పత్రిక)22/01/26

ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ అలవర్చుకొని, ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పిలుపునిచ్చారు. పిఎం శ్రీ స్కూల్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం మల్దకల్ జడ్పిహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థినిలు కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గర్ల్స్ చైల్డ్ ఇంట్రక్షన్ విత్ రోల్ మోడల్ గా జిల్లా కలెక్టర్ తో సమావేశమై ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థినిలు కలెక్టర్ కావడానికి రోల్ మోడల్, ప్రిపరేషన్, తదితర అంశాలపై మాట్లాడారు. కలెక్టర్ సంతోష్ స్పందిస్తూ తాను ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ లో ఉన్నప్పుడే మైసూర్లో వివిధ సందర్భాల్లో జరిగిన కార్యక్రమాల్లో అప్పటి కలెక్టర్ పాల్గొనగా ఆయనకు అందరూ ఇస్తున్న గౌరవం, విలువ చూడడం జరిగిందని దాంతో సివిల్స్ సాధించే దిశగా సాధన మొదలుపెట్టానన్నారు. ఇతర ఉద్యోగాలతో పోలిస్తే



కలెక్టర్ కావడం వలన ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు ఎక్కువ అవకాశం ఉందని పేర్కొన్నారు. డాక్టర్లు, ఇంజనీర్లు, తదితర ఉద్యోగాలు చేసేవారు తమ పరిధిలో ఉద్యోగానికి న్యాయం చేస్తారని, జిల్లా కలెక్టర్ అన్ని శాఖల్లో సంబంధిత అధికారులు మెరుగైన పనితీరు కనబరిచేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. తాను రెండుసార్లు సివిల్స్ సాధించడంలో విఫలమైనప్పటికీ తన తల్లిదండ్రులు, సోదరుడి ప్రోత్సాహంతో మూడో ప్రయత్నంలో ఐఏఎస్ సాధించడం జరిగిందన్నారు. విద్యార్థులు ఏ ఉద్యోగం సాధించాలన్న ఇప్పటినుంచే పత్రికలు చదువుతూ కరెంట్ అఫైర్స్ పై పట్టు సాధించాలని, అలాగే సంబంధిత ఉద్యోగానికి అవసరమైన సబ్జెక్టులపై పూర్తి అవగాహన అవసరమన్నారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు టైం టేబుల్ ప్రకారం ఏకాగ్రతతో ఆయా సబ్జెక్టులు సాధన చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ముఖ్యమని, కొంత సమయాన్ని వారితో గడిపేందుకు కేటాయించాలన్నారు. తాను తరచూ పాఠశాలలు సందర్శించినప్పుడు విద్యార్థులు పాఠాలను అర్థం చేసుకొని చదవాలని సూచిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి సమాజంలో మంచి మార్పు రావడానికి తమ వంతుగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల యాజమాన్యం, విద్యార్థినిలు కలెక్టర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల జిహెచ్ఎం సురేష్, ఉపాధ్యాయులు జాకీర్ హుస్సేన్, నాగేశ్వరరావు, లోకేశ్వరి, సుజాత, పద్మ, మాధవి లత, తదితరులు పాల్గొన్నారు.

# బాసర సరస్వతి పాదయాత్ర భక్తులకు వాటర్ బాటిల్లు విరాళం

-బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 22.

బీర్కూర్ మండల కేంద్రం నుండి నిర్మల్ జిల్లాలో ఉన్న బాసర జ్ఞాన సరస్వతి పుట్టినరోజు సందర్భంగా దేవాలయం దర్శనానికి పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు వసంత పంచమి పండుగ పురస్కరించుకొని దైవదర్శనానికి పాదయాత్రగా వెళ్తున్న సుధాకర్ గురుస్వామి బృందానికి బీర్కూరు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో పోతంగల్ మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి కుమార్తె పుట్టినరోజు సందర్భంగా భక్తులకు 300 వాటర్ బాటిలను పండ్లను పంపిణీ చేయడం జరిగిందని బీర్కూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాలే



రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ.... సుధాకర్ రెడ్డి కుమార్తెకు లైన్స్ క్లబ్ కమిటీ తరపున సుధాకర్ గురుస్వామి బృందం తరపున జన్మదిన వేడుకలను తెలుపుతూ ఆమె ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఎల్లవేళలా ఉండాలని భగవంతుని వేడుకుంటామని అన్నారు సేవనే మనది ప్రతిఫలం ఆ భగవంతుడిని అని సీతాలే రమేష్ గుర్తు చేశారు. ఈ పాదయాత్ర భక్తులకు దాతలుగా సహాయం అందజేసినవారు బస్వంత్ పటేల్ సుధాకర్ రెడ్డి డాక్టర్ సితాలే రమేష్ రామా గౌడ్ కలిసి వాటర్ బాటిల్ లను పండ్లను విరాళం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ యాదవ్ లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షులు సితాలే రమేష్ సభ్యులు బస్వంత్ పటేల్ సుధాకర్ రెడ్డి డాక్టర్ బాలక్రిష్ణ శ్యామ్ బాలకృష్ణ శేఖర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సోమేశ్వర కళ్యాణమండపంగా నామకరణం చేయాలి

-జనగామ జిల్లా బిజెపి నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్

దేవరుప్పుల, జనవరి 22 తెలంగాణ పత్రిక):

పాలకుర్తిలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) తో కలిసి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి శుక్రవారం ప్రారంభం చేయనున్న ఫంక్షన్ హాలుకు శ్రీ సోమేశ్వర కళ్యాణ మండపముగా నామకరణం చేయాలని జనగామ జిల్లా బిజెపి నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్ కోరారు. గురువారం ఆయన దేవ రుప్పులలో విలేకరులతో మాట్లాడుతూ పాలకుర్తి సోమేశ్వరాలయం అనేది వేల సంవత్సరాల చరిత్ర కలిగిన, కాకతీయుల కాలంలో అభివృద్ధి చెందిన ఒక పురాతనమైన పుణ్యక్షేత్రం అని తెలిపారు. శివకేశవులు నెలువై ఉన్న దేవాలయాలలో పాలకుర్తి దేవాలయం ఒకటి అని ఆయన అన్నారు. శివుడు సోమేశ్వరుడిగా, నారాయణుడు శ్రీ లక్ష్మీ నరసింహస్వామిగా వెలసిన దేవాలయం పాలకుర్తి సోమేశ్వర దేవాలయం అని, అలాంటి దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి గత ప్రభుత్వం సుమారుగా రూ. 9 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించిందన్నారు. అభివృద్ధిలో భాగంగా





పాలకుర్తి దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం కట్టాలని నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా కళ్యాణ మండపం పనులు ప్రారంభించిందని, అధికార మార్పులో భాగంగా కొలవుదీరిన నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను ఆలస్యంగా పూర్తి చేసిందన్నారు. కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి అధికారులు గురువారం ముహూర్తం నిర్ణయించారన్నారు. ఒతవరకు బాగానే ఉందికానీ, కళ్యాణ మండపం నిర్వహణ భాద్యతలు మహిళా సంఘాలకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు.



అయితే ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన పాలకుర్తి సోమేశ్వర దేవాలయం ప్రాంగణంలో ఉన్న ఈ కళ్యాణ మండపానికి సోమేశ్వర కళ్యాణ మండపంగా నామకరణం కాకుండా,ఇందిరా మహిళా శక్తి "ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్" నామకరణం చేస్తున్నారన్నారు. అయితే స్థానిక ప్రాముఖ్యతను విస్మరించి సోమేశ్వరిడి పేరును కనుమరుగు చేసి ఎస్ ఎల్ ఎన్ అనే పొడి అక్షరాలతో ఇందిరా పేరును హైలైట్ చేస్తున్నారని విమర్శించారు. ఇందిరా మహిళా శక్తి ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ అని నామకరణం చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు. కావున ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకుని శ్రీ సోమేశ్వర కళ్యాణ మండపంగా నామకరణం చేసి స్థానిక ప్రజల మనోభావాలను గౌరవించాలని సూచించారు.

# మహిళా హక్కుల కోసం ఐక్య పోరాటాలు







-ఐద్వా జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి
-స్త్రీ అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి
-లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్
-మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలి
-రోటరీ క్లబ్ అధ్యక్షురాలు వి వరలక్ష్మి
-మహిళ బాగుంటేనే సమాజం బాగుంటుంది
-గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత
-మహాసభల విజయవంతనికై ఐద్వా ఆధ్వర్యంలో 2 కె రన్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 22

మహిళా హక్కుల కోసం ఐక్య పోరాటాలను అఖిలభారత మహాసభలలో రూపొందించబోతున్నామని కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి అన్నారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం అఖిలభారత 14వ మహాసభ విజయవంతని కాంక్షిస్తూ గురువారం ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో టూ కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో మందలపు జ్యోతి మాట్లాడారు. ఈనెల 25 నుండి 28 తారీకు వరకు హైదరాబాదు నగరంలో జరిగే అఖిలభారత మహాసభలలో భవిష్యత్తు ఉద్యమాలపై పలు తీర్మానాలు చేబోతున్నామని అన్నారు. ఉద్యమాల పురిటి గడ్డ తెలంగాణలో మల్లు స్వరాజ్యం చిట్యాల ఐలమ్మ వంటి ఎందరో మహిళ యోధులు నిర్వహించిన పోరాటాలు స్ఫూర్తితో మహిళా సంఘం మహాసభలను విజయవంతం చేస్తామని అన్నారు. దేశంలో బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి మహిళలపై దాడులు రోజురోజుకి పెరిగిపోతున్నాయని మహిళల వస్త్రధారణ పై సామాజిక మాధ్యమాల ద్వారా విష ప్రచారాన్ని నిర్వహిస్తూ మహిళలను అఘోరపరుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీ అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి లైన్స్ క్లబ్ అధ్యక్షులు కమల రాజశేఖర్ మహిళాభివృద్ధి తోనే సమాజ అభివృద్ధి జరుగుతుందని లైన్స్ క్లబ్ అధ్యక్షురాలు పిన్నింటి కమల రాజశేఖర్ అన్నారు. ఐద్వా అనేక సందర్భాలలో మహిళలకు అండగా నిలబడి అనేక పోరాటాలను నిర్వహిస్తున్నారని అన్నారు. హైదరాబాదులో జరిగే మహాసభలు విజయవంతం కావాలని ఆ మహాసభలలో మహిళ సమస్యలపై విస్తృతమైన చర్చలు జరగాలని ఆమె ఆకాంక్షించారు. మహిళల అభివృద్ధి కోసం జరిగే ప్రతి కార్యక్రమంలో పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కమల రాజశేఖర్ హామీ ఇచ్చారు. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి రోటరీ క్లబ్ అధ్యక్షురాలు వి వరలక్ష్మి మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాటాలు చేయాలని రోటరీ క్లబ్ అధ్యక్షురాలు వరలక్ష్మి కోరారు. నేటి సమాజంలో మహిళను ఒక ప్రచార వస్తువుగా చూస్తున్నారని ఇది సరైన కాదని మహిళల మనోభావాలను కించపరిచే విధంగా సామాజిక మాధ్యమాలలో మాట్లాడటం సరైనది కాదని అన్నారు. భారత రాజ్యాంగం మహిళలకు ఇచ్చిన స్వేచ్ఛ హక్కులను సైతం కొందరు కాలరాస్తున్నారు అని వరలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడే ప్రతి ఒక్కరికి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలు బాగుంటేనే సమాజం బాగుంటుంది గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు చిట్టి లలిత గృహిణి బాగుంటేనే ఆ ఇల్లు ఆ కుటుంబం బాగుంటుందని మహిళ అభివృద్ధి చెందుతూనే దేశం అభివృద్ధి చెందుతుందని గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టి లలిత స్పష్టం చేశారు. మహిళా సమస్యలపై ఐద్వా నిర్వహిస్తున్న పోరాటాలు అభినందనీయమని మహిళా సమస్యలపై రానున్న రోజుల్లో పోరాటాలు రూపొందించేందుకు తెలంగాణ రాష్ట్రంలో అఖిల భారత మహాసభ నిర్వహించడం ఈ రాష్ట్రానికే గర్వకారణం అని లలిత అన్నారు. ఐద్వా మహాసభల విజయవంతానికి ప్రతి మహిళ తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ మహాసభల విజయవంతం కాక్షిస్తూ ఐద్వా జెండాని జిల్లా కార్యదర్శి మందలపు జ్యోతి ఆవిష్కరించగా 20 వార్డు సభ్యురాలు ఇరుప అనసూయ జిల్లా ఉపాధ్యక్షురాలు నాదెండ్ల లీలావతి జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి ఎర్రంశెట్టి పూర్ణిమ పట్టణ నాయకులు ఉస్తేల జ్యోతి సుబ్బలక్ష్మి నాగలక్ష్మి గజ్జల కృపావతి కొమరం రుక్మిణి కనక శ్రీ గోవర్ధన ఝాన్సీ సీత స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# నేడు నేతాజీ జయంతి

-లెక్చరర్ శేషారావు వైద్య

కామారెడ్డి జనవరి 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో జనవరి 23 కు ప్రత్యే కత ఉంది. 1897 జనవరి 23 న ఒరిస్సాలోని కటక్ లో జన్మించారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చూపిం చిన ధైర్యం,ధూ రదృష్టి భార త యువతకు నేటికి స్ఫూర్తి దాయకం,స్వాతంత్ర్యం విజ్ఞ ప్తుల తో రాదు అనిసాయుధ పోరాటంతోనేసాధ్యమనివిశ్వ శించిన నేతాజీ ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి బ్రిటిష్ వారి కి గట్టి సవాల్ విసిరినారు.జై హింద్అనేనినాదంద్వారా,నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వా తంత్ర్యాన్ని ఇస్తాను అనేమాట లకు యువతలో స్ఫూర్తి నిపిం ది,దేశ స్వాతం త్ర్య పోరా టా నికి కొత్త దిశను చూపాయి. రెండవ ప్రపంచ యుద్ధ కాలం లో జపాన్ మొ దలగు దేశాల పర్యటన చేసి నిధులు సమ కూర్చు కోవడం తో పాటు భా రత్ కు మద్దతు కూడ కొట్టు టలో సఫలికృతులు అయ్యా రు. బోస్ మరణం నేటికి మిస్ట రీగానేఉంది.ఆయనసేవలు త్యాగానీరతి గుర్తిం చి జనవరి 23 ను పరాక్రమ ధివస్ గా జరుపుకోవడంజరుగుతుంది.నేటి యువత వ్యక్తిగత స్వా ర్థాన్ని పక్కన బెట్టి జాతీయ ప్రయోజనాల కోసం పనిచేయ లన్న ఆయన సందేశం నేటి యువతలో క్షిణి స్తుంది. ఆ యన ఆశయాల కొనసాగింపు అతనికి నిజమై న నివాళి.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు కంపెనీ

-సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం కొత్తగూడ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం. పేద మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరం అని కొత్తగూడ సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో, గాంధీనగర్ గ్రామానికి చెందిన మహ్మద్ యాకుబ్ కు 18500 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బోడ ఈర్య, టౌన్ ఉపాధ్యక్షుడు వెలుదండి వేణు, మండల నాయకులు వజ్జ బాలరాజు, ఈర్య నాయక్, అప్జల్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు యాదగిరి కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభమైనవి

-దామరవంచ గిరిజన గురుకుల పాఠశాల కళాశాల ల ప్రిన్సిపాల్ రమేష్ నాయక్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 5, 6 తరగతి లో గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు నోటిఫికేషన్ జారీ చేశారని, ఇట్టి ప్రవేశాలకు అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని, దామరవంచ గిరిజన గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ రమేష్ నాయక్ తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి లో ఏకలవ్య గిరిజన గురుకుల పాఠశాలలో 6 తరగతిలో ప్రవేశాలకు, గిరిజన సంక్షేమ గురుకుల సొసైటీ కార్యాలయం నుండి నోటిఫికేషన్ వెలబడిందని, తమకు అందుబాటులో ఉన్న మీసేవ కేంద్రాల వద్దకు వెళ్లి దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. హెచ్ టి టి పి ఎస్:// డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ. టీజీ సి ఈ టి. సి జి జి. జి ఓ వి. ఐ ఎన్ లో సంప్రదించాలని కోరారు. మహబూబాబాద్ జిల్లాలో ఉన్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## భూపాలపల్లిలో 200 కోట్లతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క!



తెలంగాణ పత్రిక జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జనవరి 22.

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో గురువారం గ్రామీణ పంచాయతీరాజ్ మహిళా శిశు సంక్షేమ శాఖ ధనసరి అనసూయ సీతక్క 200 కోట్ల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు సత్యనారాయణ రావు, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,జిల్లా గ్రంథాలయ సంస్థ కోట రాజబాబు చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడి లైట్లు అందజేత



ముధోల్:జనవరి22(తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్ట ప్రభుత్వ పాఠశాలకు గ్రామానికి చెందిన దాత లోలం మురళి ఎల్ఈడి లైట్లు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన కొరకు సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్, ఉప సర్పంచ్ సురుగుల సావిత్ర కోటయ్య చేతుల మీద మండల విద్యాధికారి రమణా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్ కు అందజేశారు. దీంతోపాటు పాఠశాలలో విద్యార్థుల కు కాలకృత్యాల దృశ్య పంచాయతీ రాజ్ జేఈ గౌరీష్ స్థలాన్ని పరిశీలిం చారు. పాఠశాలకు ఎల్ఈడి లైట్లు దాత లోలం మురళి ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగా రెడ్డి, మిన్ను ఉపా ధ్యాయులు, గ్రామస్తులు ఉన్నారు.

## "పాఠశాల అభివృద్ధికి నిరంతర కృషి"

సదాశివనగర్, జనవరి22(తెలంగాణ పత్రిక):



సదాశివనగర్ మండలం జనగాం గ్రామ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ శ్రీకాంత్ పాఠశాల అభివృద్ధిలో భాగంగా పాఠశాల మైదానానికి మొరం అందించారు. పాఠశాల భవనానికి పెయింటింగ్ వేయించారు. పాఠశాలకు మంజూరైన టాయిలెట్స్ కోసం స్థలం పరిశీలించారు. అంతే కాకుండా పాఠశాలను కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా తీర్చి దిద్దుతానని హామీ ఇవ్వడం జరిగింది. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న సర్పంచ్ ను కల్వరాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ పెరుమాళ్ళ జోజి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 22:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలోని చర్చి బజార్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ పెరుమాళ్ళ జోజి ని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఈరోజు వినోభా నగర్లోని వారి నివాసంలో వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా జోజి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బల్లెం అయోధ్య, చల్లా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాతలు..ప్రాణదాతలే

**-26 మంది రక్తదానం**

**-రక్తదాతలను అభినందించిన బిక్నూర్ సిఐ సంపత్ కుమార్**

కామారెడ్డి, జనవరి 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబిక్నూర్ మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంపత్ కుమార్ మాట్లాడుతూ వైద్యరంగం ఎంతగా అభివృద్ధి చెందిన రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని, సకాలంలో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అన్నారు.కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) చేస్తున్న సేవలు అభినందనీయం అని అన్నారు. ఈ



సందర్భంగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ లు మాట్లాడుతూ తలసేమియా వ్యాధి చిన్నారుల కోసం రానున్న రోజుల్లోనే మరిన్ని రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను,లంచ్ బాక్స్ లను అందజేసి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా మేనేజర్లు ప్రకాష్,దుర్గా ప్రసాద్,ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కస్వ వెంకటేష్,ఉపాధ్యక్షులు రాజూరి మనోహర్,జిల్లా ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్ లు పాల్గొన్నారు.

## లే అవుట్ల అభివృద్ధి ప్రభుత్వ నిబంధనల మేరకు జరుగేలా తగిన చర్యలు చేపట్టాలని

**-జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)22/01/26

గురువారం గద్వాల్ మున్సిపల్ పరిధిలోని వెంకంపేట శివారు లోని సర్వే నంబర్ 20 లో లేఅవుట్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లే అవుట్‌కు సంబంధించిన మ్యాపులను పరిశీలించి,రోడ్డు కనెక్టివిటీ,నీటి వనరులు,బఫర్ జోన్ తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.లే అవుట్ల అభివృద్ధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని,ల్యాండ్ డెవలప్‌మెంట్ ప్రణాళికకు అనుగుణంగా మౌలిక వసతులు సమకూర్చాలని సూచించారు. అంతర్గత రహదారులు,నీటి సరఫరా,డ్రైనేజీ వ్యవస్థలను నిబంధనలకు



అనుగుణంగా ఏర్పాటు చేయాలని సూచించారు. బఫర్ జోన్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం గద్వాల్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్ 494 లేఅవుట్‌ను పరిశీలించిన కలెక్టర్, లే అవుట్‌లో నీటి కనెక్షన్,స్ట్రామ్ వాటర్ డ్రెయినేజ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. తదనంతరం గద్వాల్



మున్సిపాలిటీ పరిధిలోని పరిమాల శివారులోని సర్వే నంబర్ 1028 లో లేఅవుట్‌ను పరిశీలించిన కలెక్టర్,నీటి వనరులు,విద్యుత్,డ్రెయినేజ్ కనెక్షన్లు సమగ్రంగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.ఓపెన్ స్పేస్‌లను పచ్చదనంతో అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జానకిరామ్, టౌన్ ప్లానింగ్ అధికారి కుర్మన్న, తహసీల్దార్ మల్లికార్జున్,ఎ.ఈ లు,తదితరులు పాల్గొన్నారు

## పెట్టుబడిదారి పాలకుల విధానాల వల్లే పెరుగుతున్న అసమానతలు

**-సమాజ మార్పును శాస్త్రీయంగా వివరించేదే మార్క్సిజం**

**-ఎంసిపిఐ(యు) రాష్ట్ర క్లాసుల ప్రారంభోత్సవంలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

నర్సంపేట/దుగ్గొండి/ జనవరి 22 తెలంగాణ పత్రిక

సమాజ పరిణామ క్రమాన్ని శాస్త్రీయంగా అంచనా వేసిన ఏకైక సిద్ధాంతం మార్క్సిజమేనని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఆర్థిక అసమానతలు పెరగడానికి పెట్టుబడి దారి పాలకుల విధానాలే కారణమని అందుకు దోపిడీకి గురయ్యే శ్రామికులంతా ఐక్యంగా ప్రజా పోరాటాలను నిర్మించడమే ప్రత్యామ్నాయమని తెలిపారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) రాష్ట్రస్థాయి సైద్ధాంతిక రాజకీయ శిక్షణ తరగతులు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ వంగల రాగసుధ అధ్యక్షతన గిర్ని బావిలోని జి.ఆర్. బి కన్వెన్షన్ హాల్ లో ప్రారంభం అయ్యాయి. అంతకుముందు పార్టీ జెండాను పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం శిక్షణా తరగతులను ప్రారంభిస్తూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ దేశంలో కుల మత ప్రాంత ఆర్థిక అంతరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయని కొద్ది మంది దగ్గర అంతులేని సంపద పోగుపడుతున్నదని శ్రామికులు ఎంత శ్రమించినా కనీస అవసరాలు తీరడం లేదని ఈ క్రమంలో దోపిడి పెరిగి ప్రజల మౌలిక సదుపాయాలు తగ్గిపోతున్నాయని ఆందోళన



వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ రాజకీయాలను చేస్తూ తాత్కాలిక ప్రలోభాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక పెట్టుబడిదారులతో కలిసి దోచుకు తింటున్నారని ఇలాంటి పరిస్థితులను మార్క్స్ ముందే అంచనా వేసి మార్క్సిజాన్ని రాసి సమాజానికి దిక్సూచిగా నిలిచాడని ఆయన చెప్పిన విధంగా పెట్టుబడిదారీ సమాజం తన గొయ్యిని తానే తవ్వుకుంటుందని అన్నట్లుగానే శ్రమ దోపిడీతో సంపదను పెంచుకుంటూ కష్టజీవుల కనీస అవసరాలు తీర్చకుండా నిరుద్యోగం దారిద్యం ఆకలి చావులు ఆత్మహత్యలు పెంచి పోషిస్తున్నారని ఈ క్రమంలో ప్రజా ఉద్యమాలు బలపడకుండా అస్తిత్వ ఉద్యమాలను ప్రోత్సహిస్తూ నిర్బంధం ప్రయోగిస్తూ అధికార పబ్బం గడుపుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో సమాజ పరిణామ క్రమాన్ని సరైన పద్ధతుల్లో అవగాహన చేసుకుని వర్గ సామాజిక ప్రజా ఉద్యమాలను బలోపేతం చేసే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. 2026



క్యాలెండర్ ఆవిష్కరణ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 పార్టీ క్యాలెండర్ ను పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కోట నరసింహారెడ్డి వల్లెపు ఉపేందర్ రెడ్డి నాగెల్లి కొమురయ్య లతోపాటు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ రెడ్డి హంస రెడ్డి కుంభం సుకన్య తుకారాం నాయక్ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు కనకం సంధ్య తుడుం అనిల్ కుమార్ జబ్బర్ నాయక్ కర్ర రాజిరెడ్డి గడ్డం నాగార్జున మాస్ సావిత్రి కర్ర దానయ్య నర్ర ప్రతాప్ జిల్లా నాయకులు మాలోత్ సాగర్ చుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి లతోపాటు డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్ లు కలిసి ఆవిష్కరించారు. మొదటిరోజు క్లాసు మార్క్సిజం అధ్యయనం ఆచరణ ఓంకార్ పాత్ర అనే అంశంపై పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి బోధించారు. ఈ తరగతులకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

## దేవగిరిపట్నం మైనారిటీ బాలికల గురుకులంలో అడ్మిషన్లు ప్రారంభం

**-పోస్టర్ ఆవిష్కరణఫిబ్రవరి 28 వరకు దరఖాస్తులకు అవకాశం**

ఆత్మకూర్: జనవరి 22, (తెలంగాణ పత్రిక):

ములుగు దేవగిరిపట్నం మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు గురువారం పాఠశాల ప్రాంగణంలో అడ్మిషన్ల పోస్టర్‌ను ప్రిన్సిపాల్ శ్రీలత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఐదవ తరగతిలో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థినులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఐదవ తరగతిలో మొత్తం 80 సీట్లు ఉండగా, అందులో 51 సీట్లు ముస్లిం మైనారిటీలకు, 5 సీట్లు క్రిస్టియన్



మైనారిటీలకు, జైనులు, సిక్కులు, బౌద్ధులు, పార్శీలకు ఒక్కో సీటు చొప్పున కేటాయించినట్లు తెలిపారు. అదేవిధంగా బీసీలకు 10 సీట్లు, ఎస్సీలకు 5 సీట్లు, ఎస్టీలకు 3 సీట్లు, ఓసీలకు 2 సీట్లు ఉన్నాయని వివరించారు. అలాగే 6వ, 7వ, 8వ తరగతులలో ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీలకు ముస్లిం మైనారిటీ బాలికలు మాత్రమే అర్హులని ఆమె స్పష్టం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు http://tgmreis.telangana.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం 93980 19134, 73961 94275, 97019 07575 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండి మక్బూల్ పాషా, ఎండి సర్వర్ అహ్మద్, ఎండి హాజీ పాషా, ఎస్.కె. ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

## " సీసీ కెమెరాలు పర్యవేక్షించిన అధికారులు"

సదాశివనగర్, జనవరి22(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ తీర్మాన్ పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెమెరాలను పోలిస్ శాఖ అధికారులు పర్యవేక్షించారు.జియో ట్యాగింగ్ చేయడం జరిగింది.సర్పంచ్ లాల్ సింగ్,గ్రామస్థులు,రైతర్లు శశికాంత్,సంజయ్ కుమార్,శ్రీకాంత్ సర్పంచ్ పాలకవర్గం పాల్గొనడం జరిగింది.



# విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

సదాశివనగర్,జనవరి22(తెలంగాణ పత్రిక):

విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకుని,విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ అన్నారు.గురువారం మండలంలోని వజ్జపల్లి తండా ప్రాథమిక పాఠశాల,అంగన్వాడి సర్పంచ్ సంధ్య-విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్లేట్,గ్లాస్,స్పూన్,గిన్నెలు,కుర్చీలు,స్పీకర్ బాక్స్ వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి,మండల విద్యాశాఖ అధికారి యోసేఫ్,ఏపీఎం ప్రసాద్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ....భవిష్యత్తు బాగుండాలి అంటే విద్య ఎంతో అవసరమని,ఆ అవసరాన్ని విద్యార్థులు గుర్తించాలని తెలిపారు.మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా



పాఠశాలలో భోజనం చేస్తున్న విద్యార్థులకు ఈ వస్తువులు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు ప్రోత్సహించడానికి సర్పంచ్ చేసిన సహాయం ప్రశంసనీయమని అన్నారు.ప్రతి విద్యార్థి ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యనుభ్యసించాలని సూచించారు.ఉపాధ్యాయులు ఎంతో విద్యను అభ్యసించి కాంపిటీషన్‌లో గెలుపొంది ఉపాధ్యాయులుగా వచ్చారని తెలిపారు.ప్రైవేట్ తో పోల్చుకుంటే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారని,ప్రతి విద్యార్థి చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్,వార్డు సభ్యులు అశోక్,లక్ష్మణ్,లలిత,లక్ష్మి,పన్ని,నాజీ,దేవీసింగ్,పంచాయతీ సెక్రెటరీ పాపిరెడ్డి,ఉపాధ్యాయులు ప్రవీణ్,అజయ్,అంగన్వాడి టీచర్లు జ్యోతి,మంజుల,నాయకులు గంగారాం నాయక్,రమేష్ నాయక్,మోతిరం,మంగ్యనాయక్,సురేందర్, లక్ష్మణ్,దశరత్,మైపాల్,భాస్కర్,ప్రవీణ్,దేవిదాస్,సాయిరాం,ప్రకాష్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్2026: నాలుగో రోజూ ఉత్సాహంగా కొనసాగింపు

పటాన్చెరు నియోజకవర్గం జనవరి 22 తెలంగాణ పత్రిక

కొల్లూరు క్యాంపస్‌లోని గడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహిస్తున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ (SISF2026) నాలుగో రోజు కూడా ఘన విజయం సాధించింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజల నుంచి ఈ విజ్ఞాన ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. నాలుగో రోజున విద్యార్థులు ప్రదర్శించిన సృజనాత్మక, వినూత్న శాస్త్రీయ నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తమ ఉపాధ్యాయులతో కలిసి ప్రాజెక్టులను పరిశీలిస్తూ, ప్రశ్నలు అడుగుతూ ప్రాయోగిక అభ్యాసంలో చురుకుగా పాల్గొన్నారు. వారి జిజ్ఞాస, పరిశోధనాత్మక దృక్పథం స్పష్టంగా కనిపించింది. ఈ సైన్స్ ఫెయిర్‌లో అంతరిక్ష విజ్ఞానం, మహిళల రక్షణ జాకెట్, వీల్‌చైర్, వేలిముద్ర ఆధారిత ఓటింగ్ విధానం, స్మార్ట్ అగ్రికల్చర్ వంటి సామాజిక






ప్రాధాన్యత గల అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రభుత్వేతర సంస్థలు ఏర్పాటు చేసిన స్టాళ్లు కూడా ప్రజల దృష్టిని ఆకర్షించాయి. ముఖ్యంగా జ్ఞాన్ విజ్ఞాన్ వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆకుల కళ ప్రదర్శన, అంధవిశ్వాసాలకు వ్యతిరేక అవగాహన స్టాల్‌కు మంచి ఆదరణ లభించింది. సెంట్ పీటర్స్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని ప్రశస్తి రూపొందించిన "హోప్ ఎమర్జెన్సీ అలారం" ప్రాజెక్ట్ ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. ప్రమాదం లేదా అపాయం సంభవించినప్పుడు స్వయంచాలకంగా పోలీసులకు సమాచారం పంపే విధంగా ఈ పరికరం రూపొందించబడింది. ఎస్ఐఎస్ఎఫ్2026 నాలుగో రోజు తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాల నుంచి సుమారు 11 వేల మంది విద్యార్థుల పాల్గొనడంతో అత్యంత విజయవంతంగా ముగిసింది. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడంలో, అనుభవాత్మక విద్యను ప్రోత్సహించడంలో ఈ సైన్స్ ఫెయిర్ మైలురాయిగా నిలుస్తోంది.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం







-గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య.

సంగారెడ్డి జనవరి 22 తెలంగాణ పత్రిక న్యూస్....

గ్రామాల సర్వతోముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం సంగారెడ్డి పట్టణంలోని దుర్గాబాయి దేశముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల మొదటి బ్యాచ్ ముగింపు సందర్భంగా జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలకు మంచి జరగాలంటే సర్పంచులు పంచాయతీ రాజ్ చట్టం2018పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆరు బ్యాచులుగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో గ్రా పంచాయతీల పనుల నిర్వహణ, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి కార్యక్రమాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణను సర్పంచులు సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డి పి ఓ జానకి రెడ్డి , డీఎల్పీఓలు అనిత, అమృత, సంజీవరావు, పంచాయతీరాజ్ అధికారులు, సర్పంచులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ఎదుట అఖిలభారత రైతుకూలీ సంఘం ధర్నా

-వివాదాస్పద చట్టాల ఉపసంహరణ కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 23 (తెలంగాణ పత్రిక):

వికసిత్ భారత్ జీరామ్ జీ చట్టం, వ్యవసాయ విత్తన చట్టం2025, విద్యుత్ సవరణ బిల్లు2025లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులు, కూలీలు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు జిల్లా కార్యవర్గం నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తమ డిమాండ్లను వివరిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు తుపాకుల నాగేశ్వరరావు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ పేదల ఉపాధిపై తీవ్ర దాడి చేస్తోందని ఆరోపించారు. గ్రామీణ



పేదలకు పని కల్పించడం, వలసలను నివారించడం చట్టబద్ధ హక్కుగా ఉండగా, ఆ బాధ్యతల నుంచి తప్పించుకునేందుకు వికసిత్ భారత్ జీరామ్ జీ చట్టాన్ని తెచ్చి రాష్ట్రాలపై 40 శాతం ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. 2006 ఫిబ్రవరి 2న అమల్లోకి వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు సాగర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యవసాయ విత్తన చట్టం2025, విద్యుత్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ చట్టాల వల్ల రైతులు కార్పొరేట్ కంపెనీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.



విద్యుత్ రంగంలో సబ్సిడీలు, స్లాబ్ విధానాన్ని రద్దు చేయడం, వినియోగానికి ముందే బిల్లులు వసూలు చేయడం వంటి చర్యలతో రైతులు, వినియోగదారులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రైతులు, కూలీలు సంఘటితమై రైతు వ్యతిరేక విధానాలకు ఎదురుదాడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భూక్య హర్జ్య, ఎస్. నాగేశ్వరరావు, డి. నర్సింగ్, పుణెం రంగయ్య, బత్తిని సత్యం, బి. రామచంద్రు, ఎట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ కి పలు సమస్యలపై వినతి

-కేజేఆర్ కాలనీ గ్రామ సర్పంచ్ దనవత్ సిద్దు నాయక్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 22:(తెలంగాణ పత్రిక):-



ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎల్ 1 లో ఉన్న వారికి ప్రభుత్వం ప్రొసీడింగ్స్ ఇచ్చారనే ఉద్దేశంతో వారు చాలా వరకు అప్పులు తీసుకొచ్చి ఇళ్లులు మొదలు పెట్టారు. కానీ ఇప్పుడు హౌసింగ్ అధికారులు మీరు గతంలో ఇందిరమ్మ ఇల్లు బిల్లులు పొందారని మీకు ప్రభుత్వం నుండి ఇప్పుడు ఎలాంటి బిల్లులు రావు అనడంపై కొంత ఇబ్బందిగా పడుతున్నారు అని. గతంలో కొంత మంది కి వాస్తవంగా బిల్లులు రాలేదు టెక్నికల్ ఇష్యూ ఏదో వున్నది. వాటిని పూర్తి స్థాయిలో పర్యవేక్షించి ప్రభుత్వం నుండి బిల్లులు ఇప్పించగలని అని అన్నారు. ఎల్ 3 నుండి ఎల్ 1 కి వచ్చి ఇల్లులు కట్టి వున్న వారికి కూడా బిల్లులు రావటం లేదు అని దీనిపై కూడా ప్రత్యేక చొరవ తీసుకొని బాధితులకు అండగా నిలవాలని అన్నారు. డ్రైనేజీ కాలువలు అవసరం ఉన్నది వీటికై ప్రత్యేక బడ్జెట్ ప్రవేశపెట్టాలని ఆయన అన్నారు.

# చిన్న నీటి వనరుల గణన పరిశీలించిన జిల్లా గణాంకాధికారి వీ కిషన్ రావు..



వీణవంక ప్రతి నిధి, జనవరి 22( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలంలోని వల్భాపూర్ గ్రామంలో గురువారం చిన్న నీటి వనరుల గణనను జిల్లా గణాంకాధికారి వి.కిషన్రావు మండల తహసీల్దార్ రాజమల్లుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలోని అన్ని గ్రామాల రైతులు వారి బావులను జియో ట్రేసింగ్ చేయడానికి సహకరించాలని, అధికారులు అడిగిన వ్యవసాయ బావులు, విస్తీర్ణం వంటి అంశాలను మాత్రమే తెలియజేయాలని అన్నారు. సర్వే పేరుతో వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఏ అధికారి అడుగరని, ఎవరూ చెప్పవద్దని సూచించారు. ఈ సర్వేలో పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓలు అన్ని గ్రామాల రైతులు పాల్గొని జీపీఓలకు సహకరించి సర్వే విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రణాళికాధికారి జె. రమేష్, ఆర్ఐలు నర్సయ్య, రవి, జీపీఓ నాగమణి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించి పలు సూచనలు చేసిన సుడా చైర్మన్



కరీంనగర్ టౌన్,జనవరి22(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ మార్కెట్ రోడ్డు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుండి ప్రారంభమవుతున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి దేవాదాయ శాఖ అధికారులకు సూచించారు.ఎప్పటికప్పుడు దేవాలయ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ శానిటేషన్ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ శుక్రవారం నుండి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటామని బ్రహ్మాండంగా అద్భుతంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని అన్నారు.క్యూ లైన్ కోసం బారికేడ్లు ఏర్పాటు చేసుకుంటూ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నూతనంగా ఫుట్ పాత్ ను నిర్మిస్తున్నామని అన్ని పనులు శుక్రవారం ఉదయం వరకు పూర్తవుతాయని పేర్కొన్నారు.సు డా చైర్మన్ వెంట ఆలయ ఈవో సుధాకర్,చకిలం గంగాధర్, నాయకులు దన్నాసింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,చింతల కిషన్,జొన్నల రమేష్,గుడిపాటి రమణా రెడ్డి, దాసరి నరసింహారెడ్డి, రాజా గౌడ్, లక్కిరెడ్డి కిరణ్ తదితరులు ఉన్నారు.

## ఐ,వి,ఎఫ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**భిక్కనూరు, జనవరి 22 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)**

భిక్కనూరు మండల కేంద్రంలోని టోల్ ప్లాజా వద్ద జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐ,వి,ఎఫ్) ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతు వైద్యరంగం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ, రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని ముఖ్యంగా ఆపద సమయంలో సమయానికి సకాలంలో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని అన్నారు, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) చేస్తున్న సేవలు చాలా అభినందనీయం అని తెలిపారు, ఈ క్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, జిల్లా అధ్యక్షులు ఎర్రం చంద్రశేఖర్ పాల్గొని మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో చిన్నారుల కోసం రానున్న రోజుల్లోనే మరిన్ని రక్తదాన శిబిరాల నిర్వహిస్తామని తెలియజేశారు, రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేయడంతో పాటు అభినందించారు, ఈ కార్యక్రమంలో భిక్కనూరు ద్వితీయ ఎస్ఐ నరేందర్,టోల్ ప్లాజా మేనేజర్ ప్రకాష్,దుర్గాప్రసాద్,ఐవిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్, కోశాధికారి కాస్వ వెంకటేష్, ఉపాధ్యక్షులు రాజూరి మనోహర్, జిల్లా ఆధ్యాత్మిక విభాగం అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**-కొత్తగూడెం ప్రధాన జిల్లా న్యాయమూర్తి తీర్పు**



**కొత్తగూడెం లీగల్, జనవరి 23 (తెలంగాణ పత్రిక):**

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ కొత్తగూడెం ప్రధాన జిల్లా న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పు వెల్లడించారు. మణుగూరు పట్టణానికి చెందిన మహమ్మద్ ఇబ్రహీం తన అన్న భార్యను కిరాతకంగా హత్య చేసినట్లు కోర్టు నిర్ధారించింది. నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.1,000 జరిమానా విధించింది.

**కేసు వివరాల ప్రకారం**

మణుగూరుకు చెందిన మహమ్మద్ మహబూబ్ బాషా 2020 ఆగస్టు 8న మణుగూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. తన తల్లి ఎం.డి. లాల్‌బీ సుమారు 12 సంవత్సరాల క్రితం తమ కుటుంబ సభ్యుల పేర్లపై ఫిక్స్‌డ్ డిపాజిట్ పెట్టినట్టు, ఆ మొత్తాన్ని అన్నదమ్ములందరూ సమానంగా పంచుకోవాలని తాను హామీ ఇచ్చినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ రద్దు చేయగా సుమారు రూ.8 లక్షలు వచ్చినట్లు తెలిపాడు. అయితే మూడవ అన్న మహమ్మద్ ఇబ్రహీం తనకు సగం డబ్బులు రావాలని డిమాండ్ చేస్తూ గొడవలకు దిగాడని, అప్పటినుంచి కుటుంబంపై కక్ష పెంచుకొని చంపుతానని బెదిరింపులకు పాల్పడుతూ వచ్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో 2020 ఆగస్టు 8న ఉదయం 7:30 గంటల సమయంలో మహబూబ్ బాషా భార్య హబీబిబీ నీటి పంపు వద్ద నీళ్లు తీసుకునేందుకు వెళ్తుండగా, వెనుక నుంచి వచ్చిన మహమ్మద్ ఇబ్రహీం పొడవైన కత్తితో ఆమె మెడపై దాడి చేసి పరారయ్యాడు. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా, ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.ఏ. షూకూర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, తదనంతరం అప్పటి సీఐ ఆర్. భాను ప్రకాష్ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణలో కోర్టు 15 మంది సాక్షులను పరిశీలించింది. నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ కేసులో ప్రభుత్వ తరఫున పి.వి.డి. లక్ష్మి వాదనలు వినిపించారు. ప్రస్తుత మణుగూరు ఎస్‌హెచ్‌ఓ పి. నాగబాబు, కోర్టు నోడల్ ఆఫీసర్ డి. రాఘవయ్య, కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్. వీరబాబు, కోర్టు డ్యూటీ ఆఫీసర్ పీసీ ఎం. అశోక్లు సహకరించారు

# ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్సా శిబిరం

**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి :**

తొర్రూర్ మండలం లోని మడిపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది ఈ శిబిరంనకు ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ నల్లురి రామలింగం పశువైదాధికారి డాక్టర్ మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కవ్వమాడిన ఇంట్లో కరువుండదని ప్రతీ ఇంట్లో పాడి పశువులు ఉండాలని ప్రతి ఒక్కరూ రోజు ఒక్క గ్లాస్ పాలు తాగడం వల్ల మనకు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు , కేవలం ఆడ దూడలు పుట్టే విధంగా సెమెన్ అందుబాటులో ఉంది రైతులు సద్వినియోగించుకోగలరని దూడ పుట్టిన 24 గంటల లోపల టీటీ ఇంజక్షన్ వేయించుకోవడం వలన ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు, ప్రతి రైతు కనీసం 10 గుంటల భూమిలో పచ్చగడ్డి వేసుకోవాలని సూచించారు. ఆవులలో ఎదకాలం 24



గంటలు ఉంటుంది మరియు గేదెలలో ఎదకాలం 36 గంటలు ఉంటుంది. కావున రైతులు ఆవులు ఉదయం ఎదకు వస్తే సాయంత్రం కృత్రిమ గర్భధారణ చేయించాలి అలాగే గేదెలు ఉదయం ఎదకు వచ్చిన సందర్భంలో మరుసటి రోజు ఉదయం కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు. ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ అనిల్ రావు, ఎల్ ఎస్ ఏ విజయభాస్కర్, వి ఏ ఎల్లయ్య, గోపాలమిత్ర లింగాల మురళి రైతులు చిర్రబోయిన



సాయిలు, షేక్ బహరాలి, ముద్రబోయిన వెంకన్న, బాల్య యాకన్న, కేతిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎండీ ఖాషీమ్, వల్లం ఉపలయ్య, వడ్లకొండ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో పశువులు రాగా 21 ఎదకు రాని పశువులకు 23 దూడలకు నట్టల నివారణ మందులు 18 గర్భకోశ వ్యాధులు మరియు 23 పశువులకు సాధారణ చికిత్స అందించడం జరిగింది.

## దమ్మపేట పంచాయతి పాలకవర్గం సమావేశంలో పలు ఏకగ్రీవ తీర్మానాలు

**తెలంగాణ పత్రిక, దమ్మపేట(జనవరి 22):**

దమ్మపేట గ్రామ పంచాయతి కార్యాలయంలో గురువారం జరిగిన పాలక వర్గ సభ్యుల సమావేశంలో క్రింది వాటిని పాలక సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

గ్రామములో త్రాగు నీటి సమస్య లేకుండా మంచి నీటి పైపు లైను లీకేజ్, గేటు వాల్ నిర్వహణ చేస్తూ అవసరమైన కొత్త పైపులైను వేయుట. గ్రామము లో మద్యం బెల్ట్ షాపులకు నియమ నిబంధనలతో కూడిన పంచాయితీ అనుమతి తప్పనిసరి. గ్రామములో ఉన్న శిధిలావస్థలో ఉన్న ఇండ్లు, ఖాళీ స్థలములో చెత్త, పిచ్చి చెట్లు పెరగకుండా యజమానులు శుభ్రం చేయించాలి. మంచి నీటి కులాయిలకు నల్లాలు బిగించాలి. మంచి నీరు వృధా చేసే వారికీ నీటి కులాయి నిలిపివేత.దగ్రామములో చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజల అవగాహనకు ఫ్లెక్సిల ద్వారా తెలియజేసి, విననివాళ్ళకు జరిమానా. ప్రధాన మెయిన్ రోడ్డు వెంబడి డ్రైనేజ్ దాటి ఎటువంటి వ్యాపార సముదాయాలు దాటి నిర్మాణం, నిర్వహణ



చేయరాదు. గ్రామములో గల సిమెంట్ రోడ్డులకు ఆ అడుగుల దూరం వరకు ఎటువంటి నిర్మాణం మరియు ఆక్రమణ చేయరాదు. వీధి లైట్ల వెలిగించేందుకు/ఆపేందుకు ఆటోమేటిక్ కంట్రోల్ పెట్టి ప్రమాదంగా ఉన్న కరెంటు స్థంభాల వద్ద ఫ్యూజ్ లను తీసేయాలి. గ్రామములో ప్రమాదకరంగా ఉన్న కరెంటు స్థంభాలు, క్రిందికి ఉన్న కరెంటు తీగలను వెంటనే తొలగించాలి. గ్రామములో గల మురికి కాలవలలో నీరు వెళ్ళక జంక్షన్ ల వద్ద నిల్వ ప్రాంతాల్లో తూరలు ఏర్పాటు. పాటశాలలు, దేవాలయాలలో దగ్గర్లో మాంసం మరియు మద్యం దుకాణాలు తొలగించాలి. పంచాయతికి చెందిన సంతపాకల స్థలములో టెండర్లు వేసి వ్యాపార సముదాయాలకు అవకాశం కల్పించడం. గ్రామములో సిమెంట్ రోడ్డులపై ప్రమాదాలు జరిగే వద్ద స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం చేయాలి. గ్రంధాలయం కట్టుటకు స్థలం కొరకు షాదిఖాన ప్రక్కన గల శిధిలావస్థలో భవనము కూల్చడం. గ్రామములో అవసరము ఉన్న చోట సిమెంట్ రోడ్ల నిర్మాణం, రోడ్ల రిపేర్లు, రోడ్ల మార్జిన్ లెవెల్ కు గ్రావెల్ పోయడం, సిమెంట్ ర్యాంప్ ల నిర్మాణం. ఈ సమావేశంలో సర్పంచ్ పగడాల రమాదేవి, పంచాయతి సెక్రటరీ కళ్ళెం సంజీవ రెడ్డి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులతో కదిలిన పంచాయతీ అధికారులు

**-తమ్మలోనిగూడలో పార్కు స్థలాలకి సూచిక బోర్డులు ఏర్పాటు**

**యాచారం జనవరి 22(తెలంగాణ పత్రిక ):-**

యాచారం మండలం,తమ్మలోనిగూడ గ్రామపంచాయతీ పరిధిలో పార్కుల కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాలను కాపాడే దిశగా అధికారులు చర్యలు ప్రారంభించారు.ఇటీవల తెలంగాణ భూముల పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు గంగల శ్రీశైలం కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో పాటు గ్రామస్థుల నుంచి వెల్లువెత్తిన పలు ఫిర్యాదుల నేపథ్యంలో గ్రామపంచాయతీ అధికారులు స్పందించారు.ఈ క్రమంలో గురువారం గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్ తన సిబ్బందితో కలిసి తమలోనిగూడ పరిధిలోని వెంచర్లలో పార్కు



స్థలాలకి సూచిక బోర్డులను ఏర్పాటు చేశారు.భవిష్యత్తులో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.పార్కు స్థలంలో బోర్డు పాతడంతో గ్రామంలో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.ప్రజా అవసరాల కోసం కేటాయించిన భూములు పరిరక్షించబడటం పట్ల గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారుఇదే విధంగా మండలంలోని అన్యాక్రాంతం అవుతున్న పార్కు స్థలాలు,అలాగే లేఅవుట్లలో కేటాయించిన 10 శాతం ఓపెన్ స్పేస్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజాప్రయోజనాల కోసం వినియోగించాలి అని ప్రజలు కోరుతున్నారు.పలు ఫిర్యాదుల నేపథ్యంలో కదిలిన అధికారులు ప్రజా స్థలాల పరిరక్షణకు చర్యలు చేపట్టడం మంచి పరిణామమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.ఇటువంటి చర్యలు కొనసాగితే గ్రామాల్లోని ప్రభుత్వ భూములకు శాశ్వత రక్షణ కలుగుతుందని పేర్కొంటున్నారు.

## మూగజీవాలపై మృగత్వమా? జిల్లాలో వరుసగా జరుగుతున్న దారుణాలు!

**కామారెడ్డి టౌన్, జనవరి 22 ( తెలంగాణ పత్రిక )**

కామారెడ్డిజిల్లాలో ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలు చూస్తుంటే మనిషిలో విచక్షణ చచ్చిపోతుందా అనే అనుమానం కలుగుతోంది. మూగజీవాల పట్ల కనీస కారుణ్యం లేకుండా వాటిని సామూహికంగా హతమార్చడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మాచారెడ్డి మండలంలో వందలాది శు నకాలను చంపిన ఉదంతం మరువకముందే, భిక్కనూరు మండల కేంద్రంలో 45 కోతులను విషప్రయోగం చేయడం దారుణమైన విషయం వైద్యాధికారులు పరితగతిన స్పందించారు కాబట్టి దాదాపు 30 కోతులను కాపాడడం జరిగింది అని సమాచారం. సభ్య సమాజం తలదించుకునేలా కొందరు చేస్తున్న ఇలాంటి వికృతి చేష్టలు దారుణం అని చెప్పుకోవాలి. జనావాసాల్లో కుక్కల బెడద లేదా కోతుల సంచారం పెరిగినప్పుడు వాటిని నియంత్రించడానికి శాస్త్రీయ మార్గాలను అన్వేషించాల్సింది పోయి, వాటిని నిర్దాక్షిణ్యంగా చంపడం నేరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దాదాపు 500 శునకాలను చంపడం అనేది ఒక మారణహోమం లాంటిది అలాంటి ఘటన



మరువకముందే భిక్కనూరు మండలంలో ఆహారంలో విషం కలిపి 45 కోతులను చంపడానికి ప్రయత్నించడం మనిషి క్రూరత్వానికి పరాకాష్ట. చట్టం ఏం చెబుతోంది? భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ) మరియు జంతు హింస నిరోధక చట్టం (పి సి ఏ యాక్ట్, 1960) ప్రకారం మూగజీవాలను హింసించడం, చంపడం శిక్షార్హమైన నేరాలు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది. ఇలాంటి ఆలోచనలు చేసే ముందు ఒక్కసారి పునరాలోచించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**-పరిష్కార మార్గాలు ఇవే**

కేవలం చంపడం వల్ల సమస్య పరిష్కారం కాదు, ఇది ప్రకృతి సమతుల్యతను దెబ్బతీస్తుంది. ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తక్షణమే చేపట్టాలి

స్టెరిలైజేషన్ : శునకాల సంఖ్యను తగ్గించడానికి జంతు సంక్షేమ శాఖ ద్వారా కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు నిర్వహించాలి.

పునరావాస కేంద్రాలు: కోతుల సమస్య అధికంగా ఉన్న ప్రాంతాల్లో వాటిని పట్టుకుని అడవుల్లో వదిలిపెట్టడం లేదా ప్రత్యేక ఆశ్రయాలను ఏర్పాటు చేయాలి. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజల్లో ఇట్టి విషయంలో అవగాహన పెంచడం ఎంతో ముఖ్యం గ్రామాల్లో, మండల కేంద్రాల్లో పత్రికా ప్రకటనలు మరియు ప్రచారం ద్వారా మూగజీవాలను చంపడం చట్ట వ్యతిరేకమని ప్రజలకు వివరించాలి. "సమస్యలు ఉన్నప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి కానీ, ఇలా ప్రాణాలను బలి తీసుకోవడం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామ స్థాయి నుండి అవగాహన చర్యలు చేపట్టాలి.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## శ్రీకేతకి సంగమేశ్వర స్వామి జాతరను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డిజనవరి 22 తెలంగాణ పత్రిక న్యూస్......

మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 12 నుంచి 20 వరకు జరగనున్న ఝరాసంగం శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి జాతరను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కోరారు. శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర నిర్వహణ ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావుతో కలిసి ఆయా శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా చేపట్టనున్న ఏర్పాట్లను కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మహిళా భక్తులకు ప్రత్యేకంగా అధిక సంఖ్యలో టాయిలెట్లు, తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని, స్నానాలకు అవసరమైనన్ని షవర్లు, మంచినీటి సదుపాయాలు కల్పించాలని తెలిపారు. దేవస్థానం వరకు వెళ్లే కనెక్టివ్ రోడ్లను మరమ్మతులు చేయించి గుంతలు పూడ్చాలని, అవసరమైన చోట సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జాతర ఆవరణతో పాటు దేవస్థానం పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ నిరంతరం సక్రమంగా జరిగేలా చూడాలని, ఎక్కువ మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించు




కోవాలని, బ్లీచింగ్, క్లోరినేషన్, ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులనుఆదేశించారు. ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతర ప్రాంతంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, 108 అంబులెన్స్ వాహనాన్నిఅందుబాటులో ఉంచాలని తెలిపారు. అగ్నిప్రమాదాల నివారణకు దేవస్థానం పరిసరాల్లో అగ్నిమాపక పరికరాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకుసూచించారు. భద్రతా పరంగా గుడి లోపల, బయట, గుడి ఆవరణలో, పార్కింగ్ ప్రాంతాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, మహిళల స్నాన ప్రాంతాల్లో మహిళా పోలీస్ సిబ్బందిని నియమించాలని పోలీస్ శాఖ అధికారులకు తెలిపారు. భక్తుల రాకపోకలకు అనుగుణంగా తగినన్ని బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. భక్తుల ఆహ్లాదం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు దివ్యాంగ భక్తుల కోసం వీల్‌చైర్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా సంక్షేమ అధికారికి తెలిపారు. దేవస్థానం వద్ద మరో సారి ఆయా అధికారులు అందరితో మీటింగ్ ఏర్పాటు చేయాలని, అన్ని శాఖల అధికారులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, షిఫ్ట్ వారీగా అధికారుల వివరాలు పొందుపరచాలని, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. ఏవైనా సమస్యలు ఉంటే ఆర్డీవో లేదా తన దృష్టికి తీసుకురావాలని దేవస్థానం ఈవోకు సూచించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్ రావు మాట్లాడుతూ, ప్రతి శాఖ అధికారి తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని, రోజువారీ పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా జరిగేలా చూడాలని, భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు మాట్లాడుతూ, ఫిబ్రవరి 14 నుంచి భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున అన్ని ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళల స్నాన ప్రాంతాల్లో మహిళా పోలీసులను నియమించి, కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో మరియు డిపిఓ జానకి రెడ్డి, జహీరాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి దేవుజా, ఆయా శాఖల అధికారులు, ఝరాసంగం తహసిల్దార్, దేవస్థానం ఈవో శివ రుద్రప్ప, చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, గ్రామ సర్పంచ్ వినోద, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో సీఎం కప్ క్రీడోత్సవాలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గురువారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరు నందు రెండవ ఎడిషన్ సీఎం కప్ 2026 గూడూరు, మచర్ల, బోల్లేపల్లి, దామరవంచ క్లస్టర్ల స్థాయి క్రీడలు, స్థానిక పాఠశాల (బాలుర) ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాత గూడూరు లు ప్రారంభించారు. హెచ్ ఎం. సుజాత మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జరిగే సీఎం కప్ క్రీడలలో పాల్గొంటే ఉన్నతమైన స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ మాట్లాడుతూ.. క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు,



శారీరక ఆరోగ్యంగా ఉండవచ్చని తెలియజేశారు. మంచి క్రీడా నైపుణ్యంతో ఉత్తమమైన ప్రతిభతో ఆడిన క్రీడాకారులు మండలస్తాయి, నియోజకవర్గ స్థాయి, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కబడ్డీ, ఖో -ఖో అలాగే వాలీబాల్, అథ్లెటిక్స్, వివిధ అంశాల్లో సీఎం కప్ క్రీడల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈపిడిఎస్ జి. వెంకటేశ్వర్లు,



వేంకటేశ్వర రావు, పుష్పనీల, జి. లక్ష్మి, రజిత, ఉపాధ్యాయులు సదాశివ, హరిశంకర్, శ్రీనివాస్, సునీత, శరథబాబు, రాజు, జి. వెంకటేశ్వర్లు, అనిల్, యాకలక్ష్మి, సులోచన, ప్రమీల, సంధ్యారాణి, ఈ. సంధ్యారాణి, పి. రవికుమార్, సునీత, అనిత, సుజాత, జయశ్రీ, సుమతీ, రాజ్యలక్ష్మి, ఉమారాణి, శ్రీలత, విద్యార్థినీ, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలపై ఆర్టీఐ దరఖాస్తు దాఖలు

**-11 అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్**

కామారెడ్డి టౌన్, జనవరి 22 ( తెలంగాణ పత్రికా )

కామారెడ్డిజిల్లా లో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ) పాఠశాలలకు సంబంధించిన కీలక సమాచారాన్ని కోరుతూ కౌన్సిల్ ఫర్ సిటిజెన్ రైట్స్ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా దరఖాస్తు చేయడం జరిగింది. మొత్తం 11 అంశాలపై వివరాలు అందజేయాలంటూ సంబంధిత విద్యాశాఖ అధికారులను కోరారు. ఈ ఆర్టీఐలో ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా ఎన్ని కేజీబీవీ పాఠశాలలు ఉన్నాయన్నది, ఆయా పాఠశాలల్లో ఉద్యోగ ఖాళీలు ఉన్నాయా లేదా, ఖాళీలు ఉంటే వాటి భర్తీకి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందన్న అంశాలపై స్పష్టమైన సమాచారం కోరారు. అలాగే ఎంతమంది రెగ్యులర్ ఉద్యోగులు, ఎంతమంది కాంట్రాక్ట్ బేసిస్‌పై పనిచేస్తున్నారన్న వివరాలను కూడా అడిగారు. అదేవిధంగా ప్రతి కేజీబీవీ పాఠశాలలో సీసీ కెమెరాలు ఉన్నాయా? ఉంటే ఎన్ని పాఠశాలల్లో ఏర్పాటు చేశారన్నది, పీఎం శ్రీ పథకం కింద ఎన్ని పాఠశాలలకు నిధులు మంజూరయ్యాయన్న అంశాలపై కూడా సమాచారం ఇవ్వాలని ఆర్టీఐలో పేర్కొన్నారు. అంతేకాకుండా అన్ని పాఠశాలల వారీగా విద్యార్థుల సంఖ్య వివరాలను కూడా అందించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ నార్త్ జోన్ ఇన్‌చార్జ్ కరీముద్దీన్ గారు మాట్లాడుతూ, తమ సంస్థ రెండు రాష్ట్రాలలో దాదాపు 20 వేల మంది వాలంటీర్లతో స్వచ్ఛందంగా పనిచేస్తోందని తెలిపారు. ప్రజల్లో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించేందుకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజా ప్రయోజనార్థం అనేక కార్యక్రమాలను కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ ఆధ్వర్యంలో చేపడుతున్నామని ఆయన వెల్లడించారు. కౌన్సిల్ ఫర్ సిటిజం రైట్స్ ఆధ్వర్యంలో దాదాపు సమాచార హక్కు చట్టం క్రింద ఇరు రాష్ట్రాలలో 150 గ్రామాలలో రికార్డు తనిఖీలు నిర్వహించింది అని తెలియజేశారు. కేజీబీవీ పాఠశాలల నిర్వహణ, సదుపాయాలు, భద్రత, సిబ్బంది నియామకాలపై స్పష్టత రావాలనే ఉద్దేశంతో ఈ ఆర్టీఐ దాఖలు చేశామని, ప్రభుత్వం పారదర్శకంగా సమాచారం ఇవ్వడం ద్వారా విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇట్టి కార్యక్రమంలో సంస్థ సభ్యులు కరీముద్దీన్ తో పాటు శ్రావణ్ కుమార్, రాజు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ముందుకు పోతున్న ప్రభుత్వం...!

**-రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి**

**-ధనసరి అనసూయ సీతక్క**

తెలంగాణ పత్రిక జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి జనవరి 22:

మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని కాంక్షించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృతంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ముందుకు పోతున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ కమ్యూనిటీ హాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ చీరెలు పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యంగా వివిధ



ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉండాలంటే స్వతహాగా ఖర్చు పెట్టుకునే స్వేచ్ఛ ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టగానే మహిళలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. మండల సమాఖ్యలకు బస్సులు ఇస్తున్నామని అట్టి బస్సులు ఆర్టీసీ ద్వారా నెలకు ఒక బస్ కు 70 వేల



రూపాయల వరకు ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఐకెపి మహిళలకు ఇచ్చామని తెలిపారు. గత సంవత్సరం పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడం ద్వారా మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయలు ఆదాయం లభించినట్లు తెలిపారు. 560 మంది మహిళలకు మేడారంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించామని


## దశదిన కర్మలో పాల్గొన్నా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం.



అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 22, తెలంగాణ పత్రిక.

అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం పాత గంగారాం శివారు పాలవాగు గ్రామం లో మిడియం ముత్యాలు దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి నివాలులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం నింపిన భా.రా.స నాయకులు సోయం వీరభద్రం ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ బుద్దుల శ్రీను,సోయం సత్యనారాయణ,వెంకన్నబాబు, జోనుబోయిన సుబ్బారావు కీసరి మల్లికార్జునరావు పలువురు పాల్గొన్నారు.

## వాసవి వైస్ గవర్నర్ బాసెట్టి నాగేశ్వర్కు సన్మానం



కామారెడ్డి, జనవరి 2 2,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కామారెడ్డి జిల్లాబీబీపేట మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా భక్త మార్కండేయ దేవాలయంలో పద్మశాలి సంఘం వారు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ శ్రీ బాశెట్టి నాగేశ్వర్ దంపతులకు శాలువాతో సత్కరించారు, అనంతరం తీర్థ ప్రసాదాలు అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షుడు అంకాలమ్మ నరేందర్, చందుపట్ల శ్రీహరి, దుడుగు గణేష్, సంతోష్, వేణు పాల్గొన్నారు

## ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి నియోజకవర్గంలో రాధారం రాజలింగం పార్టీ శ్రేణులతో సమావేశం



సదాశివపేట, జనవరి 22, (తెలంగాణ పత్రిక)

మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా ప్రధాన పార్టీలకు దీటుగా పోటీ జనసేన రాష్ట్ర నేత రాధారం రాజలింగం రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ ప్రధాన రాజకీయ పార్టీలకు దీటుగా బరిలోకి దిగనుందని రాష్ట్ర నాయకులు రాధారం రాజలింగం స్పష్టం చేశారు. నిర్వహించిన జనసేన పార్టీ సమావేశంలో ఆయన తెలియజేశారు సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట మండలం మున్సిలపాలిటీ లో జరిగిన జనసేన పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాధారం రాజలింగం కు నియోజకవర్గం poc సభ్యులు సానది రమేష్ మరియు లింగం గౌడ్ నియోజవర్గం నాయకులు మునిపల్లి సాకేత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన రాధారం రాజలింగం, పార్టీ బలోపేతానికి ప్రతి జన సైనికుడు కష్టపడి పనిచేయాలని సూచించారు. అంతకుముందు పలువురు కార్యకర్తలతో పాటు మహిళలు కూడా జనసేన పార్టీలో చేరగా అదే ఉత్సాహం తో మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుంది. ఉగ్గెల్లి ఉదయ్ కుమార్ 7వ వార్డు, ఉగ్గెల్లి శృతి 22 వార్డు, నిరడి రాజు కుమార్ , మాచిరెడ్డిపల్లి సందీప్, సూర్య, సంగీత, వారికి రాధారం రాజలింగం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శ్రీ పవన్ కళ్యాణ్ కి రెండు తెలుగు రాష్ట్రాలు రెండు కళ్ల వంటివని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంపై శ్రీ పవన్ కళ్యాణ్ కి ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. తెలంగాణ జనసేన కార్యకర్తల అభిప్రాయాల మేరకు, శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాలతో తెలంగాణలో జనసేన పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో జనసేన పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జనసేన పార్టీ సంగారెడ్డి నియోజక వర్గ ఇంచార్జి మునిపల్లి సాకేత్, సురేష్, శ్రీకాంత్, ఉదయ్,శృతి,సంగీత, శ్రీకాంత్, ఈశ్వర్, తేజ, మోహన్, వెంకటేశం, పండు, రాజ్ కుమార్, సందీప్,తదితరులు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## పలు అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో సమీక్షించిన కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి

వరంగల్ జిల్లా జనవరి 22 తెలంగాణ పత్రిక



జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి,వైస్ ఛైర్పర్సన్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలసి జిల్లాలో పలు అభివృద్ధి పనులపైసంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇన్నర్ రింగ్ రోడ్డు సంబంధించిన పెండింగ్ చెల్లింపులపై సమీక్షించి, సంబంధిత శాఖలు వెంటనే పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలన్నారు రోడ్డు పనుల విషయంలో ఫేజ్--1లో పూర్తైన పనుల పురోగతిని పరిశీలించి, ఫేజ్--2లో రోడ్ల నిర్మాణానికి భూసేకరణకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న వరంగల్ బస్ స్టాండ్ పనుల పురోగతి సమీక్షించి పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలన్నారు. ఉర్సు గుట్ట సుందరీకరణ పనులను, దామెర చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనులకు వేగవంతం చేయాలని అన్నారు. పాకాల సరస్సులో కొనసాగుతున్న పనులపై సమీక్ష నిర్వహించి, మరింత అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఖిలా వరంగల్ లోని పురావస్తు మ్యూజియంలోని మౌలిక వసతులు, నిర్వహణ, సందర్శకుల సౌకర్యాలపై సమీక్షించి, పురావస్తు శాఖతో సమన్వయంతో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు.పైడిపల్లి ప్రాంతంలోని సుందరికరుణ అంశాలపై కూడా సమీక్షించి, పెండింగ్ సమస్యలను పరిష్కరించి పురోగతి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు లో 5 ఎకరాల స్థలాన్ని కుడా కు అభివృద్ధి నిమిత్తం వెంటనే అప్పగించటకు చర్యలు చేపట్టాలని జోనల్ మేనేజర్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో వరంగల్ ఆర్డీవో సుమ కుడా సిపిఓ అజిత్ రెడ్డి, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ జోనల్ మేనేజర్ స్వామి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి బైపాస్ రోడ్డు విస్తరణ పనులు మళ్లీ పున ప్రారంభం

సంగారెడ్డి జనవరి 22 తెలంగాణ పత్రిక...



సంగారెడ్డి బైపాస్ రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోవడంపై టీజీ ఐ.ఐ.సి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి సంబంధిత అధికారులపై అగ్రహారం వ్యక్తం చేశారు. దీంతో హెచండిఏ అధికారులు రోడ్డు విస్తరణ పనులను తిరిగి పున ప్రారంభించారు. ప్రభుత్వ అతిథి గృహం గోడను కూల్చివేసి రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు హామీ ఇచ్చారు. ఆమె మొండిపోవడంతో విస్తరణ చేపట్టే అధికారులు రోడ్డు విస్తరణ పనులను త్వరగా పూర్తి చేస్తామని అధికారులకు హామీ ఇచ్చారు. ఒక సంవత్సరమైనా బైపాస్ రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలందరూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అప్పుడు నిర్మల రెడ్డి మాట్లాడుతూ త్వరగా దిన పనులు పూర్తి చేయాలని హెచ?ండిఏ అధికారులకు వార్నింగ్ ఇవ్వడం జరిగినది. ఇలాంటి అప్పుడు తొందరగా చేస్తామని వారు కూడా చేస్తున్నటువంటి పనులను తొందరగా చేయాలని సంకల్పించుకున్నారు. ఈ యొక్క పని పూర్తి అయితే సంగారెడ్డికి విష నిర్వేశం అనేది ఒకటి ఉంటుంది సంగారెడ్డి ఒక్కరోడు పైన నడవడం ట్రాఫిక్ ఇబ్బందిగా మారుతుందని అలాంటప్పుడు బైపాస్ అనేది ఉంటే సంగారెడ్డికి మంచి జరుగుతుందని ప్రజలందరూ తెలిపారు ఇలాంటి అప్పుడు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## దంత వైద్యునికి తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం

నంగునూరు, జనవరి 22(తెలంగాణ పత్రిక):



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాలకు చెందిన దంత వైద్యుడు, అసిస్టెంట్ ప్రొఫెసర్, సిద్ధిపేటలోని శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల నిర్వాహకుడు డాక్టర్ ఎల్.శ్రీనివాస నాయక్ కు తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. డాక్టర్ ఎల్.శ్రీనివాస నాయక్ దంత వైద్యరంగంలో చేస్తున్న విశేష కృషిని గుర్తించి తెలుగు వెలుగు జాతీయ పురస్కారం 2026 కోసం ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ జాతీయ చైర్మన్ విశ్వ కళా రత్న పోలోజు రాజ్ కుమార్ ఆచార్య తెలిపారు. దంత వైద్య రంగంలో నిర్వహిస్తున్న సామాజిక అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఆరోగ్య సదస్సుల వల్ల విద్యార్థుల్లో ఆరోగ్యం చైతన్యం పెంపొందిస్తున్నందుకు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తరపున స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా 2026 సవత్సరానికి డాక్టర్ ఎల్.శ్రీనివాస నాయక్ ను జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ నెల 25 వ తేదీన ఉదయం 10 గంటలకు హనుమకొండ బాల సముద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరిగే కార్యక్రమంలో పురస్కారాన్ని అందజేస్తామని పేర్కొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించిన అధికారులు

కామారెడ్డి ,జనవరి 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు2026ను పురస్కరించుకొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా రామారెడ్డి దోమకొండ మండలాల్లోని పలు పాఠశాలలు, జూనియర్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు జిల్లా పరిషత్ హై స్కూల్ ఉప్పల్వాయి, పోస్పాయణపేట, రామారెడ్డి, సోషల్ వెల్ఫేర్ పాఠశాల దోమకొండ జూనియర్ కళాశాల లో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శ్రవణ్, ఇర్షాద్, శంకర్, రఫీ మరియు స్నిగ్ధ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. పాదచారులుగా నడిచే సమయంలో, బస్సులు మరియు ఇతర వాహనాల్లో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు సరళమైన భాషలో వివరించారు. అలాగే ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనే బాధ్యతాయుతమైన అలవాటు అలవర్చుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి సహాయం చేసే గుడ్ సమారిటన్‌లకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టపరమైన రక్షణలు ప్రోత్సాహకాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది , విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-మాదక ద్రవ్యాల నిరోధానికి శాఖల సమన్వయం అవసరం

-అడిషనల్ కలెక్టర్ పాండు, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు

సంగారెడ్డి జనవరి 22 తెలంగాణ పత్రిక న్యూస్....






యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి సంగారెడ్డి జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అదనపు కలెక్టర్ పాండు తెలిపారు. దగురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లతో కలిసి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ (ఎన్ సి ఓ ఆర్ డి) జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, యువత మాదకద్రవ్యాల రవాణా చేసినా, వినియోగించినా ఎన్‌డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. డ్రగ్స్ నియంత్రణకు జిల్లాలోని అన్ని కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మాదకద్రవ్యాల అలవాటుకు ఎవరూ బానిసలు కావొద్దని, ఎక్కడైనా డ్రగ్స్ వినియోగం జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అర్బన్, రూరల్ అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలు, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయా లన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, బస్ స్టాండ్లు, డ్రగ్స్ వినియోగానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో డ్రగ్స్, గుడుంబా తదితర మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. కళాశాలల్లో ఏర్పాటు చేసిన డ్రగ్స్ నిరోధక కమిటీలు చురుకుగా పనిచేయాలన్నారు. అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు మాట్లాడుతూ, ముఖ్యంగా విద్యాసంస్థల్లో సూక్ష్మ నిఘాతో పటిష్ట చర్యలు తీసుకుని విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలని తెలిపారు. గంజాయి సాగు చేస్తున్న వారిని గుర్తించి తక్షణమే చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డ్రగ్స్ నిరోధానికి వివిధ కళాశాలలు, వివిధ శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, గీతం యూనివర్సిటీ, మహేశ్వర మెడికల్ కళాశాల, ఎమ్మెన్నార్ విద్యాసంస్థలు, వోక్సెన్ యూనివర్సిటీ ప్రతినిధులు, డీడబ్ల్యువో, డీసీహెచ్ఎస్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ, ఆర్టీసీ, వ్యవసాయ, విద్యాశాఖ అధికారులు, ఆటో యూనియన్ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ఆన్లైన్ ద్వారానే ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సరఫరా

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 'మన ఇసుక వాహనం' పైలట్ ప్రాజెక్ట్ అమలు

-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జనవరి 23( తెలంగాణ పత్రిక)






తెలంగాణ రాష్ట్రంలో ఇసుక రవాణా, సరఫరా వ్యవస్థను పూర్తిగా పారదర్శకంగా, నియంత్రిత విధానంలో అమలు చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ సాండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వలు, అవినీతి వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ఈ కొత్త విధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న ఈ విధానాన్ని ముందుగా పైలట్ ప్రాజెక్ట్‌గా జిల్లాలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యం లో తెలంగాణ రాష్ట్ర గనులు & భూగర్భ శాఖ ఆధ్వర్యంలో, తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న తహసిల్దార్లు, ఎంపిడివోలు, ఆర్డీవోలు, పంచాయతీ సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ వ్యవస్థ పని విధానం, ఇసుక బుకింగ్ విధానం, రవాణా అనుమతులు, జీపీఎస్ ట్రాకింగ్, చెల్లింపుల విధానం, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియ వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇకపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగా 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ సిస్టమ్ ద్వారానే జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, గృహ నిర్మాణ పనులు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సహా అన్ని అవసరాల కోసం మాన్యువల్ కూపన్లను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అనుమతి, ప్రతి రవాణా, ప్రతి లావాదేవీ పూర్తిగా ఆన్లైన్ విధానంలోనే జరుగుతుందని, ఇందులో ఎలాంటి మానవ జోక్యం ఉండదని అన్నారు. మండలాల వారీగా ఇసుకకు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా తక్షణమే ఇసుక లభ్యత ఉన్న రీచ్‌లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గుర్తించిన రీచ్‌ల వివరాలు, రవాణా సామర్థ్యం, రోజువారీ సరఫరా వివరాలను సమగ్రంగా ఏడి మైన్స్ కార్యాలయానికి నివేదించాలని సూచించారు. తద్వారా ఇసుక కొరత లేకుండా ప్రజలకు సకాలంలో సరఫరా చేయవచ్చని తెలిపారు. ఈ కొత్త విధానం సమర్థవంతంగా అమలవ్వాలంటే అన్ని స్థాయిల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. తాసిల్దార్లు, ఎంపిడివోలు, ఆర్డీవోలు, పంచాయతీ సెక్రటరీలు సహా జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికారులు ఈ వ్యవస్థపై పూర్తి స్థాయిలో శిక్షణ పొందారని, ఫీల్డ్ స్థాయిలో కూడా పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వలు, ధరల పెంపు వంటి అంశాలపై కఠిన నియంత్రణ చర్యలు అమల్లోకి వస్తాయని హెచ్చరించారు. ఈ ఆన్లైన్ సిస్టమ్ ద్వారా ప్రజలకు పారదర్శకంగా, వేగంగా, నమ్మకంగా, అవినీతి రహితంగా ఇసుక లభ్యత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ విజయవంతమైతే, రాష్ట్రవ్యాప్తంగా ఇదే విధానాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవగాహన సదస్సులో మైనింగ్ అధికారులు, (హైదరాబాద్) ప్రతినిధులు, మండల స్థాయి తహసిల్దార్లు ఎంపిడివోలు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# హత్యకేసులో నిందితులకు జీవిత ఖైదు

తెలంగాణ పత్రిక (జనవరి 22) కొడకండ్ల :

హత్య కేసులో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష ఖరారు అయినట్లు ఎస్ ఐ చింతా రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 9.7.2017 రోజున మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన బూర్గుల ప్రభాకర్ (58)ను అతని భార్య బూర్గుల పూలమ్మ , అతని కుమారులు బూర్గుల మురళి, బూర్గుల శ్రీకాంత్‌లు కలిసి రోకలిబండతో కొట్టి చంపారు . మృతుడి తమ్ముడు బూర్గుల చిన్న బిక్షం ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైం నెంబర్ . 71/2017 యు/ఎస్ 302 ఆర్)డబ్ల్యూ 34 ఐపీసీ నందు అప్పటి కొడకండ్ల ఎస్ఐ యెంబడి సత్యనారాయణ కేసు నమోదు చేశారు కరుణాసాగర్ రెడ్డి సీఐ పాలకుర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి సరైన సాక్ష్యాధారాలతో ముగ్గురు నిందితులపై ఛార్జిషీట్ దాఖలు చేశారు, ప్రస్తుత సీ ఐ పాలకుర్తి వి. జానకిరామ్ రెడ్డి , ప్రస్తుత కొడకండ్ల ఎస్ఐ చింతా రాజు , కోర్టు కానిస్టేబుల్ నరేష్ లు సాక్షులను సరైన విధంగా కోర్టు నందు ప్రవేశపెట్టారు . దాంతో హరిశ్చంద్రప్రసాద్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాధితుల తరపున వాదనలు వినిపించగా, 22 .1 .2026 గురువారం రోజున జనగామ జిల్లా న్యాయస్థానం జడ్జి బి. ప్రతిమ గారు ముగ్గురు నిందితులకి జీవిత ఖైదు మరియు 1000/- జరిమానా విధిస్తూ తుది తీర్పు విలువరించినారు. ఈ సందర్భంగా వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మరియు జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్ పోలీసు సిబ్బందిని అభినందించినారు.

# మిషన్ భగీరథ అధికారులు సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి**
**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జనవరి 22, తెలంగాణ పత్రిక



రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సీఎం కప్ పోటీల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి హౌసింగ్, మిషన్ భగీరథ, డీవైఎస్ఓ, మున్సిపల్ కమిషనర్లతో కలిసి ఇంచార్జి కలెక్టర్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథ అధికారులు సమ్మర్ యాక్షన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామాలు, మున్సిపాలిటీల వారీగా మిషన్ భగీరథ, మున్సిపల్, జిల్లా పంచాయతీ అధికారులు, ఎంపీడీఓలు తమ పరిధిలోని ప్రాంతాల్లో ప్రస్తుతం నీటి సరఫరా, రానున్న వేసవి కాలంలో నీటి సరఫరా అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న ఇతర నీటి వనరుల వివరాలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల్లో ఉన్న ట్యాంకులను ప్రతి నెలా 1,11, 21 వ తేదిల్లో ట్యాంక్ లోని నీటిని పూర్తిగా తీసి వేయాలని, బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు తనిఖీ చేయాలని సూచించారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలో నీటి సరఫరాలో ఇబ్బందులు ఉంటే గుర్తించాలని, ట్యాంక్ ల వద్ద నిచ్చెన ఇతర ఏర్పాట్లు పరిశీలించాలని ఆదేశించారు. వేసవి రాక ముందే అన్ని సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని సూచించారు.

**షెడ్యూల్ ప్రకారం పోటీలు నిర్వహించాలి**

సీఎం కప్ పేరిట గ్రామ స్థాయి నుంచి ప్రతిభ ఉన్న విద్యార్థులు, యువత వెలికి తీసి జాతీయ స్థాయి, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. వివిధ క్రీడ విభాగాల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుంచి షెడ్యూల్ ప్రకారం పోటీలు నిర్వహిస్తుందని వివరించారు. జిల్లాలో మొత్తం 32 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ లెవల్లో ఈ నెల 17 నుంచి 22 వ తేదీ వరకు, మండల, మున్సిపాలిటీ జోనల్ లెవెల్ లో ఈ నెల 28 నుంచి 31వ తేదీ వరకు, జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 5వ తేదీ వరకు, జిల్లాస్థాయిలో ఫిబ్రవరి 9 నుండి 12వ తేదీ వరకు నిర్వహించాలని ఆయా మండలాల ఎంపీడీఓలను ఆదేశించారు. తమ పరిధిలోని గ్రామీణ క్రీడ ప్రాంగణాలను వినియోగించుకోవాలని సూచించారు.

**ప్రతి రోజూ పర్యవేక్షించాలి**

జిల్లాలోని అన్ని మండలాలు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సంబంధిత అధికారులు ప్రతి రోజూ పర్యవేక్షించాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు, మున్సిపల్ కమిషనర్లు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పరిశీలించాలని, లబ్దిదారుల కావాల్సిన ఇటుకలు, ఇతర సామగ్రి వివరాలు అందించాలని సూచించారు. త్వరగా నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని, నిర్మాణాలు పూర్తి అయిన వాటి ఫోటోలు అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. ఈ నెల ఆఖరు వరకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇసుక, మొరం ఇబ్బందులు దూరం అయ్యాయని, కావాల్సిన వారు తమ మండల తహసీల్దార్లను సంప్రదించాలని సూచించారు. గ్రామ పంచాయతీలో నూతన మహిళా సంఘ భవనాల నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ నుంచి రూ. 10 లక్షల నిధులు వస్తాయని, మ్యాచింగ్ గ్రాంట్ కింద సంబందిత గ్రామ పంచాయతీ లేదా మహిళా సంఘాల నిధులు, స్థలము గుర్తించి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు.

**ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు ను సద్వినియోగం చేసుకోవాలి**

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సును సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నిర్వహించే 2025-26 సంవత్సరానికి ఐదు (5) నెలల ఫౌండేషన్ కోర్సును (రాష్ట్రస్థాయి అన్ని పోటీ పరీక్షలతో పాటుగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు బ్యాంకింగ్, ఆర్.ఆర్ బీ, ఎస్.ఎస్.సీ అన్ని ఇతర పోటీ పరీక్షలు), భోజన వసతి సౌకర్యాలతో పాటు స్టడీ మెటీరియల్స్ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాకు చెందిన అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ స్త్రీ/పురుష అభ్యర్థుల నుంచి ఆన్లైన్లో http://tsstudycircle.co.in ఈ నెల 30-01-2026 వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు డైరెక్టర్ స్టడీ సర్కిల్ ఫోన్ నెంబర్ 83413 87700లో సంప్రదించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ గీత, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, డీవైఎస్ఓ రాందాస్, మిషన్ భగిరథ ఈఈలు అన్వర్, సుమలత, హౌసింగ్ పీడీ శంకర్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు ఉన్నారు.

# రాజపురం లో 'టీబీ ముక్త భారత్ అభియాన్' వైద్య శిబిరం

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 22, తెలంగాణ పత్రిక.





భారతదేశాన్ని క్షయ రహితంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'టీబీ ముక్త భారత్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా, అన్నపురెడ్డిపల్లి మండలం రాజపురం -నరసాపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ ఉప సర్పంచ్ నరసారెడ్డి ప్రారంభించారు.

**మొబైల్ ఎక్స్-రే ద్వారా పరీక్షలు:**

ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ఈ శిబిరం కొనసాగింది. అత్యాధునిక మొబైల్ ఎక్స్-రే మెషిన్ ద్వారా పంచాయతీ పరిధిలో మొత్తం 96మందికి ఎక్స్-రే పరీక్షలు నిర్వహించగా, అందులో 12మందిని ప్రాథమికంగా టీబీ అనుమానిత కేసులుగా గుర్తించినట్లు డాక్టర్ ప్రియాంక తెలిపారు.

**టీబీ ప్రధాన లక్షణాలు ఇవే:**

ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ప్రజలు ఈ క్రింది లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు:

-రెండు వారాలకు పైగా తగ్గని దగ్గు.
-సాయంత్రం వేళల్లో స్వల్పంగా జ్వరం రావడం.
-ఆకలి తగ్గడం మరియు బరువు తగ్గడం.
-రాత్రిపూట చెమటలు పట్టడం.
-దగ్గినప్పుడు కళ్ళెలో రక్తం పడటం లేదా ఛాతిలో నొప్పి రావడం.

తదుపరి చికిత్స:

అనుమానిత లక్షణాలు ఉన్న వారికి కళ్ళె మరియు రక్త పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం తరపున ఉచితంగా చికిత్స, మందులు అందజేస్తామని ఆమె పేర్కొన్నారు. నిక్షయ్ పోర్టల్ ద్వారా రోగులకు పోషకాహారం కోసం ప్రభుత్వం ప్రతి నెలా రూ. 1000 ఆర్థిక సహాయం కూడా అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ నరసారెడ్డి , డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది పి హెచ్ ఎన్ ఎస్తేర్ రాణి, జయలక్ష్మి, హెచ్ ఎస్ ప్రకాశరావు, మొబైల్ ఎక్స్ రే టెక్నిసియన్ సాయి కృష్ణ ఏ ఎన్ ఎం లు వాణి. పుష్ప రాజ్యం మరియు ఆశా కార్యకర్తలు రమాదేవి, స్వరూప సుభద్ర, ఉమా పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డు ఆవిష్కరించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ ప్రతినిధి జనవరి 22(తెలంగాణ పత్రిక)




జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎన్నికల ఇంచార్జ్ దేవీప్రసాద్ డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ మాజి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తం & ముఖ్య నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన బీఆర్ఎస్ పాలన కాలంలో జహీరాబాద్ పట్టణంలో జరిగిన అభివృద్ధి మీ ముందే ఉందని , అభివృద్ధి అనేది ఒక రోజు జరిగేది కాదని, అది నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి వార్డులో సగటున రూ.కోట్ల వరకు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు తెలిపారు ముఖ్యంగా కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేశారు అసాధ్యమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందని విమర్శించారు "ఎన్ని అబద్దాలు చెప్పినా ప్రజలు నమ్ముతారు" అని రేవంత్ రెడ్డి బహిరంగంగానే చెప్పిన విషయం ప్రజలకు గుర్తుండాలన్నారు. అబద్ధాలకు అంబాసిడర్గా రేవంత్ రెడ్డి మారారని తీవ్రంగా మండిపడ్డారు రేవంత్ రెడ్డి పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, అబద్ధపు హామీలతోనే ఇప్పుడు మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ వెళ్తోందని ఆరోపించారు రేవంత్ రెడ్డి నోటి దుర్భాష భరించలేనిదిగా మారిందని, నోటికి మొక్కాలి అన్న స్థాయికి వెళ్లిందన్నారు. ప్రతి ఇంటికి, ప్రతి గడపకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ కాంగ్రెస్ బాకీ కార్డులు' పంపిణీ చేస్తామని ప్రకటించారు ఈ ఎన్నికల్లో 37 వార్డుల బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు 6 నెలల్లో అభివృద్ధి లేకుండా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు గార్లలపై విమర్శలే రేవంత్ మాటల వల్ల పిల్లలు చెడిపోతారని టీవీ చూడనివ్వని తల్లిదండ్రులు అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తల సమన్వయంతో రానున్న ఎన్నికల్లో పట్టణంపై గులాబీ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం,మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, ఆర్ సుభాష్ ,గడ్డం జనార్ధన్, మహిళ పట్టణ అధ్యక్షురాలు మంజుల, అనుషమ్మ, వెంకట్,విశ్వేశ్వర్, బరూర్ దత్త్రాత్రి , వెంకట్ సాగర్, నసీర్,ఇబ్రహీం, తదితరులు పాల్గొన్నారు

## నిరంతరం సాధన చేస్తే సాధ్యం కానిది లేదు

**-ఆర్డీవో శ్రీదేవి**



చండూరు తెలంగాణ పత్రిక జనవరి 22

విద్యార్థి నిరంతరము సాధన చేస్తూ చదివితే సాధించలేనిది ఏదీ ఉండదని చండూరు ఆర్డీవో శ్రీదేవి అన్నారు. గురువారం చండూరు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ చైర్మన్ చెల్లం పాండురంగారావు ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేస్తూ కష్టపడి చదవాలని పేర్కొన్నారు. ఆర్డీవో శ్రీదేవి, యాదగిరిరావు చేతుల మీదుగా స్టడీ మెటీరియల్ పంపిణీ జరిగింది. న్యాయవాది బొమ్మరబోయిన వెంకన్న (పాటల వెంకన్న) ప్రేరణాత్మక గీతాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.మండల సిపిఐ ప్రధాన కార్యదర్శి నలపరాజు సతీష్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ శేఖర్, చండూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులుఏ. కోటీశ్వర్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విజయ లక్ష్మి, గంట వెంకన్న, సైదులు,సుధీర్ బాబు, కె, వెంకట్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి మాట్లాడుతూ

**-ముందుగా సభాధ్యక్షులు**
**-మన మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి**





తెలంగాణ పత్రిక జనవరి 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి ముదుసు జాకబ్ ప్రతాప్ కి మీడియా ఇన్చార్జి యోనా కి ప్రత్యేక ధన్యవాదములు ఈరోజు ఖమ్మం కార్పొరేషన్ లో అల్లిపురం గ్రామంలోని మాల మహానాడు ఖమ్మం జిల్లా నాయకులు పాల్గొనడం జరిగింది ఈరోజు అల్లిపురం గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేపడుతున్నామని కొన్ని రోజులుగా పత్రికలో అనేక వార్తలు వస్తున్న సందర్భంలో భూములు దేవాలయం నిర్మాణానికి కేటాయించడం విషయంలో అల్లిపురం గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేపట్టడం అభినందనీయం కానీ దేవాలయం నిర్మాణం పేరుతో దళితులు భూములు గుంజుకోవడం సరి అయిన నిర్ణయం కాదు ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు డివిజన్ కార్పొరేటర్ ఇద్దరు పెద్ద మనసు చేసుకొని దళితులు వ్యవసాయ చేసుకొని కుటుంబం పోషించుకుంటున్న దళితుల భూములను తీసుకోవడం ఇది చాలా అన్యాయమని దీని మీద పునరాలోచించి మాల, మాదిగ రైతులకు న్యాయం జరిగే విధంగా మంత్రి తుమ్మల డివిజన్ కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి పేద దళితులకు న్యాయం జరిగే విధంగా పాటుపడాలని దీని మీద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పునరాలోచించి దళితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానుకొర్లపాటి చిరంజీవి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అందరికీ ధన్యవాదములు

# వీరశైవ లింగ బలిజ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



నంగునూరు, జనవరి 22(తెలంగాణ పత్రిక):

వీరశైవ లింగ బలిజ సంఘం మండల కార్యవర్గ సమావేశం నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం నిర్వహించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో జరిగిన ఈ ఎన్నికల్లో మండల గౌరవ అధ్యక్షునిగా కిర్ని శ్రీనివాస్, అధ్యక్షునిగా కిర్ని రాజు, ఉపాధ్యక్షునిగా కిర్ని ఆంజనేయులు, కార్యదర్శిగా కిర్ని చరణ్ కుమార్ సహాయ కార్యదర్శిగా పడిగశెట్టి ఆంజనేయులు, కోశాధికారిగా కిర్ని మహేశ్, కార్యవర్గ సభ్యులుగా కె.భూపాని, కె.నవీన్ కుమార్, కె.కాశీ విశ్వనాథ్, కె.నాగరాజు, కె. భాస్కర్, కె.శ్రావణ్, కె.ఆంజనేయులు, ఎస్.సిద్ధులు, కె.శివకుమార్, కె.శ్రీతన్, కె.శివప్రసాద్, బి.శివప్రసాద్, బి. నాగరాజు, కె.సుధీర్ పి.శేఖర్, పి.శ్రీను, పి.నాగేందర్ ఎన్నికయ్యారు.

# మండలంలో విద్యార్థులకు ప్రతిభ పరీక్ష 420 విద్యార్థులు హాజరు

## -జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ ఆధ్వర్యంలో



భిక్కనూరు,జనవరి 22 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు పట్టణ కేంద్రంలో గల ఎస్ వి ఫంక్షన్ హాల్లో గురువారం మండలంలోని పదవతరగతి విద్యార్థిని, విద్యార్థులకు మండల స్థాయి ప్రతిభ పరీక్ష ఘనంగా నిర్వహించారు, క్రైమ్ ఫ్రీ ఇండియా యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పరీక్షకు మండలంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల నుండి సుమారు 420 విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో హాజరయ్యారు, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఛానల్ నిర్వాహకులు జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ తెలిపారు, ఈ క్రమంలో మల్లేష్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులతో పాటు, మండల స్థాయిలో టాప్ లో నిలిచిన వారిని ప్రత్యేకంగా సత్కరిస్తామని వెల్లడించారు, ఎంపికైన విద్యార్థులను హైదరాబాదులోని ఎన్,ఆర్,ఎస్,సి. విజ్ఞాన ప్రదర్శనకు, అలాగే జీడిమెట్ల లోని ఆజాద్ ఇంజనీరింగ్ (బోయింగ్ ఇంజన్ తయారీ సంస్థ) సందర్శనకు తీసుకెళ్లనున్నట్లు వివరించారు, భవిష్యత్తులోను వీరి చదువులకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు, గత ఏడాది కూడా ప్రతిభ చూపిన ఆరుగురు విద్యార్థులను బెంగళూరుకు విమానంలో తీసుకెళ్లి, అక్కడ విశ్వేశ్వరయ్య విజ్ఞాన కేంద్రం వంటి ప్రాంతాలను చూపించి వారిలో స్ఫూర్తి నింపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రాజగంగారెడ్డి, భిక్కనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీరామ్ వెంకటేష్, జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గడ్డం మల్లేష్ గారి క్లాస్ మెంట్స్, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని,విద్యార్థులను అభినందించారు.

# నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

## -ఉప్పల ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) జనవరి 22

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని గుబ్బ నరేందర్ తండ్రి నరసయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడంతో స్థానిక బీఆర?స్ పార్టీ నాయకుల ద్వారా బీఆర?స్ పార్టీ నేత, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి ఇంటి నిర్మాణం స్లాబ్ కి సరిపడ సిమెంట్ స్టీల్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబసభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతంగా ఎదగాలి

## -శిగ భారత్వాజ్ గౌడ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

ఆదిభట్ల జనవరి 22 (తెలంగాణ పత్రిక ):-








అమెరికాలో ఎమ్మెస్ చదువుతున్న శిగ భారత్వాజ్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని,ఆయన తల్లిదండ్రులు శిగ విజయలక్ష్మి,వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కొంగరకలాన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ,ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం జరిగింది.1వ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న 71 మంది విద్యార్థులకు నోట్ బుక్స్ ,పెన్నులు, పెన్సిళ్లు, వాటర్ బాటిళ్ల పంపిణీ చేయగా, అంగన్వాడి విద్యార్థులకు వాటర్ బాటిళ్ల అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరపల్లి భాగ్యమ్మ,శిగ జంగమ్మ హాజరై మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అమెరికాలో ఎమ్మెస్ చదువుతున్న శిగ భారత్వాజ్ గౌడ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని స్వగ్రామ పాఠశాల విద్యార్థులకు సహాయం చేయడం అభినందనీయమని వారు ప్రశంసించారు. మాజీ గ్రామపంచాయతీ సభ్యుడు ఉడతల వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ శిగ భారత్వాజ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలిగి ఉన్నత స్థాయికి చేరాలని దీవించారు. విద్యార్థులు కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, అడ్వకేట్ వంటి ఉన్నత చదువులు చదివి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు .ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శిగ భారత్వాజ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉడుగుల ప్రభాకర్ గౌడ్,కాకి శ్రీకాంత్ ముదిరాజు,నాయిని నిరంజన్ గౌడ్, ఉడుగుల మధుసూదన్ గౌడ్, శిగ రాజు గౌడ్, నరసింహ గౌడ్, గణేష్ గౌడ్, రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు రాములు, మాధవి, అంగన్వాడీ టీచర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఎలక్ట్రిసిటీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ





**సంగారెడ్డి జనవరి 22 తెలంగాణ పత్రిక న్యూస్...**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రిసిటీ బోర్డు ఆధ్వర్యంలో ఉద్యోగస్తులు, మరియు కాంట్రాక్టు, నాన్ కాంట్రాక్ట్ ఉద్యోగస్తులందరూ (ఐ ఎన్ టి యు సి) ఆధ్వర్యంలో భారీని నిరసనకార్యక్రమం అందరూ ఉద్యోగస్తులు పాల్గొన్నారు. పై అధికారుల ఒత్తిడి వల్ల పనిభారం పెరగడం వల్ల పై అధికారుల ఒత్తిడి ఎక్కువ కావడం వల్ల మేము ఈ యొక్క నిరసన కార్యక్రమానికి దిగడం జరిగినదని వారు తెలిపారు. ఇలాంటి సందర్భంలో రాత్రి పగలు అనకుండా పనిచేస్తున్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్లు కానీ ఫీల్డ్ అధికారులు కానీ ఎలక్ట్రిసిటీ బోర్డ్ లో పనిచేస్తున్న ఉద్యోగులు గాని పనిచేయకుండా ఉంటున్నారని వారిపై మండిపడుతున్న పై అధికారులకు నిరసన తెలుపడం జరిగినది. ఎల్లప్పుడూ పని దినాల్లో ఎప్పుడూ పనిచేసిన పని చేయలేదు అనడం సరికాదనడం ఎంతవరకు సమంజసం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఐ ఎన్ టి యు సి ప్రెసిడెంట్ అయినటువంటి ఆయన మాట్లాడుతూ ఉద్యోగస్తుల భద్రత వారి యొక్క అనుచిత వ్యాఖ్యలకు నిదర్శనమని అలాంటప్పుడు కరెంటు చాలా ప్రమాదమైన విషయం కాబట్టి ఆచూతూచి అడుగులేస్తూ పనిచేయాలని ఆయన సూచించారు ఉద్యోగస్తులను వేధిస్తే ఊరుకునేది లేదని లేదంటే మేము కూడా వచ్చి పనిచేసే ప్రసక్తి ఉంటుందని ఆయన తెలిపారు. పై అధికారులు పని చెబుతారు కానీ వాళ్లు మాత్రం ఏం పని చేయలేరు ఒక ఫీల్డ్ కూడా చేయలేని పై అధికారులు మరియు క్రింది స్థాయి ఉద్యోగస్తులను వేధించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రతివారికి ఒక పద్ధతి ఉంటుంది కాబట్టి పద్ధతి ప్రకారం చేసుకోవాలి ఆ యొక్క రూలింగ్ మోడలింగ్ ప్రకారం చేస్తేనే ఆ యొక్క పనికి స్వార్థకత ఉంటుందని తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్కరూ పని చేస్తారు వారిని వేదించడం తప్పు అని ఆయన చెప్పారు ఇకనుంచి ఎవరూ తప్పు చేయకుండా ఉండండి ఎవరు పనులు వాళ్ళు చేసుకోవాలని సూచించారు. పై అధికారులు ఎవరైనా వేధిస్తే తమకు ఫిర్యాదు చేస్తే మేమే సర్ది చెప్పి వారికి ఉన్నటువంటి అనుభవం ఏమిటి వారు చేస్తున్నటువంటి పని ఏమిటి అని ప్రశ్నించగలిగే శక్తి మాకు ఉందని ఆయన తెలియజేయడం జరిగినది. అందరూ ఒకే తరం ఒకే ఉద్యోగం కాబట్టి అందరూ ఒకే విధంగా పని చేయడం నేర్చుకోవాలి అలవర్చుకోవాలని ఆయన తెలియజేశారు.

# వైద్యుడు నిర్లక్ష్యానికి వృద్ధుడు బలి

**కామారెడ్డి, జనవరి 22,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

వైద్యుని నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. ఆస్పత్రికి వచ్చిన పేషెంట్ ఫైల్ వైద్యుడి నిర్లక్ష్యంతో తారుమారు కాగా ఇతరులు వాడాల్సిన మందు తాను వాడగా అవి వికటించి ఓ వృద్ధుడు మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన కామారెడ్డి పట్టణంలో చోటు చేసుకోగా ఈ ఘటనలో ఆస్పత్రి వైద్యుడు, సిబ్బందిపై కేసు నమోదైనట్టు కామారెడ్డి సీఐ నరహరి తెలిపారు.దోమకొండ మండలం సంగమేశ్వర్కు చెందిన సీఐ కథనం ప్రకారం దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామానికి చెందిన బాలరాజు (70) మూడేళ్ళుగా కిడ్నీ ఫెయిలై నరాల బలహీనత, బీపీ సమస్యలతో బాధపడుతున్నాడు. అప్పటినుంచి రెగ్యులర్గా కామారెడ్డి పట్టణంలోని గీరెడ్డి రవీందర్ రెడ్డి హాస్పిటల్లో చికిత్స తీసుకుంటున్నాడు. ఎప్పటిలాగే ఈనెల 17న ఆస్పత్రికి వచ్చిన బాలరాజు తన ఫైల్ తీసుకుని ఓపీ చూస్తున్న డా.నవీన్ వద్దకు వెళ్లగా ఆయన డా.రవీందర్ రెడ్డి దగ్గరికి తీసుకుని వెళ్లగా ఆయన మందులు రాసివ్వడంతో వాటిని తీసుకుని ఇంటికెళ్లాడు. అప్పటి నుంచి బాలరాజు ఆరోగ్యం క్షీణిస్తూ వస్తోంది. మంగళవారం దోమకొండ ప్రభుత్వ ఆసుపత్రికి ఆసుపత్రికి తీసుకువచ్చారు బాల్రాజ్ ఫైల్ చూసిన వైద్యులు పొరపాటున ఫైలు మారిందని ఈ మందులు బాలరాజు వాడాల్సినవి కావని షుగర్ లెవెల్ పూర్తిగా తగ్గిందని మారిపోయిన ఫైల్ ను తిరిగి ఇచ్చారు అయితే మందులు తీసుకొని ఇంటికి వెళ్లి వేసుకున్న తర్వాత రాత్రి 12 గంటలకు బాలరాజు ఆరోగ్యం క్షమించింది తీసుకువచ్చి అడ్మిట్ చేశారు రాత్రి ఒంటిగంటకు బాలరాజు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు ఫైలు మార్చి వృద్ధుని మృతికి కారణమైన ఆసుపత్రి వైద్యులు సిబ్బందిపై పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు దీంతో పోలీసులు వైద్యులు రవీందర్ రెడ్డి నవీన్ రిసెప్షన్ లిస్టు రక్షితపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు

# తిమ్మాపూర్ క్లస్టర్ లో సీఎం కప్ పోటీలను ప్రారంభించిన సర్పంచ్

**(తెలంగాణ పత్రిక) కరీంనగర్ జనవరి 22**





తిమ్మాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల?ండి కాలనీలో,మహాత్మా నగర్ క్లస్టర్ లో సీఎం కప్ క్రీడా పోటీలను స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్ ప్రారంభించారు.రెండు గ్రామ పంచాయతీలకు చెందిన సుమారు 20 మంది క్రీడాకారులు హాజరై కబడ్డీ, కోకో, వాలీబాల్, అథ్లెటిక్స్ ఆడారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి దోహదపడతాయని భవిష్యత్తులో క్రీడాకారులు మంచి స్థానంలో ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయురాలు షమీం నాజ్, పిడి బన్సీలాల్, ఉపాధ్యాయ బృందం పరాంకుశం శ్రీనివాస్, ముంతాజ్ ఫాతిమా, భాస్కర్ రెడ్డి, జాహీదా బేగం, మురళీకృష్ణ, అరుణా దేవి, సునీత దేవి, విజయ దేవి, సంపత్,నరోత్తములు పాల్గొన్నారు.

# నూతనంగా గెలుపొందిన సర్పంచులకు సన్మానం

## -అందరి సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి -ఎంపీడీవో విగ్నేశ్వర్

**వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 22 (తెలంగాణ పత్రిక):**





మాసాయిపేట మండల పరిధిలో 13 గ్రామపంచాయతీలో నూతనంగా గెలుపొందిన సర్పంచులు ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ సెక్రెటరీ అన్ని శాఖల అధికారుల తో మాసాయిపేట మండల కేంద్రంలో రైతు వేదికలో స్పెషలాధికారి యాదయ్య అధ్యక్షతన ఎంపీడీవో విజ్ఞేశ్వర ఆధ్వర్యంలో నూతనంగా గెలుపొందిన సర్పంచులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు అన్ని శాఖల అధికారులతో సర్పంచ్లతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజ్ఞేశ్వర మాట్లాడారు. అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు అధికారుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గత 20 24 నుండి 2026 వరకు నిధులు మంజూరు అవుతున్నాయని ఆయా గ్రామాల్లో పెండింగ్ పనులను పూర్తి చేసి ఇక ముందు జరగబోయే అభివృద్ధి పనులకు సమయత్వం కావాలని సూచించారు. సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మాసాయిపేట సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడారు. ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధుల మైన సర్పంచులం ప్రజలకు అందుబాటులో ఉండి వారి వారి సమస్యలను తీరుస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.

# బోధన్ లో స్కూల్ బస్సుకు ప్రమాదం



**తెలంగాణ దినపత్రిక జనవరి 22. బోధన్ మండలం:**

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని చెక్కి తలాబ్ వద్ద గురువారం సాయంత్రం విద్యార్థులను ఇండ్లకు చేర్చేందుకు వెళ్తుండంగా శ్రీసాయి ప్రసన్న హై స్కూల్ చెందిన బస్సు అదుపు తప్పి పక్కనే ఉన్న కాలువలోకి దూసుకెళ్లి చిక్కుకొని ఒక పక్క ఒరిగింది. బస్సు గానుక బోల్తా పడి ఉంటే పెద్ద ప్రమాదం జరిగే ఉండేదంటున్నారు స్థానికులు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో పాఠశాల విద్యార్థులు ఉన్నప్పటికీ, అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. స్థానికులు ప్రమాద స్థలాన్ని వెంటనే గమనించి బస్సులో ఉన్న పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అనుభవం లేని డ్రైవర్లతో బస్సును నడిపిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం మడుతున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎ

# అతి గతి లేని ఎంపీడీఓ కార్యాలయం. ఎంపీడీఓ ని వెంటనే నియమించాలి.

## -బిజెపి మండల అధ్యక్షులు తదుక వినయ్ గౌడ్.



**నల్లబెల్లి జనవరి 22 తెలంగాణ పత్రిక**

నల్లబెల్లి మండల కేంద్రంలోఎంపీడీఓ లేక అతి గతి లేని కార్యాలయంగా మారిందని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అన్నారు.గురువారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వినయ్ గౌడ్ మాట్లాడుతూ... 31-12-2025 నుండి నేటి వరకు 23 రోజుల నుండి ఎంపీడీఓ లేక పనులు అన్ని కుంట పడుతున్నాయని,పలు అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతుందన్నారు.కార్యాలయంలో అధికారులులేక ప్రజలు సమస్యలు ఎవరికీ చెప్పాలో తెలియక ఇబ్బందిలకు గురవుతున్నారని అన్నారు.కావున జిల్లా కలెక్టర్ ,సిఓ స్పదించి వెంటనే ఇంచార్జ్ ఎంపీడీఓ నియమించాలి కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు ,మండల ఉపాధ్యక్షుడు బత్తిని కుమారస్వామి ,సీనియర్ నాయకులు బచ్చు వెంకటేశ్వర్ రావు ,వల్లే పర్వాతలు ,బోట్ల ప్రతాప్ , మండల కార్యదర్శులు బూర కృష్ణ ,ఓదెల అశోక్ ,మండల నాయకులు నాగిరెడ్డి రాజిరెడ్డి ,ఊటుకూరి చిరంజీవి ,నాగపూరి సాగర్ ,కొలిపాక దేవేందర్ ,కొనుకటి మధుకర్ ,చెంచు వినయ్ పాల్గొన్నారు.

# పెద్దమ్మ అటవీ ప్రాంతంలో రోడ్డు ప్రమాదం మహిళకు గాయాలు



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 22**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం పెద్దమ్మ అటవీ ప్రాంతంలో దోమకొండ గ్రామానికి చెందిన భార్యాభర్తలు ద్విచక్ర వాహనంపై సిరిసిల్ల కామారెడ్డి ప్రధాన రహదారిపై వెళ్తుండగా ఓ మహిళ ద్విచక్ర వాహనంపై నుంచి అదుపుతప్పి కింద పడిపోవడంతో అటుగా వెళుతున్న వారు 108 ఫోన్ ద్వారా సమాచారం అందించి క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## ఎల్కపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమి పూజ



వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 23 (తెలంగాణ పత్రిక): మండల పరిధి ఎల్కపల్లి గ్రామం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటై గత పంచాయతీ ఎన్నికల్లో అదే గ్రామానికి చెందిన పావని శివలింగం సర్పంచ్ గా గెలపొంది కార్యాలయం లేక పంచాయతీ కార్యాలయాన్ని ఒక సెటర్లో ఏర్పాటు చేసుకొని పాలకవర్గంతో గ్రామ కార్యకలాపాల నిర్వహిస్తున్న క్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కృషితో ఎలుక పల్లి గ్రామానికి నూతన గ్రామపంచాయతీ కార్యాలయం మంజూరైనట్లు కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఎల్కపల్లి గ్రామంలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ పావని శివలింగం సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మంగళపూర్తి సర్పంచ్ రామకృష్ణారావు కాంగ్రెస్ నాయకులు తలారి మల్లేష్ కృష్ణ గౌడ్ కృష్ణ నంబూద్రి గుప్తా గ్రామస్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడారు ఏ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం లేని చోట నూతన గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అందరి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.

## దోమకొండలో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి స్థల సర్వే

కామారెడ్డి ,జనవరి 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా డీసీహెచ్?ఎస్ విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో దోమకొండ మండల కేంద్రంలో నిర్మించనున్న50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి కోసం గురువారం స్థల సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్, మండలజ రెవెన్యూ అధికారులు సహా ఇతర మండల అధికారులు పాల్గొన్నారు. ఆసుపత్రి డిఈ అరవింద్ హాజరై నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలను పరిశీలించారు. భవిష్యత్?లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ సర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తిర్మల్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్?తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన సాగు పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు

డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో....

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 22.



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలంలో గ్రామ చావిడి వద్ద డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు డిప్యూటీ మేనేజర్ వీరస్వామి, కమ్యూనిటీ ప్రశాంత్ ఫణింద్ర మహేష్ లక్ష్మణ్ పాల్గొని వరి పంటలో ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... డ్రం సీడర్ వాడకంతో నేరుగా వరి విత్తడం, తడి–పొడి పద్ధతితో నీటి యాజమాన్యం వంటి ఉపయోగాల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు. ఈ ఆధునిక పద్ధతుల ద్వారా: పెట్టుబడి భారం తగ్గడం కూలీల ఖర్చు సుమారుగా 8,000 వరకూ ఆదా కావడం సాగు సమయంలో సమయమంతా ఆదా కావడం, పద్ధతిలో నీటి వినియోగం నియంత్రణలో ఉండడం వంటి ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు. వాతావరణాన్నీ కాపాడడం, వరి పొలం లో విషవాయువులను తగ్గించడం.భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు, మందుల వినియోగం తగ్గించుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని చెప్పారు. మెట్ట మరియు దుక్కి భూముల్లో ఈ పద్ధతులు అనుసరిస్తే, సమయం ఆదా కావడంతో పాటు చీడపీడల నివారణ కూడా సులభంగా చేయవచ్చని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అధికారులు వీరాస్వామి డిప్యూటీ మేనేజర్, కమ్యూనిటీ ఫెసిలిటేటర్ ప్రశాంత్ , ఫణీంద్ర , మహేష్,లక్ష్మణ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అందమైన చేతిరాత అందరికీ సాధ్యమే






–ప్రముఖ చేతి రాత నిపుణుడు ఏజాస్ అహ్మద్

వెల్దుర్తిమండల ప్రతినిధి,జనవరి 22 (తెలంగాణ పత్రిక): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదివే విద్యార్థిని విద్యార్థులకు అందమైన చేతిరాత ఎలా రాయాలో ప్రముఖ చేతిరాత నిపుణుడు సిద్దిపేట వాస్తవ్యులు ఎజాస్ అహ్మద్ గురువారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగానే ఏజాస్ అహ్మద్ మాట్లాడుతూ రాత బాగుంటే మనుగడ కూడా బావుంటుందని తలరాతను మార్చడం కష్టం కావచ్చు కానీ చేతిరాతను మార్చుకోవడం సులభతరమే అన్నారు. చదవడం ఎంత ముఖ్యమో తప్పులు లేకుండా రాయడం కూడా అంతే ముఖ్యమని అన్నారు. సులభ పద్ధతులలో అందమైన చేతిరాత నేర్పేందుకు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని అన్నారు. తనపై తనకు నమ్మకం ఏర్పడడానికి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడానికి చేతిరాత చేయూతనిస్తుందని తెలియజేశారు. విద్యార్థులకు నిర్మాణాత్మకంగా ఆలోచింపజేస్తుంది, స్వీయ క్రమశిక్షణ పెంపొందింపజేస్తుంది అందుకే పిల్లలకు విద్యార్థి దశలోనే అందంగా రాయడం నేర్పించడం అవసరం అని అన్నారు. తెలుగుతో పాటు హిందీ ఆంగ్ల భాషను కూడా ఎలా అందమైన దస్తూరి తో రాయాలో ఏజాస్ అహ్మద్ విద్యార్థులు ఉద్దేశించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మండల విద్యాధికారి సీతారాం ఉపాధ్యాయులు వెంకటస్వామి నవనీత శ్రీనివాస్ నరసింహారెడ్డి పద్మజ అమూల్య అర్చన తోపాటు మరి కొంతమంది ఉన్నారు.

# ట్రాఫిక్ నియమాలను పాటించడం మనందరి బాధ్యత







–త్రీ టౌన్ పోలీసుల ఏర్పాటు చేసిన ఏరియు–ఏలీవ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సాంబశివరావు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 22

కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతు బజార్ వద్ద రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతిష్టాత్మకంగా పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టిన ఎరివ్యూ–ఏలివ్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గౌరవ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పట్టణ స్థానికులు, వ్యాపారస్తులు, ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను పాటించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రత్యేక రోడ్డు ప్రమాదాలకు గురై చాలామంది తమ ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పోలీసు వారు తీసుకునే చర్యలకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు.ప్రజల ప్రాణాలను కాపాడటంలో భాగంగానే నిత్యం పోలీసులు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించే విధంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించి ప్రయాణించటం వలన ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఎరివ్యూ–వేల్యూ అనే కార్యక్రమంతో ప్రతిష్టాత్మకంగా కేవలంరోడ్డుప్రమాదాలను అరికట్టడం కోసం పోలీసులు శ్రమించడం హర్షనీయమని కొనియాడారు ప్రజల భద్రత, సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తున్న పోలీస్ శాఖకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం టూ టౌన్ సిఐ ప్రతాప్, 3టౌన్ సీఐ శివప్రసాద్,లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్, ఎస్సై విజయ కుమారి,తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో అయోధ్య ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు





తెలంగాణ దినపత్రిక జనవరి 22. సాలూరు మండలం: సాలూర మండల కేంద్రంలోని సాలూర గ్రామంలో హనుమాన్ మందిరంలో అయోధ్య రామ మందిరం ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీరాముని నామ జపాలు జపించారు ప్రత్యేక పూజలు ప్రార్థనలు అంగరంగ వైభవంగా శ్రీరాముని యొక్క దర్శనాన్ని సేవించి ఘనంగా పూజలు నిర్వహించారు. సాలూర హనుమాన్ మందిరంలో అయోధ్య బాల రాముని ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా శ్రీరామ సేవాసమితి సాలురా వారి ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోక్కమ్ లావణ్య రవి, మిద్దెల రాజు, ముట్టన్ ప్రకాష్, శ్రీకాంత్ పటేల్ ,వడ్ల దత్తురాం, శివరాజ్, భాస్కర్లు, మంచల్ రవి, సంగు, పూజారి నరేష్ పంతులు గ్రామ పెద్దలు గ్రామస్తులు యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# 45వ డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా బిజెపిలోకి న్యాలకొండ కల్పన

–చురుకైన నాయకత్వంతో గెలుపే ధ్యేయంగా అడుగులు.

కరీంనగర్ టౌన్,జనవరి22(తెలంగాణ పత్రిక)



గత పదేళ్లుగా ప్రజాసేవలో నిరంతరం చురుగ్గా పనిచేస్తూ, ప్రజల సమస్యలపై పోరాడుతున్న సామాజిక కార్యకర్త న్యాలకొండ కల్పన బుధవారం భారతీయ జనతా పార్టీ లో చేరారు. 45వ డివిజన్?ను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో, బిజెపి సిద్ధాంతాలు, కార్యక్రమాలకు ఆకర్షితులై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వెల్లడించారు. గత పది సంవత్సరాలుగా బిఆర?స్ పార్టీలో కొనసాగుతూ నియోజకవర్గ స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం కల్పనకు ఉంది. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఆమెకు డివిజన్?లో ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. ఈ సందర్భంగా న్యాలకొండ కల్పన మాట్లాడుతూ, "బిజెపి పార్టీ నాకు అవకాశం ఇస్తే 45వ డివిజన్?లో కమలం జెండా ఎగురవేసి నా సత్తా చాటుకుంటాను. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాను" అని ధీమా వ్యక్తం చేశారు. తన చురుకైన నాయకత్వంతో ఇప్పటికే ప్రజల్లోకి విస్తృతంగా చేరుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడకముందే డివిజన్?లో రెండు సార్లు పాదయాత్రలు పూర్తి చేసి ప్రజల నాడిని పట్టుకున్నట్లు సమాచారం. సుమారు 500 కుటుంబాలతో ప్రత్యేక వాట్సాప్ గ్రూప్?ను ఏర్పాటు చేసి, వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కార దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయంలో అన్ని పార్టీల కంటే ముందంజలో ఉన్నారని స్థానికులు చెబుతున్నారు.

ప్రజల మద్దతు:

డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేసే నాయకురాలిగా న్యాలకొండ కల్పనకు ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. ఆమె బిజెపి టికెట్?పై పోటీ చేస్తే విజయం సాధించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని స్థానిక ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. 45వ డివిజన్ భవిష్యత్తు మారాలంటే కల్పన లాంటి చురుకైన, ప్రజల మధ్య ఉండే నాయకత్వం అవసరమని అభిప్రాయపడుతున్నారు.

# ఆదివాసీ ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది





-కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడ్పులగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రాంలో పాల్గొన్న

-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జనవరి 22

కొమరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏడ్పులగూడెం ఆదివాసీ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,ఇల్లందు సీఐ సురేష్,టేకులపల్లి సీఐ సత్యనారాయణ,గుండాల సీఐ తిరుపతి,ఎస్సైలు రాజేందర్,రవూఫ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ఆదివాసీల సంక్షేమం,అభివృద్ధి కోసం పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఆదివాసీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత,పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు.మత్తు పదార్థాల వినియోగం,రోడ్డు ప్రమాదాలు,సైబర్ క్రైమ్స్,పోక్సో కేసుల గురించి గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నిత్యం హెల్మెట్ ధరించి మాత్రమే ద్విచక్ర వాహనాలను నడపాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని కోరారు.అనంతరం ఎస్పీ చేతుల మీదుగా అక్కడ నివసించే 100 కుటుంబాల వారికి హెల్మెట్లు,దుప్పట్లు పంపిణీ చేశారు.పిల్లలకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు.అనంతరం గ్రామంలోని యువతకు ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంటును ఎస్పీ ప్రారంభించారు. అనంతరం కొమరారం పోలీస్ స్టేషన్ ను సందర్శించి అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అక్కడ విధులలో ఉండే

# ఆన్లైన్ పెట్టుబడులపై అవగాహన

-ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం రోజున బాంబే స్టాక్ చేంజ్ ఎస్ వి వెల్త్ పార్ట్నర్స్ వారి సౌజన్యంతో, కామర్స్ డిపార్ట్మెంట్ విభాగ అధ్యాపకులు మనోహర్, మహేష్, జగన్నాథం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయలక్ష్మి అధ్యక్షతన ఆన్లైన్లో ముఖ్య వక్తలుగా అనిత షేర్ మార్కెట్లో పెట్టుబడులను ఏ విధంగా పెట్టాలి తీసుకోవాల్సిన జాగ్రత్తలు డీమార్ట్ అకౌంట్ గురించి వివరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# 24వ డివిజన్ లో ఉడాన్ శానిటరీ నాప్కిన్స్ ఫ్రీ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం




తెలంగాణ పత్రిక జనవరి 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

24వ డివిజన్ ఏ ఎస్ ఆర్ శాంతి నగర్ కాలేజీలో నేషనల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు పర్యవేక్షతన ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య , ప్రియదర్శిని ఉడాన్ శానిటరీ నాప్కిన్స్ ఫ్రీ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ శానిటరీ నాప్కిన్స్ మీద అవగాహన ఉండాలని మరియు వాటి వల్ల కలిగే లాభాల గురించి యువతులకు తెలియజేసి వీటి విషయంలో మగవారి తొడ్పలం కూడా ఉండాలి అని అన్నారు . ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ కి మరియు 24వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ కమర్తపు మురళి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ భార్గవి , ఉరుకొండ చంద్రిక మరియు 24వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది .

# విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన

కామారెడ్డి ,జనవరి 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు--2026ను పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలోకామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని పలు పాఠశాలలు , జూనియర్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు సోషల్ వెల్ఫేర్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల దోమకొండలో నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు ఇర్షాద్, శంకర్ మరియు రఫీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. పాదచారులుగా, బస్సులు ,ఇతర వాహనాలలో ప్రయాణించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సరళమైన భాషలో విద్యార్థులకు వివరించారు.అలాగే రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్?లకు ప్రభుత్వం కల్పిస్తున్న చట్టపరమైన రక్షణలు మరియు ప్రోత్సాహకాలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తాం

జనసేన కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్

కామారెడ్డి, జనవరి 22 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ మెజార్టీ స్థానాలు గెలుచుకుంటామని. జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ తెలిపారు ఆయన గురువారం నాడు కామారెడ్డి జిల్లా కేంద్రంలో జనసేన పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశానికి హాజరై మాట్లాడారు గురువారం నాడుజనసేన పార్టీ మున్సిపల్ ఎన్నికల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ధన బలంతో కాదు ప్రజా బలంతో గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ప్రకటించారు. ఈ సందర్భంగా పోటీ చేసే అభ్యర్థుల వివరాలు తెలిపారు కామారెడ్డి జిల్లా క్రీడా అధ్యక్షుడు నర్సా గౌడ్ 8వ వార్డు,9వ వార్డ్ కోల శరత్ కుమార్, శ్రీకాంత్ 46వ వార్డు, దివ్య 14వ వార్డులు గా పోటీ చేయడానికి దరఖాస్తు చేశారు పలు వార్డుల్లో పోటీ చేయనున్న కౌన్సిలర్ అభ్యర్థులతో చర్చించారు. జనసేన అధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి తెలంగాణపై ప్రత్యేక అభిమానం ఉందని ఆయన అన్నారు కొండగట్టు అంజన్న ఆశీర్వాదంతో తెలంగాణలో జనసేన పార్టీ రెపరెపలాడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేసే పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని ఆయన జనసేన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు మున్సిపల్ ఎన్నికలు ఆరంభం మాత్రమేనని రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల్లో కూడా జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆయన తెలిపారు కామారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ బలోపేతం, దిశగా గెలుపు దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి ఎల్ టి యు నుండి సిఐటియు యూనియన్ లో చేరిన ప్యాకింగ్ కార్మికులు

కామారెడ్డి, జనవరి 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా లోని రాహుల్ బీడీ కంపెనీ (దీపక్ బీడీ కంపెనీ) ప్యాకర్స్ 11 మంది ప్యాకింగ్ కార్మికులు తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి కరోల్ల సత్యం సమక్షంలో సిఐటియు లో చేరడం జరిగింది గత కొన్ని సంవత్సరాలుగా యజమాన్యం అనేక ఇబ్బందులు పెట్టిన ఎవరు పట్టించుకోక సమస్యని చెప్పినప్పుడల్లా ఏదో ఒక సాకు చెప్తూ దాటివేయడం వలన కార్మికులు సిఐటియు చేస్తున్న కార్యక్రమాలు పోరాటాలకు ఆకర్షితులై సిఐటియు లో చేరారు ఈ కార్యక్రమంలో ప్యాకర్స్ ఎండి ఖదీర్ బాలకిషన్ జగదీష్ జీవన్ నర్సింలు శ్రీనివాస్ స్వామి మల్లయ్య రాజం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాజ్యోతి విలేకరి బషీర్ ని పరామర్శించిన తాటి

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 22, తెలంగాణ పత్రిక.



ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన ప్రజాజ్యోతి విలేకరి షేక్ బషీర్ కి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్రాక్చర్ కాగా వారి నివాసానికి వెళ్లి వారి ని పరామర్శించి వారి ఆరోగ్య వివరాలను తెలుసుకున్న బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ తొలి ట్రైకార్ చైర్మన్ బిఆర?స్ పార్టీ రాష్ట్ర నాయకులు తాటి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు జబ్బర్ , ముత్తయ్య , జంపాల శ్రీను , తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం 13వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభం



కామారెడ్డి ,జనవరి 22,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామంలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో 13వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్వామివారికి అభిషేకంతో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలు ఈ నెల 23వ తేదీ వరకు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ చైర్మన్ లోయపల్లి శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ బాలరెడ్డి, కోశాధికారి చంద్రశేఖర్, మాజీ ఆలయ అధ్యక్షుడు పుట్ట బాపురెడ్డి, ఆలయ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా కొనుగోలు లో ప్రవేశపెట్టిన ఆన్లైన్ లో బుకింగ్ విధానం ఎత్తివేయాలి

-వ్యవసాయ శాఖ సంచాలకులు బి.గోపి ని కలిసి వినతి పత్రం అందజేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 22:(తెలంగాణ పత్రిక):-



రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ లేని విధంగా యూరియా సరఫరా లో ప్రవేశపెట్టిన యాప్ బుకింగ్ విధానం వల్ల సామాన్య రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆన్లైన్ యాప్ బుకింగ్ విధానం ఎత్తివేయాలని కోరుతూ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగమ్ గౌడ్ హైదరాబాదులోని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో వ్యవసాయ సంచాలకులు బి.గోపి ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ టెక్నాలజీ పై అవగాహన లేని రైతులు యాప్ లో బుక్ చేసుకోవడం సాధ్యం గాక, కొంత మంది రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్ లేక బుకింగ్ చేసుకునే అవకాశం లేకుండా పోతుందని స్మార్ట్ ఫోన్ ఉన్న రైతులు యూరియా బుక్ చేసుకుంటే రైతులు ఉన్న గ్రామం కాకుండా 40 నుండి 45 కిలోమీటర్ల చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో యూరియా వచ్చిందని అక్కడికి పోయి తీసుకోమని చెప్తున్నారని ఒక్క యూరియా బస్తా కోసం అనేక తంటాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు

## సంగారెడ్డిలో కాంగ్రెస్కు మరో షాక్



సంగారెడ్డి జనవరి 22 తెలంగాణ పత్రిక.....

సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది తొమ్మిదవ వార్డు నేత బాలు, మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో టిఆర?స్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సరియైన గుర్తింపు లభించకపోవడమే బిఆర? చేరడానికి కారణమని లాడే బాలు తెలిపారు. ఇటీవల పొన్న రాజేందర్ రెడ్డి కూడా పార్టీ మారిన విషయం తెలిసిందే. ఇలాంటి సందర్భాల్లో పార్టీ మారిపోతున్నటువంటి సంగారెడ్డి వాసులకు కాంగ్రెస్కు భారీ దెబ్బగా మారింది. ఏమి చేయాలో తెలియని స్థితిలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీకి వరుస జంపింగ్లతో అయోమయంలో పడుతున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి. ఎలక్షన్లు మున్సిపల్ వచ్చినందున మరోసారి తలగడం విశేషం. చిన్న విషయాలకు పెద్ద విషయాలకు సానుకూలంగా స్పందించే విఆర?స్ పార్టీ చేరడానికి కారణాలు ఉన్నాయని లాడే బాలు తెలిపారు.

## పిల్లల సంతోషమే సరస్వతీకి ఇష్టం

-దుర్గభాయ్ దేశ్ ముక్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు దాసరి రజని.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జనవరి 22



పిల్లల సంతోషంగా ఉండడమే సరస్వతికి చాలా ఇష్టమని, అందుకే చదువుల తల్లి వద్ద పిల్లలు మొదటగా అక్షరాభ్యాసం చేస్తారని దుర్గభాయ్ దేశముఖ్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు దాసరి రజని అన్నారు. జగిత్యాలకు చెందిన ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు దాసరి రజని వసంత పంచమిని పురస్కరించుకొని చిన్న పిల్లలకు నోట్ బుక్కులు, పెన్నులు, డ్రాయింగ్ బుక్కులు, కలర్ పెన్సిల్లు అందజేశారు. ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ వసంత పంచమి పర్వదినంను చిన్నారులు పవిత్రంగా భావిస్తారని పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా పేదల కోసం పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని తెలిపారు. చిన్నారుల కళ్ళల్లో సంతోషాన్ని చూడడమే తన లక్ష్యమని రజని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న రజనీని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ఉపాధ్యక్షురాలు ఎక్కల్దేవి శోభా, సలహాధారులు టీవీ అశోక్ కుమార్, బివి సుబ్బలక్ష్మి, కో ఆర్డినేటర్ నరేష్ యాదవ్, కో - కన్వీనర్ ఎన్నం కిషన్ రెడ్డి, కార్యదర్శి ఎక్కల్ దేవి లహరి, లక్ష్మి హరిశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేసి దొరికిపోయిన వ్యక్తి

తెలంగాణ పత్రిక జహీరాబాద్ (ప్రతినిధి)జనవరి 22,





తేది 22,01,2026 నాడు సుమారు మధ్యాహ్నం 02:30గంటల సమయం లో జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ కె. వినయ్ కుమార్ గారు జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అల్గోల్-ఎక్స్ రోడ్డు మేహిఫీల్ హోటల్ దగ్గర పెట్రోలింగ్ చేస్తున్నప్పుడు పోలీసులను చూసి ఒక వ్యక్తి పారిపోతుండగా అతని పై అనుమానం వచ్చి పట్టుకొని విచారణ చేయగా అతని పేరు మహ్మద్ ఇర్ఫాన్ ఏపఠాన్ తండ్రి మొహ్మద్ కాజా వయస్సు 18సం' ముస్లిం వ్యక్తిగా, వృత్తి కూలీపని, నివాసము రాంనగర్, జహీరాబాద్ అని తెలిపి, తాను జహీరాబాద్ టౌన్ లోని వివిధ కాలనీ లో గల ఇంటికి తాళం వేసిన వాటికీ తాను తాళం పగలగొట్టి ఎవరు లేని సమయంలో పగటిపూట దొంగతనాలు చేసే అలవాటు వుందని తెలిపి అతని వద్ద దొంగతనం చేసిన వివిధ కేసులలో గల మొత్తం బంగారం 07తులాలను పోలీసు వారు స్వాదిన పరుచుకొన్నారు ఇట్టి విలువ సుమారుగా 11,00,000/-లక్షల వరకు ఉందని, ఇట్టి దొంగతనం కు పాల్పడిన వ్యక్తికి మద్యం,కల్లు, సిగరేటు, గుట్కా లాంటి అలవాటు కలదు అని ఇట్టి జల్సాలకు అలవాటు పడిన వ్యక్తి పై చట్ట రిత్యా చర్యలు తీసుకొని జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ గారు కేసు నమోదు చేసి జ్యూడిషియర్ రిమాండ్ కు పంపినారు అని తెలిపారు. ఇట్టి విషయంలో జహీరాబాద్ డి.యస్.పి సైదా నాయక్ గారు సాయంత్రం 06:00 గంటలకి ప్రెస్ మీట్ పెట్టి జహీరాబాద్ సి.ఐ శివలింగం గారిని, జహీరాబాద్ టౌన్ ఎస్.ఐ వినయ్ కుమార్ గారిని మరియు ఐ.డి పార్టీని అభినందించారు.

## బోధన్ పట్టణంలో 14. తులాల బంగారం 6. కిలోల వెండి స్వాధీనం చేసుకున్న పోలీసులు

- ఆచన్ పల్లిలో దొంగిలించిన మోటార్ సైకిల్ ను స్వాధీనం

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. జనవరి 22



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని 21. 12.2025. రాత్రి సమయంలో రెండు బంగారు షాపుల ను షట్టర్ తాళాలు పగలగొట్టి బంగారం మరియు వెండి నగలను దోచుకున్న అంతర్రాష్ట్ర ముఠా దొంగలను తేదీ 12.1. 2026 రోజున లక్ష్మణ్ సింగ్ బాపూరి మరియు ప్రేమ్ సింగ్ ధరమ్ సింగ్ ను పోదాం టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు బంగారు నగలు వెండి వస్తువులు రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు పెట్టి దొంగతనం కేసులో ఈరోజు ఏసిపి గారి ఆఫీసులో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది రాత్రి మూడు గంటల నుండి బోధన్ పోలీసు వారు పరార్ లో ఉన్న మరొక నిందితుడిని నిజాంబాద్ రైల్వే స్టేషన్ లో అరెస్టు చేసి అతని వద్ద ఐదు తులాల బంగారం సగటు మరియు ఒక కిలో వెండి నగలను బోధన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈరోజు అరెస్ట్ చేసిన అతని పేరు మహ్మద్ మౌలా సాబ్ తండ్రి మౌలా సాబ్ మరియు 33 సంవత్సరాలు కులము ముస్లిం వృతీ కూలి పని నివాసం ఇస్లాంపూర్ వెంకటేష్ నగర్ నూతన కాలేజ్ పక్కన నాందేడ్ జిల్లా మహారాష్ట్ర చిట్టి దొంగలను అరెస్టు చేసే విషయంలో టౌన్ ఎస?చ్ ఓ వెంకట్ నారాయణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోధన్ టౌన్ దొంగను రిమాండ్ కు పంపారు మరియు సాగర్ సింగ్ ప్రస్తుతం పరారీలో ఉన్నారు ఈ మహారాష్ట్ర పట్టుకోవడంలో బోధన్ పోలీసులు చాలా కష్టపడి వీరిని పట్టుకోవడం జరిగింది వీరికి సిపి దగ్గర నుండి ప్రత్యేక అవార్డులు త్వరలో అందిస్తారని బోధన్ ఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్ హెచ్ ఓ వెంకటనారాయణ ఎస? మనోజ్ కుమార్ ఏ సై బాబురావు మరియు సిబ్బంది. కే.రవి కె. మహేష్ ఏ సాయికుమార్ ఇట్టి కేసులో మహారాష్ట్ర నిందితులను పట్టుకోవడంలో వీరి వంతు కృషి చాలా ఉంది సిపి చేతుల మీద త్వరలో అవార్డులు అందుకోబోతున్నారు

## సీఎం కప్ పోటీలను ప్రారంభించిన వేముల నరేష్

అశ్వరావుపేట ఆర్ సి, జనవరి 22, తెలంగాణ పత్రిక.



అశ్వరావుపేట నియోజకవర్గం అన్నపరెడ్డిపల్లి మండలం, పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ లో గురువారం రూరల్ టు గ్లోబల్ నినాదంతో గ్రామీణ స్థాయి క్రీడాకారులను రాష్ట్ర జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే సీఎం కప్ లక్ష్యమని పెద్దిరెడ్డిగూడెం ఉప సర్పంచ్ వేముల నరేష్ అన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలను పురస్కరించుకొని గ్రామస్థాయి క్రీడలను ఎర్రగుంట ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని యువ క్రీడాకారులొ దాగి ఉన్న ప్రతిభను వెలుకి తీసేందుకు ఈ క్రీడలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా క్రీడా అనేది ముఖ్యమైన ఒక విభాగం విద్యార్థుల కు అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామపంచాయతీ సభ్యులు, పెద్దలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ భద్రత వారోత్సవాలు హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం

ప్రతిఒక్కరూహెల్మెట్తప్పనిసరిగాధరించిమీ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలి..... ఎమ్మెల్యే బిఎల?ర్

మిర్యాలగూడ ప్రతినిధి//జనవరి 22:(తెలంగాణ పత్రిక):-



ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని ఎన?స్పి క్యాంప్ గ్రౌండ్ నందు మిర్యాలగూడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలలో భాగంగా లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, డిఎస్పి రాజశేఖర్ రాజు, మిర్యాలగూడ ఆటో యూనియన్, లారీ అసోసియేషన్, మరియు విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో ఒకే ప్రధాన రహదారి కావడంలో పట్టణంలో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉంది, కావున ఈ సమస్యను నియంత్రించి ప్రమాదాలు అరికట్టేందుకు త్వరలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయనునట్టు తెలిపారు. అలాగే యువకులు ప్రతి ఒక్కరూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్స్ తప్పనిసరిగా ధరించి మీ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని వారు అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆటో యూనియన్, లారీ అసోసియేషన్, మరియు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది

## వైద్య సేవల నాణ్యత పెంచడంపై దృష్టి సారించాలి

-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

వేములవాడ, జనవరి, 22, తెలంగాణ పత్రిక.



ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు అందించే వైద్య సేవల్లో నాణ్యత పెంచడంపై దృష్టి సారించి, పారదర్శకమైన వైద్య సేవలు అందించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గురువారం వేములవాడ పట్టణం తిప్పాపూర్ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, అత్యవసర విభాగం, డీఈఐసీ (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్)తో పాటు ఇతర విభాగాలను సందర్శించారు. ఆసుపత్రికి రోజూ వచ్చే పేషెంట్ల సంఖ్య, అత్యవసర సేవల నిర్వహణ, ప్రసూతి విభాగంలో జరుగుతున్న డెలివరీల వివరాలపై వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, గర్భిణీ మహిళలకు మెరుగైన ప్రసూతి సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న ఆడియోమెట్రిక్ మెషిన్?ను, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని, వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో ఆర?ంఓ డా.రవీందర్, సివిల్ సర్జన్ డా.పెంచలయ్య తదితరులు ఉన్నారు.

## రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ అదుపులో లేకుండా పోయింది

-బిఆరస్ మాజీ ఎమ్మెల్యేల ఆరోపణ

కామారెడ్డి, జనవరి 22, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడే మాటలు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేకుండా చేస్తున్నాయని బీఆర?స్ మాజీ ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్ , జాజాల సురేందర్ , హన్మంత్ షిండేలు మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేసిన అనంతరం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నివాసంలో వి విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా జరగని విధంగా ప్రజా ప్రభుత్వం పేరుతో అరాచకాలు సృష్టిస్తూ సమాజాన్ని విడదీసే విధంగా సీఎం మాటలు ఉన్నాయన్నారు. ఈనెల 18న ఖమ్మంలో టీడీపీని కేసీఆర్ లేకుండా చేశాడని, రాష్ట్రం మొత్తంలో బీఆర?స్ పార్టీ గద్దెలను కూల్చాలని మాట్లాడడం చూస్తే సీఎం ఎంత అసహనంతో ఉన్నాడో అర్థం అవుతుందన్నారు. బీఆర?స్పై మాట్లాడే అర్హత సీఎంకు ఉందా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన గొప్ప పోరాట యోధుడు, రాష్ట్ర మొదటి సీఎం కేసీఆర్ మీద రెండేళ్లుగా నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారన్నారు. ప్రజలకు ప్రజాపాలన ప్రభుత్వమని చెప్తూ ప్రజా వ్యతిరేక పనులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.